

ఆంధ్ర
సచిత్ర
వార
పత్రిక
8-14. ఫిబ్రవరి. '85
రు. 2/-
ACC. NO.
CL. NO.
LANGUAGE
DATE

మీ పాపాయి బరువు వయస్సుకు తగ్గట్టుగా వున్నదా?



మీ పాపాయి సరియైనంత నిద్ర పోతున్నాడా?
పాపాయికి మొదటి పన్ను ఎప్పుడు వస్తుంది?
నేను పాపాయికి కావలసిన పోషణ తత్వాలన్నిటినీ ఇస్తున్నానా?
పాపాయి ఎలాంటి ఆధారం లేకుండా నిలకడగా ఎప్పుడు కూర్చోగలడు? నిలబడగలడు?
క్రొత్తగా తల్లులయినవారు ఎదుర్కొనే ఈ ప్రశ్నలకే కాదు, మరెన్నో ఇతర ప్రశ్నలకు జవాబులు అందిస్తుంది **'పాపాయి మొదటి ఏడాది పుస్తకం'! క్రొత్త ఫారెక్స్ నుండి** ఇది మీకొక <u>ఉచిత</u> కానుక.

'పాపాయి మొదటి ఏడాది పుస్తకం'లో పాపాయి పట్ల తీసుకోవలసిన శ్రద్ధను గురించి మీకు సహాయకరమైన వివరాలు ఎన్నో వున్నాయి. పాపాయి ఆహార-సమయాన్ని ఆనందకరంగా **చేయడానికి ప్రత్యేకంగా** రూపొందించబడిన 23 రుచికరమైన ఫారెక్స్ వంట **పద్ధతులు కూడా ఇందులో** వున్నాయి.

నేడే మీ ప్రతి కొరకు వ్రాయండి.

క్రొత్త
పాలతో కూడిన
ఫారెక్స్
ఘన ఆహారం

మంచి ఆరోగ్యానికి మూలస్థానం—***గ్లాక్సో***

ఈ కూపన్ దిగువ చిరునామాకు పంపండి.

గ్లాక్సో లాబొరేటరీస్ (ఇండియా) లిమిటెడ్. పో. ఆ. బాక్స్ 19119 **(FCM. 25)** బొంబాయి 400 025.
Glaxo Laboratories (India) Limited, P.O.Box 19119(**FCM-25**), Bombay 400 025.
దయచేసి నాకు ఒక "పాపాయి మొదటి ఏడాది పుస్తకం" ప్రతి పంపండి.
తపాలు మరియు ఇతర ఖర్చులకోసం రూ. 1/- తపాళా బిళ్లలు జతపర్చబడినవి.

పేరు : ____________________


చిరునామా : ____________________

____

____

CLARION/B/GX/7/244 TEL


మాటలకు మౌనానికి
మధ్య మధురక్షణాలు
ఏదియేమయినా ఫరవాలేదనుకొనే మధుర క్షణాలు మీ జీవితంలో ఎన్నో. మౌనసామ్రాజ్యం వొడిలో ఉద్వేగపూరితమైన నవ్వుతో—ఏకమైన వేళ. ఇంకెవ్వరూ, కాదు ఈ ప్రపంచమే ఏమైనా ఫరవా లేదు నిజమే. మీకు ఈ మధుర క్షణాలకు మధ్య ఏదీ అడ్డురాకుండా ఉండేందుకు అవసరమైనది కోహినూర్ లేత ఎఱుపు మీ మృదువైన ఆలోచనలకు సున్నితత్వానికి రక్షణనిస్తుంది. శ్రేష్ఠమైన లేటెక్స్‌తో తయారుచేయబడినది. పూర్తి రక్షణ నివ్వడానికి ఎలెక్ట్రానిక్ సాధనాలతో పరీక్ష చేయబడినది. మృదువుగా ఉండేందుకు ల్యూబ్రికేట్ చేయబడింది.
KOHINOOR
నరిక్రొత్త ప్యాకింగ్‌లో ముచ్చటగా మూడు
KOHINOOR
లేత ఎఱుపు సుకుమారమైన కండోం
TTK తయారి.



ముగ్ధ మనోహరం

న్యూ ఇయర్ గ్రీటింగ్ చెపుతున్న జయప్రద ముగ్ధ మనోహరంగా ఉంది ముఖ చిత్రాల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పటానికి జయప్రద ముఖ చిత్రం చక్కని నిదర్శనం మా అభిమాన నటుడు నటభూషణ శోభన్‌బాబు, మా అభిమాన నటి వాణిశ్రీ ముఖచిత్రం వెయ్యగలరు మా కోరికను ఈ కొత్త సంవత్సరంలో నెరవేర్చండి

వేమూరి శ్రీవాణి, చంద్రశేఖర్, కరీంనగర్

• • •

ముఖ చిత్రము అందాల నటి మా అభిమాన నటి జయప్రద ను ప్రచుం[illegible]ంచుకు మీకు మా కృతజ్ఞతలు

శీలం సోమన్న విరుపాపురం

సంక్రాంతి సంచిక

సంక్రాంతి సంచిక ముఖ చిత్రం చాల బాగుంది టి వి యన్ మూర్తి గారు చాల బాగుగా వేసారు కార్టూన్లు తగ్గినట్లున్నాయి కార్టూన్లు ఇంకా వేస్తే బాగుండేది

మాడిశెట్టి నాగేశ్వరరావు, నరసరావుపేట

చాలా బాగుంది

కేవలం ధనార్జనే మా ధ్యేయం కాదు కాలిఫోర్నియా తెలుగు అధ్యక్షునితో ఇంటర్వ్యూ చాలా బాగుంది

విస్సంరాజు సత్యం, హైదరాబాదు

ద్వేషం

28 12 84 ఆంధ్రసచిత్రవారపత్రిక న్యూఢిల్లీ లేఖ వ్యాపారంగా మారిన రాజకీయాలు అని వ్రాసిన డా జయ్ దుబాషిగారు, కారకులు శ్రీమతి ఇందిరా గాంధీ అని నిర్ణయించడంలో శ్రీ దుబాషిగారి వ్యక్తిగత ద్వేషం వ్యక్తమవుతుంది డా జయ్ దుబాషీగారు

ఎన్నికల ప్రణాళికను గూర్చి చెప్పేటపుడు బి జె పి వాళ్ళదే బాగున్నది అని అనుటలో ఈయనకు ఆ పార్టీపైగల అభిమానం వ్యక్తమవుతుంది

బి త్రినాధరావు కేతయ్యపేట □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం 8-14 ఫిబ్రవరి, '85
శ్రీ రక్తాక్షినామ సం మాఘ బ తదియ

సంపుటము 77 : సంచిక 23

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడిప్రతి వెల	రు 2-00
ఆరు మాసాల చందా	రు 55-90
పోస్టులో ఏడాది చందా	రు 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం
"లంచావతారం"లో రజని

కథలు :

సీరియల్ నవలలు :


వ్యాసాలు, శీర్షికలు :

అభివృద్ధి కుంటు పడటానికి కారణం పట్టుదల లేకపోవడమే!

భారత దేశం హఠాత్తుగా విదేశాల్లో సంచలనాన్ని సృష్టించింది ప్రపంచంలోని చాలా వార్తా పత్రికలు ఎన్నికలకి సంబంధించిన పతాక శీర్షికలలో అధికార పార్టీ విజయాన్ని అత్యద్భుత మైనదిగా, విశ్వాంతరాళాల నించి దూసుకువచ్చి ఈ దేశాన్ని తాకిన ఒక రకం ఉల్కా పాతంగా పేర్కొన్నాయి అసలు ఈ దేశంలో జరుగుతున్నదేమిటో తెలుసుకోడానికి, అందులో చాలా భాగం రాజకీయ సమాచారం కోసం, విదేశాల నించి నాకు ఎప్పుడూ రానన్ని ఉత్తరాలు, టెలెక్స్ సందేశాలు, కేబుల్స్ వచ్చాయి. అంత చెప్పుకో దగినదేదీ ఇక్కడ జరగలేదని, భారత దేశంలో విప్లవాలు పుట్టవనీ, కొత్తగా ఒక యువకుడు అధికారాన్ని చేపట్టినంత మాత్రం చేత పెద్ద ఎత్తున పనులు జరగటం ప్రారంభం అవుతుందని అనుకోడంలో అర్థంలేదని నేను వాళ్ళకి చెప్తూనే ఉన్నాను విదేశాలలో వారు, ఒక్కోసారి మనం కూడా గమనించి ఉండక పోవచ్చు కానీ మనదేశం ఎప్పుడూ ముందుకి సాగుతూనె ఉంది. మనలో చాలా మందికి తెలియక పోవచ్చునేమో కానీ మొట్ట మొదటి రిపబ్లిక్ దినోత్సవానికి ముప్ఫయి అయిదేళ్ల తర్వాత ఇప్పటికీ మధ్య కాలంలో మనం ఎంతో అభివృద్ధి సాధించాము. దేశంలో సగం మంది ధారిద్ర్య రేఖకి కిందే ఉన్నారని ప్రతిపక్షాలు పాడిందే పాటగా పాడుతూనే ఉంటాయి. మిగిలిన సగం మందీ దారిద్ర్య రేఖకి పైనే ఉన్న విషయాన్ని అవి విస్మరిస్తాయి. ఆ పాట 35 కోట్ల మందికి పైగా ప్రజలకి, లేదా 7 కోట్ల కుటుంబాల కన్నా ఎక్కువ మందికి అంత బాగుండదు. వాళ్ల జీవన ప్రమాణాలు క్రమంగా పెరుగుతూ ఉండటమే దానికి కారణం ఏ పాత్ర సగం నిండిందన్నది మీరు చూసేదాన్నిబట్టి ఉంటుంది ఇప్పటి వరకూ ప్రపంచం అంతా సగైనది కాని సగం నిండిన పాత్ర వంకే చూస్తున్నది అందుకే అంతా పేదరికమే కనిపిస్తున్నది

మన దేశం 35 సంవత్సరాల క్రితం కన్నా ఇప్పుడు మెరుగుగా ఉన్నదా? వాస్తవంగా మనది శక్తివంతమైన, ఆత్మ విశ్వాసంతో కూడిన దేశం. కానీ అది ఉండవలసినంత బలంగా, ఆత్మ విశ్వాసం కలదిగా మాత్రంలేదు మన ఆర్థిక పారిశ్రామిక శక్తిని బట్టేదాన్ని తెలుసుకోవచ్చు అవసరమైనవన్నీ తయారు చేసుకోగల చాలా కొద్ది దేశాలలో మనం కూడా ఉన్నాము అయితే తగినంత ఉత్పత్తి చేసుకోలేని దుస్థితిలో ఉండటం మన దురదృష్టం ఈ పాటికి మనం 25 కోట్ల టన్నుల ఆహారదాన్యాలు 5 కోట్ల టన్నుల ఉక్కు, ఇప్పుడు చేస్తున్న దానికి రెట్టింపు చమురు ఉత్పత్తి చేస్తూ ఉండాల్సింది ఉత్పత్తి స్తోమతకి చేస్తున్న దానికి మధ్య చాలా పెద్ద తేడా మన దేశంలో ఎప్పుడూ ఉంటున్నది మనలో పట్టుదల లేకపోవడమే దానికి కారణం మనలో చాలామంది రెండవస్థానం అంటేనే ఎక్కువ ఇష్టపడతారు చివ రికి ప్రతిపక్షాలలో కూడా ఒకటి తాము వంద కి పైగా నియోజకవర్గాలలో తమ పార్టీ రెండో స్థానంలో ఉందనీ అదో పెద్ద గొప్ప విజయంగా చెప్పుకున్నది మిగతా నాయకులకి శ్రీమతి గాంధీకీ ఉన్న తేడా అదే ఎప్పుడూ మొదటి స్థానానికే ఆమె ప్రయత్నించేవారు రాజస్థాన్‌లో అణు పరీక్ష

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

జరిపినా, అంతరిక్షంలోకి ఉపగ్రహాన్ని ప్రయోగించినా ఆమెదే ప్రథమ స్థానం ఆమెని విమర్శించేవారు మాత్రం ఆ ప్రయోగాలకి అయిన జమా ఖర్చులని గురించి నసపెడుతూ ఉంటారు ఆసియా క్రీడలకి వెయ్యి కోట్లు ఖర్చు చేసే బదులు గ్రామాలలో బావులు తవ్వటానికి, గోబర్‌గాస్ పథకాలకి వినియోగిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది కదా అంటారు రంగుల టెలివిషన్ ప్రవేశ పెట్టినప్పుడు జనాభాలో సగంమందికి రెండో పూట తిండి ఎక్కడి నించి వస్తుందో తెలియని మన దేశానికి అలాంటివి తగునా అని మనలో చాలా మంది అన్నారు కానీ ఇప్పుడు అది మన జీవితంలో ఒక భాగంగా మనం అంగీకరించాము ఇంకేవి ఉన్నా లేపోయినా బొంబాయి లోని మురికి వాడలలో కూడా రంగుల టెలివిషన్‌లు వీడియో కాసెట్ రికార్డర్లు ఉన్నాయి ఆసియా క్రీడోత్సవాలు, తటస్థ దేశాల సమావేశం అధికార పక్షానికి కోట్లాది వోట్లని సంపాదించి పెట్టాయని నేననుకుంటున్నాను ఆసియా క్రీడలలో ఏ ఒక్క దానికి టిక్కెట్టు కొనలేని స్థితిలో ఉన్నవారు కూడా అధికార పక్షానికే వోట్లు వేశారు

*   *   *   *

ఎంతో పెద్ద విస్తీర్ణం గల మనదేశం గోబర్‌గాస్ సాధనాలతోనో కిరసనాయిలు దీపాలతోనో అవి ఎంత అవసరమైనా, సంతృప్తి పడదు ఈ భూమి మీద ఉన్న పెద్ద దేశాలన్నిటికీ పెద్ద పెద్ద ఆశలు ఉన్నాయి అవి పెద్దపెద్ద వాటి వల్ల కాని తీరవు దేశాన్ని గురించి మంచిగా ప్రజలు చెప్పుకునేట్లు చెయ్యడమే ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అది జపాన్‌లాగా ఎప్పుడూ మొట్ట మొదటి స్థానంలో ఉండటానికి ప్రయత్నించడం ద్వారానే సాధ్యమవుతుంది. ఇతర దేశాల లాగే మనంకూడా అణ్వాస్త్రాలని ప్రయోగించినప్పుడే మనకి సంతోషంగా ఉంటుంది. అందువల్ల మన ప్లూటోనియం, శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఖాళీ అయినా ఫర్వాలేదు. ఆర్థికంగా చూస్తే అలాంటివి నిరుపయోగంగానే కనిపించవచ్చు. ఇంకా ఎన్నో ఆర్థిక దృష్ట్యా నిరుపయోగంగానే కనిపిస్తాయి. ఉదాహరణకి రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలనే తీసుకో వచ్చు. కొంత ఖర్చు అయినప్పటికీ ఏడాది కోసారి రిపబ్లిక్ దినోత్సవాలు, ఒకటి రెండు సార్లు అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడం చాలా మంచిది మరీ ఎక్కువగా విన్యాసాలు, అమితంగా అణ్వస్త్ర పరీక్షలు మనని దివాలా తీయిస్తాయి బ్రిటన్ విషయంలో అలాగే జరిగింది ఏది మరీ ఎక్కువో, ఏది మరీ తక్కువో అన్నది మనకి తోచేదాన్ని బట్టి ఉంటుంది శ్రీమతి గాంధి భారతీయ మనస్తత్వాన్ని బాగా అర్థం


చేసుకో గలిగారు కాబట్టే ఎంతోకాలం ఆమె అధికారంలో ఉండగలిగారు కానీ ఆమెని విమర్శించే వాళ్ళు మాత్రం శ్రీమతి గాంధి భారతీయుల మనస్తత్వాన్ని సరిగా అర్థం చేసుకోలేక పోయారనే అంటారు పేదరికాన్ని గురించి తెలుసు కోడానికి బీదవారే అయి ఉండక్కర్లేదు అలాగే వ్యవసాయం అంటే ఏమిటో తెలియడానికి రైతే అయి ఉండాలనీ లేదు అన్ని సౌకర్యాలూ ఉన్న సంపన్న కుటుం


బాల్లో పుట్టిన రూజ్‌వెల్ట్ కెన్నెడీలు సామాన్య అమెరికన్ పౌరుడి గురించి బాగా ఆలోచించ గలిగారు నిక్సన్ కాలిఫోర్నియాలోని అతి పేద కుటుంబంలో నించి వచ్చినా అంతకన్నా ఎక్కువగా ఏమీ చెయ్యలేదు

భారత దేశాన్ని పట్టి పీడిస్తున్నది ఏదన్నది కాదు ప్రశ్న అసలు ఈ దేశాన్ని పట్టి ఉంచగలుగుతున్న దేమిటి? అన్నది లోటులు ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ మన దేశం ఇంకా ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యంగా ఎలా ఉండగలిగింది? చైనా అలాకాదే? పంజాబ్ విషయంలో శ్రీమతి గాంధి వరసగా ఎన్నో పెద్ద తప్పులు చేశారు పరిస్థితి చెయిదాటి పోయిన తర్వాత బంగారు గుడిలోకి ఆమె సైన్యాన్ని పంపించారు దానిని ఆమె సాధించిన మన విజయంగా దేశం అంతా మెచ్చుకున్నది ఆమె హత్యజరిగిన తర్వాత ఆమె చేసిన తప్పు లన్నీ ఆఖరికి అత్యవసర పరిస్థితి సహా, మరచిపోయి దేశాన్ని కాపాడ గలిగింది ఆమె పార్టీ ఒక్కటే నన్నట్లుగా అది అధికారంలోకి రావడానికి వోట్లు వేశారు భారతీయులు ఇలా ఎందుకు ప్రవ ర్తిస్తారన్న విషయాన్ని గురించి ఏళ్ల తరబడి చర్చించవచ్చు ముక్కలైన సమాజానికి చెందిన వారైనా భారతీయులంతా తమకి ఏదైనా విపత్తు కలగబోతున్నదన్న అనుమానం వస్తే ఒక్కటిగా నిలిచి వోట్లు వేస్తారు తిరిగి అధికారం చేపట్టే అర్హత లేనిదిగా కాంగ్రెసు (ఐ) పార్టీని భావించారు కాబట్టే అది గెలవదని చాలామంది అనుకున్నారు కాని ఎంతో ఎక్కువ మంది ఆవిధంగా భావించలేదు దీనికి కారణం ఏమిటన్నది తెలుసుకోడానికి నేను గత పదిహేను రోజులుగా చాలాప్రయత్నం చేశాను కానీ సంతృప్తికరమైన సమాధానం రాలేదు ఇది జరి గింది హిందువులంతా తిరగబడి ఆపార్టీకి వోట్లు వెయ్యడం చేతనా? అయితే కావచ్చు అయితే వారు తమకి ఏప్రమాదమూ లేదను కున్నప్పుడు మాత్రం జనసంఘం లేక భా. జ. పా కే వోట్లు వేస్తారు కాని ఏదైనా విపత్తుని పసిగట్టినప్పుడు కాంగ్రెసు (ఐ) కి వోటు చేస్తారా? నిజంగానే అలాంటి ప్రమాదం ఏర్పడిందా? లేక శ్రీమతి గాంధి హత్యానంతరం కలిగిన ఒక రకమైన భావోద్వేగమె దానికి కారణమా? లేదా హిందువులందరూ తిరగబడినట్లు ఆపార్టీకే ఓట్లు వెయ్యడం చేతనా?' లేక మరేదో ఇతర కారణాల వల్లనా? ఇది మతపరమైన విపరీతంగా భావిస్తే మరి ఇతర మతాలకు తమ అభ్యర్థులకి తప్ప మరెవరి వోట్లు వెయ్యడం జరగదు కదా' ఏది ఏమైనాఇది హిందూదేశం• హిందువుగా వోటు వేసినప్పుడు మనం దానిని మతపరమైన చేష్టగా ఎందుకు భావించాలి?

* * * *

విదేశాలలోని నా మిత్రులకి ఈ కొత్త ప్రభుత్వం ఏదో అద్భుతాలని చేస్తుందని మాత్రం ఎదురు చూడవద్దని చెప్పాను అలాంటి వాటికి ఇక్కడ అవకాశంలేదు భారత దేశంలో పరిస్థితులు ఒక్క సారిగా పూర్తిగా మారవు ఎన్నికల తర్వాత దేశంలో చెప్పుకో దగినంత ఉత్సాహం లేకపోవడం కని పిస్తున్నది దీన్నిబట్టి దేశం పెద్ద మార్పులు ఏవీ కోరుతున్నట్లు లేదనిపిస్తున్నది ఇంతకి ముందుగా చెప్పినట్లు దేశ జనాభాలో సగం మంది గత కొన్నేళ్ళుగా తమ సంగతి తాము చూసుకుంటూ బాగానే ఉన్నారు ,వాళ్ల ప్రతినిధులు అధికారంలో ఉన్నంత కాలమూ వారి పదవులకు ఎసరు పెట్టే ఎటువంటి దానినైనా వాళ్ళు పెడ చెవిన పెడతారు బచ్చన్‌లు, సునీల్‌దత్‌లూ, మురళీదేవరస్ విప్ల వాత్మక మైన మార్పులు తేలేరు వీరందరూ సంస్థలకి సంబంధించినవారు వాళ్ళు బాగు పడటానికి, రాజ కీయాధికారం ద్వారా తమ పబ్బం గుడుపు కోడానికి వారు ప్రయత్నిస్తారు శ్రీమతి గాంధి కూడా ఈ కోవకి చెందినవారే ఆమెకూడా తమ అధికారాన్ని కాపాడుకోడానికే చూశారు కాని మౌలికమైన మార్పులు తీసుకు రావడానికి ప్రయత్నించలేదు శ్రీ రాజీవ్‌గాంధి కూడా ఆ తానులో ముక్కే ఆయన తమ ఉద్యోగు లతో కుర్చీలాట ఆడుతున్నారు రిజర్వ్ బ్యాంక్ నించి ఒకాయన్ని ప్రణాళికా సంఘానికి పంపించారు మరొకరిని కింది అంతస్తు నుంచి పై అంతస్తుకి తోశారు అంతేకాని బయటి వారిని ఒక్కరిని కూడా తీసుకు రాలేదు శ్రీ రాజీవ్ తమ తల్లిగారికన్నా ఎక్కువగా సాంప్రదాయాలని పాటించే వ్యక్తి అని నా నమ్మకం ఆయనకి ప్రజల నించి లభించిన తీర్పు కూడా దానికి అనుగుణంగానే ఉంది ప్రధాన మంత్రి అభిమానులు ఇంకో విధంగా అనుకోవచ్చు కానీ ప్రజలు మార్పు కోసం కాక తమ ఉనికి కోసమే ఓట్లు వేశారని చెప్పవచ్చు శ్రీ రాజీవ్ ఇక్కడ కొన్ని మీటలు అక్కడ కొన్ని మీటలు నొక్కవచ్చు కానీఆయన తమ తాతగారిలానే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తరహా వ్యక్తి భారత రాజకీయ వాదులలో నెహ్రూ అంత పూర్వాచార సాంప్రదాయాలని పాటించే వారు ఉండరు ఆయన మనుమడు కూడా అంత కన్నా ఎక్కువే అనుకో వచ్చు అందువల్లనే ఆయన భయ భ్రాంతులకి లోనైన ప్రజల వోట్లతో మన విజయాన్ని సాధించ గలిగారు □






ఎన్‌లైట్స్®
మీ జీవితాలను వెలిగిస్తుంది
షర్టింగులు
పాలియెస్టర్,
పాలియెస్టర్ బ్లెండ్
మరియు కాటన్
ఎన్‌లైట్స్®
మంచి అభిరుచి. తగిన ధరలు.
నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్
(తమిళనాడు మరియు పాండిచేరి) లి.
భారత సర్కారువారి ఒక ఉద్యోగ సంస్థ
1064 సోమసుందరం మిల్స్ రోడు, కోయంబత్తూరు-641009
MCA/NTC/103/TEL

సీరియల్

రాగసంధ్య

కాశీనాధుని సువర్చలా దేవి

(గత సంచిక తరువాయి)

'బాబూ! గీత నొక ఇంటిదాన్ని చెయ్యాలి తండ్రిలేని పిల్ల దాని భవిష్యత్తు ఆలోచిస్తుంటే మతిపోతోంది–'దీనంగా శ్రీకాంత్‌తో చెప్పుకు పోతోంది సుందరమ్మ

వంట గదిలో బియ్యం కడుగుతున్న సంధ్య క్షణం ఆగింది శ్రీకాంత్ ఏమంటాడోనని కాని, అటు నుంచి ఏ సమాధానమూ రాలేదు కాఫీ కలపడం పూర్తి చేసి గీతకిచ్చి శ్రీకాంత్‌కి పంపింది గీత కాఫీ కప్పు తీసుకుని వెళ్ళిం తరువాత గుమ్మంలోంచి కొద్దిగా బయటకు చూసింది సంధ్య గుమ్మం పక్కగా-కూర్చున్నాడేమో– ఒక పక్క నుంచి అతని ముఖం శిల్పి చెక్కిన బొమ్మలా అందంగా ఉంది మగవాడికి ఇంత అందం అపురూపంగా అనిపించి క్షణం తలుపు పక్క నుంచే చూడసాగింది సంధ్య ఎందుకోగాని శ్రీకాంత్ పక్కకు తిరిగే సరికి గబుక్కున సంధ్య తప్పుకున్నా అతని దృషిని దాటి పోలేదు లోపలకు పోయిన సంధ్య ఆలోచించ సాగింది. శ్రీకాంత్ మామూలుగా లేడు అతని ముఖంలో ఏదో విచారం గూడు కట్టుకుని ఉన్నట్టుంది అతనేదో చెప్పలేక ఆలోచిస్తున్నట్టు స్పష్టంగా కనబడుతూనే ఉంది అతను వచ్చి కూడా చాలా సేపే అయింది నెల రోజుల తర్వాత వచ్చాడు నాగపూర్ వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళాడు ఆ వెళ్ళటం ఇప్పుడే రాక సంధ్య మనసులో మధు గురించేమైనా అతను చెప్తాడేమోనని ఆశ అతని ఎదురు పడాలంటే అభిమానం అడ్డం వస్తున్నది సుందరమ్మ కూడా ఆ విషయం అడగటంలేదు ఆవిడకి విషయం గుర్తున్నట్టే-లేదు ఆవిడ కెంతసేపూ కూతురి గొడవే! చివరికి శ్రీకాంత్ అన్నాడు

మధు దగ్గరకు వెళ్ళి వచ్చాను!' ఎవరితోనో అన్నట్టుగా అన్నాడు

ఆ! కులాసాగా ఉన్నాడా!' బాగుండదన్నట్టు అడిగింది సుందరమ్మ సంధ్య కుతూహలంగా తలుపు దగ్గరకు వచ్చింది

శ్రీకాంత్ చూడక పోయినా అతనికి తెలుసు సంధ్య అక్కడున్నదని

సుందరమ్మగారూ! చాలా విషయాలు మనమే పరిష్కరించుకోగలమనీ,

జరిగిన కథ – 3: సంధ్య మధుతో జీవితం పంచుకోడానికి ఆమోదించింది మధు, రమణి – శ్రీనివాసరావుగారి మొదటి భార్య సంతానం రెండో భార్య సీతాలక్ష్మి మధు స్నేహితుడు శ్రీకాంత్ అంటే సంధ్యకు తగని చిరాకు, అసహ్యం సంధ్య పిన్ని కూతురు గీత. గీతను శ్రీకాంత్ కిచ్చి పెళ్ళి చేస్తే బాగుంటుందని పిన్ని సుందరమ్మ ఆలోచన మూర్తికి పెళ్ళి అయిందని తెలుసుకొన్న గీత బాధపడుతుంది. మధుకు నాగపూర్‌లో ఉద్యోగం వచ్చింది మూర్తి తన భార్య పిచ్చిదని గీతతో చెప్తాడు

అసలవి సమస్యలే కావని మనం అనుకుంటాం కాని, కొన్ని మామూలు విషయాలు కూడా సమస్యలై విడదీయరాని చిక్కు ముడులౌతాయి సంధ్యకి సహనం చచ్చి పోతున్నట్టుగా ఉంది ఇంతకీ అతను చెప్ప దలచుకున్న దేమిటి? సుందరమ్మకు కూడా కుతూహలం పెరిగింది

గీత చదువుతున్న పుస్తకం పక్కన పడేసింది

ఇంతకి ఏమిటి బాబూ!

ఏం లేదండీ! మధుకి ఈ నెలతో ట్రైనింగ్ పూర్తవుతుంది ప్రస్తుతం అతనొక విచిత్ర సమస్యలో ఇరుక్కున్నాడు రమణి పెళ్ళి అతనికి పరిష్కరించ-టానికి వీలులేని సమస్యగా తయారయింది అతను పనిచేసే డైరెక్టరుగారి తమ్ముడున్నాడు అతను ఇంజనీయరు రమణి ఫోటో చూసి అతను రమణిని చేసుకుంటానని పట్టుబడుతున్నాడుట పెళ్ళి చేసిం తరువాత అతన్ని ఫారెన్ పంపాలని ఆయన అభిప్రాయం 'అతనితో పాటు మధును 'కూడా పంపుతా-నంటున్నాడుట– క్షణం ఆగాడు శ్రీకాంత్

అయితే ఏమంటాడు! – సుందరమ్మకి అర్ధం కాలేదు

'ఏముంది? పెళ్ళి– అదే తన పెళ్ళి విషయమే ఆలోచిస్తున్నాడు ఏం చెయ్యాలా అని!

మాకు అర్ధమయేలా చెప్పండి! గీత అడిగింది

రెండు మూడు నిముషాలు శ్రీకాంత్ మాట్లాడలేదు

మధుకి ఫారెన్ వెళ్ళాలని కోరికలేదు కాని, రమణికి తన చేజేతులా ఈ సంబంధం కాకుండా చేస్తున్నానేమోనని దిగులు ఆ డైరెక్టరుగారు మధు లేనంటే ఫారెన్ ప్రయాణానికి యేర్పాట్లు చేస్తానని బలవంతం చేస్తు-న్నారుట!

బాబూ! రమణి పెళ్ళికి మధు విదేశీ ప్రయాణానికి సంబంధం ఏమిటి?

సంధ్యను రమ్మనండి– నేను ఆవిడతో మాట్లాడాలి! ఆవిడ ప్రశ్నకు సమాధానం చెప్పకుండా అన్నాడు శ్రీకాంత్

'రావలసిన అవసరంలేదు అసలు విషయమేమిటో, ఎవరు ఏ పన్నాగాలు పన్నుతున్నారో అన్నీ నేనే స్వయంగా తెలుసుకుంటాను మీరు వెళ్ళవచ్చు లోపల నుండి దురుసుగా వచ్చింది సమాధానం

శ్రీకాంత్ ముఖం ఎర్రబడింది చివ్వున లేచి నిల్చున్నాడు

'సుందరమ్మగారూ! ఇంకో విషయం మీ గీత మూర్తి అనే అతన్ని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నది అతను వివాహితుడు అయినా సంస్కారం కలవాడు మంచి హృదయం ఉన్నవాడు అతనిభార్యకు మతి స్థిమితం లేదు గీతను అతనికిచ్చి పెళ్ళి చెయ్యండి నా అండదండలు మీకు తప్పకుండా ఉంటాయి మనసున్న చోటే మనువు జరగాలి అతనిని నా ఎస్టేట్‌లో నే ఎక్కడైనా మానేజర్‌గా వేసుకుంటాను గీత భవిష్యత్తు బంగారు బాట చేస్తాను కాని కాని ఒక్క షరతు! సంధ్య నా భార్య కావాలి– మరుక్షణం అతను వెళ్ళి పోయాడు

తోక తొక్కిన తాచల్లే బుసలు కొడ్తూ బయటకు వచ్చింది సంధ్య

అప్పటికే అతను గుమ్మందాటి బయటకు వెళ్ళాడు ఒక్క ఊపున వెళ్ళి సంధ్య అతని జబ్బ పట్టుకున్నది

'ఏమంటున్నావ్! నేను నీ భార్య కావాలా! మధు నేంచేశావ్? చంపేశావా! చెప్పు మధు ఎక్కడ? మధుని చంపి నన్ను చేసుకోవాలని ఈ ప్లానంతా వేశావు కదూ! చెప్పు– నిన్ను– నిన్నేం చేశాం మేము–'

ఆవేశంగా అరవసాగింది సంధ్య ఉన్మాదిలా అరుస్తున్న సంధ్యను భుజాలు పట్టుకుని లోపలికి లాక్కొచ్చాడు శ్రీకాంత్

సంధ్యా! ఆవేశపడకు– మధు దొరబాబులా ఉన్నాడు. ఒకరకంగా చెప్పా-లంటే పరిస్థితులకి ప్రేమను త్యాగం చెయ్యటం అతని దృషిలో చాలా తేలిక రేపోమాపో మాధవిని పెళ్ళాడి అమెరికాలో దర్జాగా బ్రతకటానికే నిశ్చయించు-కున్నాడు తను కాస్త త్యాగం చేస్తే తనతో పాటు తన చెల్లెలి భవిష్యత్తు

కూడా బాగుపడుతుందని అతని వాదన ప్రేమ మన చేతుల్లో పెరిగే మొక్కట నీళ్ళు పోసి పెంచుకుంటే పెరుగుతుంది లేకపోతే చస్తుంది ఏమిటో తిక్కగా మాట్లాడాడు నాకే అసహ్యంవేసింది నిలకడమీద నీకు అన్ని విషయాలు తెలుస్తాయి'

సంధ్య కొయ్య బారిపోయింది తను వింటున్నది నిజమో అబద్ధమో తెలియని స్థితి' తల దిమ్మెక్కి పోతున్నట్టుగా ఉంది'

సంధ్యా' డబ్బుని నువ్వు అసహ్యించుకుంటున్నావు కదూ' డబ్బులేని వాడికి డబ్బు కనబడగానే లోకస్వరూపమే వేరుగా కనబడుతుంది కాబోలు దానికోసం ఆత్మవంచన చేసుకొని మనసుని చంపుకో గలరేమో' కాని సంధ్యా' ఒక్క అభ్యర్థన మధు ఈ నిర్ణయం వెనుక ఏ మహా త్యాగముందో' ఎవరికోసం తాను ఈ భయంకర నిర్ణయం తీసుకున్నాడో ఈ నిర్ణయం చేసుకునే ముందు అతనెంత క్షోభకు గురయ్యాడో నువ్వూహించలేవు నేనూహించ గలను నా కెందుకు అసహ్య మేసిందో తెలుసా? నిన్ను నా భార్యగా అంగీకరించమన్నాడు. ఆ వూహ నా కెంత నరక ప్రాయమో నీకు తెలియదు మనసులేని భార్యను కట్టుకొని జీవితాంతం శాపంగా భరించటం ఎంత దుర్భరమో తెలుసా' మధు అమృత మూర్తి పరిస్థితులు వాణ్ని అలా మార్చాయి అర్థం చేసుకోటానికి ప్రయత్నించు'

శ్రీకాంత్ వెళ్ళి పోయాడు ఎక్కడ కూర్చున్న వాళ్ళు అక్కడే కూర్చుండి పోయారు

వంట గదిలో మోకాళ్ళ మధ్య తలదూర్చి వెక్కి వెక్కి ఏడుస్తున్న సంధ్యను పట్టించుకున్నవాళ్ళు లేరు

ముందు గదిలో గీతను నానా మాటలూ అనసాగింది సుందరమ్మ ఎవడా మూర్తి పెళ్ళయినే వాడి కిదేం రోగం పైగా నీకో సవతా' అది కూడా పిచ్చి ముండా' ఆ కొంపలో ఏం సుఖ పడదా మనుకున్నావే' అవునులే' నిన్నేదో అంచలం ఎక్కించాలనుకున్నాను నీ మొహాన రాత ఇట్లా వుంటే నువ్వేం చేస్తావ్' నీ బతుకుని నువ్విట్లా బండలు చేసుకుంటావనుకోలేదు ఇంటి కెంచుకొచ్చావు చేసుకో దలచుకున్న దానికి మధ్యలో నా పరీక్ష నెందుకు? ఎంత నంగ నాచివే'నిన్ను ఎవరికి కట్ట బెట్టాలని వెయ్యి దేవుళ్ళకు మొక్కుకున్నానో 'అతని చేతే నాకు చెప్పిస్తావా' అయ్యో' దేవుడా, ఏది దారి?'

సుందరమ్మ సన్నగా శోకాలు పెట్టసాగింది గీత బొమ్మలా కూర్చుండి పోయింది మూర్తిని తనంతట తనే ఇష్టపడింది దయనీయమైన అతని సాంసారిక జీవితం గీత మనసుని కలచి వేసింది ఆమెకు తెలియకుండానే అతనివైపు ఆకర్షితురాలైంది మూర్తి కూడా గీతను ప్రేమించాడు ఎండి బీటలు వారిపోయిన అతని హృదయం గీత పరిచయంతో తొలకరి వాన కురిసిన వసుమతిలా క్రొత్త పులకరింతలు పొందింది కమ్మని సువాసనలు వెదజల్లింది అవి దాచుకున్న దాగని పరిమళం గీత మనసుని రాగ రంజితం చేసింది అతనితో కష్టాల్ని పంచుకోవాలనుకుంది మూర్తి సుతరామూ ఒప్పుకోలేదు తనే చెప్పింది శ్రీకాంత్‌తో చెప్పాలని కలలో కూడా గీత అనుకోలేదు ఆ రోజు సాయంకాలం మూర్తి, తను వస్తుంటే చూశాడు శ్రీకాంత్ గీత పరిచయం చేసింది అంతకు ముందే శ్రీకాంత్‌కి మూర్తితో పరిచయముంది ఏదో మాటల సందర్భంలో మూర్తి శ్రీకాంత్‌తో ఈ విషయం చెప్పటం జరిగింది శ్రీకాంత్ బలవంతంమీద ముగ్గురూ మళ్ళీ పార్కులోకి వెళ్ళారు శ్రీకాంత్ ఈ వివాహం వల్ల ఇద్దరూ ఎదుర్కోబోయే సమస్యలన్నీ ఎన్నో రకాలుగా చర్చించాడు మూర్తి, శ్రీకాంత్ యిద్దరూ గీత కళ్ళముందు భయంకర దృశ్యాలెన్నో చిత్రించారు గీత దేనికి భయపడలేదు. తన నిర్ణయం మార్చుకోలేదు చివరికి మూర్తి అన్నాడు ఎట్టి పరిస్థితుల్లోనూ రాధను వదులుకోనని గీత నవ్వింది ఎవరు వదులుకో మన్నారని' ఎవరూ అనరు గీతా' అందమైన నీ వ్యామోహంలో పడి ఏదో ఒకనాడు మూర్తి ఆపనే చేస్తాడు అప్పుడామె గతేం కావాలి? శ్రీకాంత్‌కి సమాధానం పదునుగానే వచ్చింది గీతనుంచి 'మానవత్వంలేని మనిషిని ఈయన్ని నేను వదిలేస్తాను' శ్రీకాంత్ మూర్తి ఒకరి ముఖాలొకరు చూచుకొన్నారు గీత నిర్ణయాన్ని శ్రీకాంత్ హృదయ పూర్వకంగా అంగీకరించాడు ఇది జరిగి దాదాపు నెలరోజులు కావస్తున్నది ఈ మధ్య కాలంలో గీతకు మూర్తి కాని శ్రీకాంత్ కాని కనబడలేదు వైద్య విషయంగా రాధను మద్రాసు తీసుకెళ్ళానని మూర్తి చెప్పాడు అతను మద్రాసునుంచి వచ్చిందీ రానిదీ కూడా గీతకు తెలియదు అయినా ప్రశాంత వాతావరణంలో నెమ్మదిగా తల్లికి చెప్పామనుకున్నది గీత పిలవని పేరంటంగా వచ్చి ఇంత తుఫాను రేపి పోయాడతను గీత మనసంతా అల్లకల్లోలమైపోయింది లేచి లోపలికి వెళ్ళింది సంధ్య గోడకానుకొని కూర్చుంది నిశ్చలంగా చూస్తూ ఎఱ్ఱగా మందార రేకుల్లా ఉన్నాయి కళ్ళు బుగ్గలు కూడా పోటీగా కంది ఉన్నాయి

అక్కా –

సంధ్య నిర్లిప్తంగా కళ్ళెత్తి చూసింది సంధ్య ముఖం చూసిన గీతకు భయం దిగులు రెండూ ఒక్కసారిగా పెల్లుబికినయి ఈ షాక్‌కి తట్టుకోలేక ఏ అఘాయిత్యమైనా చేస్తుందేమోనని వణికి పోయింది గీత హృదయం

నువ్వు – నువ్వు ఈ విషయం నమ్ముతున్నావా'

ఏ విషయం – నీ ప్రేమ విషయమా'

కాదు. మధు అట్లా చేస్తాడని నేననుకోవటం లేదు' గీత దృఢంగా అన్నది

గీతా' నమ్మినా నమ్మకపోయినా ఒకటి మాత్రం నిజం తన స్నేహితుడికోసం మధు తన క్షేమనే కాదు – తన ప్రాణం తన సర్వస్వం అర్పించుకుంటాడు – అందులో సందేహంలేదు

అయితే. నిన్ను అర్పించటానికి అతనెవరు?

సంధ్య పెదవుల మీద శుష్కహాసం మెరిసింది



రాగసంధ్య

మదు సర్వస్వం నేనే కాబట్టి

అయితే నువ్వు శ్రీకాంత్‌ని పెళ్లి చేసుకుంటావా! విస్మయంగా అడిగింది గీత

ఆమాట మధు అంటే తప్పకుండా చేసుకుంటాను కాని కాని ఆ శ్రీకాంత్ ఆ శ్రీకాంత్ ఎంత దురదృష్టవంతుడో చూడు ఎవరి భార్యనో కావలసిన దాన్ని తన బార్యను చేసుకొని, తన భార్యను చేసుకోలేక – ఎంత నరక మనుభవిస్తాడో – అంతకంటే హీనం మరొకటుంటుందా! బ్రతికీ చచ్చిన వాడిలా జీవితాంతం గడపాలి –' నీరసంగా ఉన్నా సంధ్య మాటలు స్థిరంగా ఉన్నాయి

ఎప్పుడు లేచి వచ్చిందో సుందరమ్మ లోపలికి వచ్చింది ముగ్గురికీ కంచాలు పెట్టింది వడ్డించింది ఆవిడ ధోరణి చూస్తుంటే ఏదో నిర్ణయం తీసుకొన్నట్టే ఉంది ముగ్గురూ మౌనంగా బోజనాలు ముగించారు పడుకోబోయే ముందు సుందరమ్మ కాసేపు సంధ్యను ఓదార్చింది గీత వైపు తిరిగి చూడు – నిన్నా ముదనష్టపు వాడికివ్వను సిగ్గులేని వాజమ్మ తగుదునమ్మా అని మళ్లీ పెళ్లి పీటలమీద కెక్కటానికి సిద్ధమయ్యాడు శ్రీకాంత్ కాళ్ళుపట్టుకొని నిన్ను అతగాడికే కట్టబెడతాను పిచ్చివేషాలు వేశావంటే కాళ్ళు విరగ్గొట్టి ఇంట్లో కూలేస్తాను అనేసి పడుకుంది


★ ★ ★ ★ ★ ★

ఇంకా సంక్రాంతి వెళ్లలేదు చలికూడా ఎక్కువగానే ఉంది సంధ్య ఆ రోజు ఆఫీసుకి వెళ్లదలచుకోలేదు కాబట్టి పక్కమీదనుంచి లేవకుండా అట్లాగే పడుకుంది మనసుకి తగిలిన దెబ్బ శరీరంమీద బాగానే పని చేసింది విపరీతమైన నీరసంగా ఉంది గీత కూడా కదలకుండా పడుకుంది సుందరమ్మకు మాత్రం అందరికంటే ఒక అరగంట ముందే తెల్లవారింది వాళ్లతో ప్రమేయం లేకుండా తాను లేచి కాఫీ చేసింది స్నానం చేసింది ఎనిమిది కాకుండానే బయటకు వెళ్లిపోయింది సంధ్య, గీత యిద్దరూ గమనిస్తూనే ఉన్నారు సుందరమ్మ రెండు బస్సులు మారి శ్రీకాంత్ ఇల్లు చేరేసరికి తొమ్మిది కావచ్చింది గేటుదాటి లోపలికి వెళ్లటానికి పావుగంట పట్టింది సుందరమ్మకు వీధి గుమ్మంలోనే శ్రీకాంత్ ఎదురుపడ్డాడు సుందరమ్మను చూచి కొంచెం ఆశ్చర్యపోయినా వెంటనే తేరుకొని లోపలికి ఆహ్వానించాడు 'ఏం బాబూ! బయటకు వెళుతున్నావా! లోపలికొస్తూ అంది సందరమ్మ "అమ్మా! ఒకసారిలా రా ' లోపలి గుమ్మంలోకి తొంగి చూస్తూ పిలిచి సుందరమ్మను సోఫాలో కూర్చుండ బెట్టాడు గబగబా మేడ మెట్లెక్కి వెళ్లిన శ్రీకాంత్‌ని చూస్తూ తలతిప్పి తను కూర్చున్న హాలు పరికించ సాగింది సుందరమ్మ అడుగడుగునా శ్రీకాంత్ ఐశ్వర్యం చాటి చెప్తున్నట్లు హాలంతా అపురూపంగా అలంకరింపబడి ఉంది పూలకుండీలన్నిటిలో విచ్చిన గులాబీలు అమర్చబడి ఉన్నాయి ఇంతలో శ్రీకాంత్ వాళ్లమ్మతో వచ్చాడు

అమ్మా! మన మధు లేడూ! మదుకి వరసకి అత్తయ్య అవుతుంది పేరు సుందరమ్మగారు – అని తల్లికి పరిచయంచేసి మా అమ్మగారు అని సుందరమ్మకి చెప్పాడు కాసేపు లోకాభి రామాయణం జరిగింది శ్రీకాంత్‌తో ఏకాంతంగా మాట్లాడాలని సాహసంచేసి వచ్చిన సుందరమ్మకు ఆశాభంగమే కలిగింది కాఫీ, ఫలహారాలు మాత్రం ముట్టినయి తెల్లగా నిరాడంబరంగా ఉన్న శ్రీకాంత్ తల్లి సుభద్రమ్మగారు సుందరమ్మ పట్ల మర్యాదలు బాగానే చూపెట్టారు అంత డబ్బున్న మనిషిలా లేనేలేదు సాదా నేత చీర, మెడలో వరసల ముత్యాల దండతో మామూలుగా ఉన్న ఆవిడను చూచి సుందరమ్మ ఆశ్చర్యపోయింది అప్పటికేగంట కూర్చుని ఇక లాభంలేదని లేచింది సుందరమ్మ ఆవిడ వెనకాలే సుభద్రమ్మ, శ్రీకాంత్ ఇద్దరూ వచ్చారు గుమ్మంవరకూ వచ్చి వెనుదిరిగి వెళ్లిపోయింది సుభద్రమ్మ

అమ్మా! నేను వెళ్ళొస్తాను! సుందరమ్మ వెనకాలే వస్తూ అన్నాడు శ్రీకాంత్

బాబూ! గీత పెళ్లి విషయం మాట్లాడదామని వచ్చాను – సుందరమ్మ నెమ్మదిగా ప్రారంభించింది



మాట్లాడటానికి ఏముంచండి! గీత, మూర్తిని మన సారా ప్రేమించింది వాళ్ల పెళ్లి జరిపించి మన పెద్దరికం నిలబెట్టుకోవాలి! నడుస్తూనే అన్నాడు శ్రీకాంత్

'అంత మరీ అన్యాయంగా మాట్లాడకయ్యా! ముందూ వెనకా లేని వాళ్ళం డబ్బూ లేదు అందుకని అట్లాంటి ముదనష్టపు సంబంధం చేస్తామా! పెళ్లయిన వాడు – పోనీ, పెళ్లాంపోయినవాడు కూడా కాదు ఆ బ్రతికున్న పెళ్ళాం కూడా పిచ్చింది ఆ పిచ్చాసుపత్రిలోకి నాకూతుర్ని తెలిసి తెలిసీ తొయ్యలేను ఇదెట్లాగైనా తప్పిపోయేమార్గం చూడు – దీనికి నువ్వే సమర్థుడివి – సుందరమ్మ దీనంగా మొరబెట్టుకున్నది

ఈ వివాహంవల్ల కొన్ని ఇబ్బందులున్న మాట నిజమే కాని, మూర్తి చాలా మంచివాడు అతని దురదృష్టవశాత్తూ అతని జీవితం అట్లా తయారైంది గీతను సుఖపెడ్తాడనే నమ్మకం నాకుంది

చూడు బాబూ! నీ చెల్లెలైతే ఇట్లాగే చేస్తావా! నాగుండెల్లో మండుతున్న మంటలు నీకెలా కన్పిస్తాయి గీత నాకు ఒక్కగా నొక్క కూతురు దాని భవిష్యత్తు ఈ రకంగా మంటగలిసిపోతుంటే చూస్తూ ఊరుకో లేకుండా ఉన్నాను – సుందరమ్మకు దుఃఖం పెల్లుబుకి వచ్చింది

నన్నేం చెయ్యమంటారు? కొంచెం విసుగు ధ్వనించించని గొంతులో.

నీకు కోపం రాకుండా ఉంటే ఒక్కమాటడుగు తాను

అడగండి'

గీత అందంగా ఉంటుందా!

బాగానే ఉంటుంది ' సందేహంగా ఆవిడ ముఖంలోకి చూస్తూ అన్నాడు శ్రీకాంత్

రెండు నిముషాలు ఆగింది సుందరమ్మ అప్పటికే అతను కారు దగ్గరకు వచ్చి డోర్ తెరచి పట్టుకున్నాడు సుందరమ్మని ఎక్కమన్నట్టు సుందరమ్మ కారెక్కి కూర్చుంది

బబూ! .శ్రీకాంత్ . నువ్వు సంధ్యకు బదులు మా గీతను చేసుకుంటేనేం?" తడబడుతూ ఆదుర్దాగా అడుగుతున్న సుందరమ్మను స్టీరింగ్ దగ్గరున్న అద్దంలోంచి చూచాడు శ్రీకాంత్.

ఏమీలేదు – ఎవర్ని పడితే వాళ్లనే చేసుకోవచ్చు – నేను గీతను, సంధ్యను ఇద్దర్నీ చేసుకుంటాను! సీరియస్‌గానే అన్నాడు శ్రీకాంత్

ఎంత నిష్ఠూరంగా మాట్లాడుతున్నావయ్యా! నువ్వేగా సంధ్యను చేసుకుంటానన్నావు! సంధ్య నిన్ను చేసుకుంటుందా! అయినా ఒకర్ని ప్రేమించిన ఆడదాన్ని చేసుకోవటమంటే ఏమిటి? ఎంగిలి ఆకులో అన్నం తిన్నట్టుకాదూ! శ్రీకాంత్‌కి ఎక్కడ తగలాలో అక్కడే తగిలినయి సుందరమ్మ మాటలు ఎఱ్ఱబడిన శ్రీకాంత్ కళ్ళు చూచిన సుందరమ్మ రెప్పపాటు కాలం భయపడినా మళ్లీ తమాయించుకుంది

ఏం బాబూ! నేనన్నది నిజం కాదంటావా! నాకోరిక అర్థంలేనిదంటావా! దర్పంగా అంది సుందరమ్మ

సుందరమ్మగారూ! సంధ్య మాటటుంచండి గీత మాత్రం ఎంగిలి విస్తరి కాదూ! ఇదేమన్నా తోలుబొమ్మలాటా! – మీకెంత ధైర్యం అయినా అన్నారు కాబట్టి చెప్తున్నాను సంధ్యను నేను మనసారా ప్రేమించాను సంధ్యను మనస్ఫూర్తిగా మధుకే అంకితం చేద్దామనుకున్నాను ఒక్కమాట నేను మధుతో అని ఉంటే మధు సంధ్య వైపుకే వచ్చేవాడు కాదు కాని, సంధ్య అదృష్టమో దురదృష్టమో – మధు – సంధ్యని దూరం చేసుకోవటానికే నిర్ణయించుకున్నాడు సంధ్య మధు భార్య ఈ జన్మలో కాలేదు సంధ్యను ఈ రకంగా కోరటం నా దౌర్భాగ్యం – అయినా, మధుకోసం, సంధ్యను వివాహం చేసుకుందామనుకున్నాను సంధ్యను కాపాడాలి! ఆమెను కాపాడవలసిన బాధ్యత నామీదుంది – శ్రీకాంత్ మాటలు విని ఏం మాట్లాడాలో ఎట్లా అతన్ని ఒప్పించాలో తెలియలేదామెకు

సుందరమ్మను ఇంటిదగ్గర డ్రాప్‌చేసి కారు స్టార్టుచేసిన శ్రీకాంత్ కారాపి ఆమె వెనకాలే లోపలి కొచ్చాడు ముందు గదిలో గోడనానుకుని కూర్చొనున్నది సంధ్య ఆమె ఎదురుగా గీత – ఇద్దరూ యోగ సమాధిలో ఉన్నట్టు చలన రహితంగా ఉన్నారు

'గీతా! మూర్తి పొద్దునే ఫోనుచేశాడు నిన్ననే మద్రాసునుంచి వచ్చాడుట రాధ ఆరోగ్యం చాలా ఆందోళనకరంగా ఉందన్నాడు నిద్రమాత్రలు మరీ యెక్కువగా వాడటంవల్ల 'ఆమె స్థితి మరీ దిగజారిపోయిందట నాలుగు రోజులుగా అతను మంచి నీళ్ళు కూడా ముట్టుకోలేదుట ఈ విషయం నీకు చెప్పమన్నాడు –" వల్లెవేసిన పాఠం అప్పజెప్పి వెళ్లిపోతూ క్షణం సంధ్య ముఖంలోకి చూచాడతను అదే సమయంలో సంధ్య కూడా అతన్ని చూచింది ఆమె ముఖంలో అంతులేని తిరస్కారం, అతనూహించలేని అసహ్యం! అయినా అతని మనసులో ఎక్కడో ఏదో కదలిక! బరువుగా ఊపిరి వదలి శ్రీకాంత్ వెళ్లిపోయాడు

కారు యాంత్రికంగా నడుపుతున్నాడే కాని అతని మనసంతా గతంలోకి ప్రయాణం చేస్తున్నది సంధ్య! ఏనాటి సంధ్య! మధుకంటే ముందే ఎప్పుడో తనకి సంధ్యతో పరిచయం పరిచయమేనా! సంధ్యతో తన అనుబంధం విడదీయరానిది అపురూపమైనది తన హృదయంలో పదిలంగా దాచుకున్నది రోజు రోజూ అల్లుకుని తన మనసనే పందిరి మీద అందంగా పూలు పూస్తున్న ఈ అనురాగ లతను తనెలా త్రుంచగలడు సంధ్య మర్చిపోయింది సంపూర్ణంగా ఆమె మనసుమీదనుంచి తొలగిపోయిన ఎన్నో చిత్రాలు తన హృదయంలో స్థిరంగా శిలాకృతిని పొంది వున్నయి తను పెద్ద వాడయ్యాడు లేత మనసులో ముద్ర వేసుకున్న రంగు రంగుల చిత్రాలన్నీ రూపుదిద్దుకున్నయి చదువు పూర్తయింది తండ్రి దగ్గర అనుభవం – కలిసి వచ్చిన కాలం – ఈ రోజు తనొక పెద్ద లక్షాధికారి తన క్రింద ఎంతో మంది పని చేస్తున్నారు కాని, తన కప్పుడు

రాగసంధ్య

పదేళ్ళు ఆనాటి ఆ పల్లెటూరు – ఆ పెంకుటిల్లు, పశువులశాల, అమ్మమ్మ, తాతగారు – ఆ పచ్చని పొలాలు చెరగని ముద్రలుగా నిలిచిపోయినయి తన పదో ఏటనే తండ్రి తనని, తల్లిని తీసుకొని పట్నం వచ్చాడు తరువాత పట్నంలో ఎన్నో కష్టాలు పడ్డారు ఆ కష్టాలు కూడా చాలా స్వల్పకాలమే అవేవీ తనకు గుర్తులేదు పిల్లగాలిలో, వెన్నెల రాత్రులందు, చక్కని పువ్వుల పరిమళం వచ్చినప్పుడు ఏదో బావపిచిక తన మనసుని మృదువుగా తట్టి పిలుస్తుంటుంది మధురమైన ఆ లేత భావం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు తనని స్పందింప జేస్తుందో తనకే తెలియదు అదొక సుకుమార భావం దానికోసం ఎదురు చూడటం– అది కవ్వించడం – వయసు పెరుగుతున్న కొద్దీ ఆ బావ తీవ్రత హెచ్చింది మనసు పులకరింతలు పెట్టసాగింది ఆ తన్మయంలోనేగా తనిన్నాళ్ళూ బ్రతికింది! ఒక రోజెప్పుడో జీవితంలో నేనే నీ ఆశని – నేనే నీ జీవితాన్ని – అని సాక్షాత్కరిస్తుందని తనెన్ని కలలు కన్నాడు ఒకరోజు – కాదు, ఆ రోజు ద్విదావిభజింపబడింది తన కలల రూపు రేఖలు చూచుకున్ననాడు – ఆ స్వప్న సమాహారం తనదికాదని తెలుసు కున్ననాడు అయినా, తను నిలబడగలిగాడు తన హృదయం తనని అవమా నించింది – అనుమానించింది అయినా తను అధైర్యపడలేదు ధైర్యంగా నిలబడ్డాడు కాని, కాని – మళ్ళీ కథ వక్రించింది దీనికి తానా బాధ్యుడు తనే పాపమూ ఎరుగడే! ఏ ఆలోచనా తాను ఏ పరిస్థితుల్లోనూ బయటపెట్టలేదే! జరుగుతున్న ఈ కథకు సూత్రధారి ఎవరు? తాను బలవంతంగా సంధ్యను వివాహ మాడాలని మధు ఆజ్ఞ తాను కాదన్నాడు తిట్టాడు అయినా మధు మొండి పట్టుదల మానలేదు సంధ్య భార్యయితే తన జీవితం ఎట్లా ఉంటుందో తనకు తెలియదా! పంచాగ్నుల మధ్య వ్రతనిష్ఠలో ఉండాలి! ఏమాత్రం అవకతవకయినా ఏ అగ్నియినా తనను దహించవచ్చు! తెలిసీ తనెందుకు అంగీకరించాడు! అంగీకరించాడా తను! మధు తనే ఔనని నేనన్నానని అన్నాడు తను మాట్లాడలేదు ఎందుకని? సంధ్య మీద వ్యామోహమా! మధుకి కాని సంధ్య ఇంకొకరి కెందుకు కావాలనా! అసలు మధుకి కాని సంధ్య ఇంకొకరికెలా అవుతుంది? ఎవ్వరికీ కాదు అదే, అదే తనకి ఇష్టంలేనిది ఒంటరి, దిక్కులేని సంధ్యని తనూహించలేడు ఇష్టమున్నా లేకపోయినా సంధ్యకు 'నా' అనే వాళ్ళుండాలి సంధ్య విషయం సుందరమ్మకి అక్కరలేదు గీత, తనకు తానై ఒక సుడిగుండంలో ప్రవేశించాలనుకుంటున్నది అక్కను చూడాలని ఉన్నా గీత నిస్సహాయురాలు సుందరమ్మ తర్వాత సంధ్య వంటరిది ఆ ఒంటరితనాన్ని సంధ్య భరించలేకపోతే! కాదు, అలా కాకూడదు అందజేర్చుకోవలసిన మధు ఇంత గురుతర బాధ్యత తన మీద పెట్టి తను సుదూర తీరాలకు వెళ్ళిపోతున్నాడు అలివిగాని ఈపని తనకు సాధ్యమా! కదిలే బొమ్మలాగ సంధ్య తనింట్లో ఉంటేచాలు తను సంధ్యనుంచి ఏమీ కోరడు తను జీవితాంతం తృప్తిపడటానికి తన చిన్న నాటి ఆ మధుర స్మృతి చాలు ఆ ఆలోచనతో తనెన్ని యుగాలైనా గడపగలడు అవును సంధ్యను స్వీకరించటంలో తన ఉద్దేశ్యం మాత్రం అదే! బంగారు తీవెలాంటి సంధ్య తనింట్లో మహారాణిలా తిరగాలి! ఆ ఒక్క కోరిక తీరితేచాలు – శ్రీకాంత్ మనసు హాయిగా తేలికగా ఉంది గాలిలో తేలిపోతున్నంత తేలికగా ఉంది హుషారుగా మేడమీదకు వెళ్ళాడు ఆ పూట భోజనం పైకే తెప్పించుకున్నాడు సాయంత్రం బెంగుళూరు ప్రయాణం విశ్రాంతిగా కాసేపు పడుకొని మధుకి ఉత్తరం వ్రాసి ప్రయాణ సన్నాహంలో పడిపోయాడు శ్రీకాంత్


* * * * * *


సుందరమ్మ గీతను దాదాపు ఇంట్లో బంధించింది నెల రోజులుగా మూర్తిని కలవాలనుకుంటున్నా గీతకు వీలు కాలేదు. రాధ కెట్లా ఉందో తెలియదు. శ్రీకాంత్ మళ్ళీ కనబడలేదు ఈ నెల రోజుల్లో మధు దగ్గర నుంచి రెండు ఉత్తరాలు

వచ్చినయి సంద్య కవరన్నా చించకుండా చింపి పారేసింది అసలువిషయమేమి-టో తెలుసుకోమని గీత ఎన్నో రకాలుగా చెప్పింది సంద్య వినలేదు ఆ రోజు మూడో ఉత్తరం వచ్చింది ఈసారి గీత సంధ్యకివ్వలేదు ఎట్లాగూ సంధ్య చించి-వేస్తుంది ఏమైనా తను చదవాలనుకుంది సంద్య ఆఫీసు కెళ్ళింది సుందరమ్మ మంచి నిద్రలో ఉంది కవరు చించి ఉత్తరం బయటకు తీసింది గీత ఆమె చేతులు వణక సాగినయి పంక్తుల వెంట ఆమె కళ్ళు ఆత్రంగా పరుగులు పెడుతున్నాయి

సంధ్యా!

ఇది నేను వ్రాస్తున్న మూడో ఉత్తరం ఒక్క దానికి కూడా నీ దగ్గర నుంచి సమాదానం రాలేదు ఆ ఉత్తరాలు చదివావా! చదివుంటే ఈపాటికి నేను నీకు అర్ధమయ్యే ఉండాలి! చదవలేదని అంచనా శ్రీకాంత్ ద్వారా నీకు కొంత విషయం తెలిసించనుకుంటా! నన్ను గురించి ఏమనుకుంటున్నావో ఊహించలేని అవివేకిని కాను కాని, సంధ్యా, ఒక్కోసారి మనుష్యుల జీవితాలు ఎందుకిట్లా తారుమారై విచిత్రమైన ముగింపు కొస్తయ్యో తెలియదు శ్రీకాంత్ అమాయకుడు! స్నేహానికి ప్రాణం ఇవ్వగలిగిన వాడు అతనిదొక విచిత్ర ప్రేమ జీవితం అతని హృదయంలో నిష్కల్మషమైన ప్రేమ ఉంది ఆ ప్రేమ మందిరంలో ఎవరున్నారో తెలుసా! అతని ప్రేమ కథ తెళియటానికి ముందే కొన్ని కారణాలవల్ల నేను మాధవిని చేసుకోవాలనుకున్నాను ధానికి కారణాలు చెప్పి లాభంలేదు నేను చెప్పే ఏ కారణమూ నిన్ను సంతృప్తి పరచలేదు ఇప్పుడున్న వేడిలో చెప్పినా నీ కర్ధం కాదు ఒకటి మాత్రం నిజం కావాలని, తెలిసి నేనీ పని చెయ్యలేదు సంద్యా! మాధవిని నేను చేసుకోక తప్పదు ఇదే భగవంతుడి నిర్ణయంఅయి ఉంటుంది నేను ఈ పరీక్షకు ధైర్యంగా నిలబడాలనే అనుకుంటున్నాను ఘాదవిని మన స్ఫూర్తిగా ప్రేమించి ఆమెకు న్యాయం చేకూర్చాలనే నా సంకల్పం మన విషయం చెప్పాను ఆమె సంతోషంగా ఒప్పుకుంది తను అడ్డు నిలవనని ఆలస్యం చెయ్యకుండా వెళ్ళి నిన్ను పెళ్ళి చేసుకు రమ్మంది ఒక అమాయకు రాలు ఏ పాపమూ ఎరుగనిది అంత సాహసంతో ఈ నిర్ణయం చేసిందంటే ఆమె పట్ల నా అదర్మ ప్రవర్తన ఎంత ఉందో తెలుసా! మాధవి తండ్రి మొదటి నుండీ నామీద ఆ దృష్టితో నే ఉన్నాడు ఆయనకేం తెలుసు మన సంగతి!చెప్పవలసిన అవసరమూ నాకు రాలేదు నాకెంతో సహాయం చేశారాయన క్రమంగా నాకు వాళ్ళింట్లో అందరితో చనువు ఏర్పడింది ఆయన ఒక్కగా నొక్క కూతురు మాధవి మాధవి కూడా నాతో చాలా చనువుగా ఉండేది కొత్త చోటు కొత్త మనుషులు ఒంటరితనం నాకూ తోచక వాళ్ళింటికి వెళ్ళేవాడిని ఏదైతేనేమి, మాధవిని ఎందుకు వివాహం చేసుకోవాలనుకున్నానో జీవితంలో ఎప్పుడైనా మనిద్దరం ఎదురుపడితే ఎదురుగా చెప్తాను ఇప్పుడు వ్రాయలేను ఎటూ తేల్చుకోలేని నేను శ్రీకాంత్‌ని ట్రంక్‌కాల్ చేసి పిలిపించుకున్నాను వారం రోజులు మేమిద్దరం రాత్రిం బగళ్ళు నిద్రకూడా మాని మాట్లాడుకున్నాం కాని సంధ్యా! శ్రీకాంత్ మాటలవల్ల నేను గ్రహించిందేమిటంటే– శ్రీకాంత్ నాకన్నా ఎక్కువగా నిన్ను ప్రేమించాడు అతని ప్రేమ నా ప్రేమలాటిది కాదు ప్రశాంతమైన జీవనది లాంటిది శరత్కాలపు వెన్నెల వంటిది అతనిలో ఇంత ఆరాధన ఉందని నాకు తెలియదు నీ కోసం అతను ఏ త్యాగమైనా చేస్తాడంటే నువ్వు నమ్ముతావా! నేను చేసుకోకపోతే నువ్వు ఏ ప్రమాదమైనా తెచ్చుకుంటావని అతనెంత వణికి పోయాడో నువ్వూహించలేవు నీ పట్ల అతనికున్న ఆరాదన అపురూపమైంది అతనిలో నీ పట్ల సోదర ప్రేమను చూచాను తండ్రి ప్రేమను చూసాను తల్లి ప్రేమను చూచాను ఉపాస్యదైవం ఉపాసకుడి పట్ల చూపించే దయను చూచాను ప్రేమికుడు ప్రియురాలిపై చూపే ప్రణయ భావాన్ని చూచాను అటువంటి శ్రీకాంత్‌కి కాక, నువ్వు నాదానివి కావటం ఆలోచిస్తే నిజంగా నాకు చిన్నతనంగా ఉంది సంద్యా! నిజానికి నిన్ను నేనుఅంత ప్రేమించినట్టులేదు మనిద్దరిమధ్యా ఆలోచించి చూస్తే సమానంగా ఉన్న జీవిత విధానం ఉంది బీదరికం ప్రేమలేమి మనల్ని ఒక చోట చేర్చినయి డబ్బుకోసం, కష్ట సుఖాలు చెప్పుకునే తోడు కోసం మనం పరితపించాం మనపట్ల ఉన్నది ఎక్కువ బాగం స్నేహంతోనే కలిసి జీవించాలన్న కోరికను సృష్టించుకొని





పెంచుకున్నాం నువ్వుకూడా ఆలోచించి చూడు నాకిప్పుడు మనసు కొంత తేలికగానే ఉంది నువ్వు ఆలోచించవు ఆలోచిస్తే నీకు కూడా ఈ విషయం కొంత వరకు నిజమనిపిస్తుందేమో! ఆవేశంతో ఆలోచిస్తే అర్ధంకాని విష యాలు ముగింపుగా నిన్ను కోరుకుంటున్నాను నువ్వు జీవితాన్ని నరకం చేసుకోకు ఈ ఉత్తరాన్నిబట్టి నీ మీద నాకు ప్రేమ లేదనే నిర్ణయానికి రాకు మాదవిని పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయానికి మదు అంత తేలిగ్గా వచ్చాడని విశ్వసించకు శ్రీకాంత్‌తో నీ జీవితం వెన్నెల వాగులా ఉండటానికి ప్రయత్నించు నేను జీవితంతో రాజీపడి– నేను ప్రశాంతంగా ఉండి, మాధవిని ప్రశాంతంగా ఉంచాలంటే నీ సహకారం ఎంతైనా నాకు కావాలని గుర్తించు ఈ ఉత్తరం నువ్వు తప్పక చదువుతావనే అనుకుంటున్నాను రమణి పెళ్ళి రెండు నెలల్లో అవుతుంది తరువాత నెలలో మేము నలుగురం అంటే రమణి భర్త, రమణి, నేను, మాధవి విదేశాలకు వెళ్తాం రమణి పెళ్ళి ఇక్కడే జరిపించాలను కుంటున్నాను నేను విదేశాలకు వెళ్ళే లోపల ఒక్కసారి నిన్న చూడాలని చాలా ఉంది, కాని, ఈ పేదవాడి కంత అదృష్టమా!

–మధు

(ఇంకా ఉంది)

వ్యక్తిగతం




సూర్యునికి 550 లక్షల మైళ్ళ దూరంలో 76 సంవత్సరాలకి ఒక సారి హేలీ తోక చుక్క దర్శన మిస్తుంది. క్రీస్తుపూర్వం 240 లో చీనా దేశం వారు దీన్ని చూచినట్టు ఆధారాలు ఉన్నాయి. ఈసారి హేలీ 1986 లో కనిపించ బోతున్నది. దీన్ని క్షుణ్ణంగా పరిశీలించడం కోసం అన్ని దేశాలకు చెందిన అంతరిక్ష శాస్త్రజ్ఞుల బృందాలూ కుతూహల పడుతున్నాయి. 3 నుంచి 6 మైళ్ళ వరకు అడ్డంగా వ్యాపించి ఉండే కేంద్రకం, లక్షలాది మైళ్ళ దూరం పొడవుగా ఉండే తోక, హేలీకి ఉంటుందని భావిస్తున్నారు. అసలు తోక చుక్క అంటే తడి మంచు, ధూళి నిండు కొన్ని ఖగోళ కాంతి వస్తువని చెప్పవచ్చు. హేలీ తోకచుక్కవల్ల ఏం తెలుస్తుందో-అంతవరకూ వేచి చూడవలసిందే....



అబ్దుస్ సలామ్ తృతీయ ప్రపంచ దేశాలలో ఒకటైన పాకిస్తాన్‌కి చెందినవారు. ప్రస్తుతం ఇటలీలోని థీరిటికల్ ఫిజిక్స్ సెంటర్‌కి అధిపతిగా ఉంటున్నారు. 1979లో ఈయన నోబెల్ బహుమతి లభించడంద్వారా పాశ్చాత్య దేశాలలో గుర్తింపు లభించింది. ఇప్పుడు సోషలిస్టు ప్రపంచం కూడా ఆయనని గుర్తించింపడానికి నిదర్శనంగా ఈయనకి 1984వ సంవత్సరానికి సోవియట్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ అవార్డు లభించింది. భౌతిక శాస్త్రంలో అసాధారణమైన విజయాలు సాధించినందుకు చిహ్నంగా ఈ అవార్డు నిస్తారు....



అమెరికాలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగిన సమయంలోనే ఆస్ట్రేలియాలో కూడా ఎన్నికలు జరిగాయి. బాబ్‌హాక్ (54) మళ్ళీ ప్రధానిగా ఎన్నికయారు ఈయన తమ ప్రత్యర్థి అయిన ఆండ్రూ పీకాక్ పై చరిత్రాత్మకమైన విజయాన్ని సాధించారు. ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీకి ఇది ఒక ఘన విజయంగా చెప్పవచ్చు. అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచాక బాబ్‌హాక్ ఈ ఎన్నికలని జరిపించారు. ఆర్థిక వ్యవస్థలో స్పష్టమైన మార్పు తీసుకొని రావడం, ఆయుధాల పరిమితిపై దృఢమైన నిర్ణయం తీసుకోవడం తమ ప్రధాన ఆశయాలని ఆయన అంటున్నారు....



8-2-1985 శుక్రవారం మొదలు 14-2-1985 గురువారం వరకు

★ **మేషం :** వారం వారం యిలాగేనా? అని అనుకోవచ్చు గ్రహబలం బాగుంది. వ్యాపారం బాగా సాగి పోతుంది. రాజకీయ రంగాన అడుగిడ యత్నించండి. మీకు గల శక్తి సామర్థ్యాలకు తగిన పారితోషికం లభ్యం కానున్నది. స్త్రీలకు : సర్వరంగానుకూల వారమే.

★ **వృషభం :** ఆదాయానికి అవకాశం, అప్పులుంటే తీరే అవకాశం, అధికారుల ఆదరణ, అప్రయత్న ధనలబ్ధి, అపూర్వ వస్తు సేకరణకు అవకాశం ఏర్పడగల అవకాశాలుంటాయి. స్త్రీలకు : ఆశ వదలిన సంబంధ మవుతుంది. శ్రమించి ఆనందించండి.

★ **మిథునం :** మీ కార్య క్రమాలకు ఎలాంటి అంతరాయం రాదు. మీకు చేరవలసిన ద్రవ్యం సాంతం అందుతుంది. మీరు ఏవేవో కోర్కెలతో ఉన్నారుగా! క్రమంగా వారాంతంలో నెరవేరుతాయి. శుక్ర, శనివారాలందు మిత్రులను కలిసికో నున్నారు. స్త్రీలకు : శుభ కార్య ప్రస్తావనలు. కళారంగానుకూలత చేకూరగలదు.

★ **కర్కాటకం :** పది మందిలో పేరు ప్రతిష్ఠ లబ్బుతాయి. మీకళాత్మక జీవితం భాసిస్తుంది. టి.వి. ఆకాశవాణి లాంటి రంగాలలో సదవకాశాలు అమరే మార్గమున్నది. వస్తు వాహన యోగ్యతకు శనివారం అనుకూలం. స్త్రీలకు : ఆదాయ మందభివృద్ధి, వృత్తి యందు పెంపునకు అవకాశమున్నది.

★ **సింహం :** వారమంతా యోగదాయకమే. మరీ, శనివారంకు యత్న కార్యం సఫలం కాగలదు. వ్యవహార రీత్యా మీకు అనుకూల వారం. దూర ప్రయాణం చేయవలసిన అగత్య మున్నది. బహుశా వ్యాపార నిమిత్తం కావచ్చు. స్త్రీలకు : రాజకీయంగా కొందరకు, ఆర్థికంగా కొందరకు అనుకూలం.

★ **కన్య :** నూతన వ్యవహారాలందు జోక్యం, నూతన మిత్ర సంబంధం, నూతన వాహన యోగం, కుటుంబానందానికి అవకాశం గల వారం. వ్యాపారంలో, వ్యవహారంలో ఆదివారం అనుకూలం, రచనా విధానాన కొందరకు సదవకాశంల్లభ్యం కాగలదు. స్త్రీలకు : అధికారాభివృద్ధి, ఆర్థికానందం సంభవం.

★ **తుల :** ఎవరికోసం శ్రమిస్తున్నాం, 'ఎందుకింత ప్రయాస?' అనుకొన్నా కష్టపడక తప్పదు. అప్రయత్న ధన లబ్ధి, వ్యాపార మందభివృద్ధి చేకూరుతుంది. ఏది ఏమైనా, అవకాశ వాదులను మాత్రం దాపునకు రానీయకండి. స్త్రీలకు : నూతన విధానాన ఆదాయం, ప్రభుత్వ రంగాన అభివృద్ధి చెప్పదగిన అంశాలు.

★ **వృశ్చికం :** ఈ నెలలో శ్రేష్ఠమైన వారమనీ, ఆర్థికంగా మేలైనదనీ, అప్రయత్న ధనలబ్ధికి అవకాశ ముంటుందనీ, లాటరీలందు యత్నించ వచ్చుననీ చెప్పుటకు ఆక్షేపణలేదు. స్త్రీలకు : అనవసరంగా ఖర్చు, బంధు మిత్రులకై శ్రమించవలసిన అగత్య ముంటుంది.

★ **ధనుస్సు :** ప్రజారంగాన మీ ప్రతిష్ఠ తారాపథం అందుకొనే అవకాశాలు లభ్యం కాగలవు. శ్రమకు తగిన ఫలితమున్నది. ఆదాయమందభివృద్ధి కనిపించి తీరుతుంది. గ్రంథకర్తృత్వ మందు పేరు తెచ్చుకొంటారు. స్త్రీలకు : వృత్తియం దభివృద్ధి, శక్తికి తగిన అవకాశాలు, ఉద్యోగ రీత్యా చేసిన యత్నాలు ఫలవంతం.

★ **మకరం :** నూతన రీత్యా వ్యాపారానికి అవకాశమున్నది. జాయింటు వ్యాపారం కూడా భాసిస్తుంది. ఎంతో కాలంగా యింటికి రాని బంధువులు హటాత్తుగా కనిపించనున్నారు. అధికార మందభివృద్ధి కూడా ఉంటుంది. స్త్రీలకు : దూర ప్రయాణాలు, శుభ వార్తా శ్రవణం.

★ **కుంభం :** నూతన మిత్రులను కలిసికో నున్నారు. కాని వారిని జాగ్రత్తగా గమనించాలి. స్తోత్ర పాఠకులు అధికంగా చేరనున్నారు. 'శ్రమ కొలది ఫలితం గదా!' గమనించండి రాజకీయంగా సదవకాశాలున్నాయి. గ్రహించండి. స్త్రీలకు : వస్తు వాహన సేకరణకు, నగలు కొనుగోలు చేయుటకు ఆస్కార మున్నది.

★ **మీనం :** శుభ వార్తా శ్రవణం, సాధు సజ్జన సాంగత్యం, రాజకీయ రంగాన మీకు అనుకూలత, పోగొట్టుకున్న వస్తువులు సేకరించుకో గలుగుతారు. 'రోడ్డు' ప్రమాదం ఏదైనా జరుగుతుందేమో గ్రహించాలి. స్త్రీలకు : సర్వానుకూలం, ఆర్థిక లాభం, రాజకీయ రంగాన అనుకూలత, ఉద్యోగ రీత్యా ఆశించిన ప్రమోషన్ లభ్యం కావచ్చు గ్రహించండి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

చేతిలో ముందు రోజు కొన్న క్రీమ్ బిస్కెట్ల పేకెట్ ఉంది ఉదయం కోసిన ఎర్ర గులాబీల ఆకు పొట్లముంది ఎలా మాట్లాడాలో రిహార్సిల్ వేసుకొన్న ధైర్యం కొంత ఉంది

రోడ్డు మీద నడుస్తున్నాడు అతని మనస్సులో అప్పుడు రక రకాల ఆలోచనలు తలెత్తాయి ఓ చదువుకొంటున్న అమ్మాయి రూముకు వెళ్ళడం సముచితమేనా? అసభ్యత అనిపించుకొంటుందా? తర్వాత వచ్చే పరిణామాలు ఎలా ఉంటాయి? అతని మనస్సు హెచ్చరిస్తున్నది సవ్యమైన భావాలతో ఒక యువతి దగ్గరకు వెళ్తున్నాను గాని తుచ్ఛమైన ఉద్దేశంతో కాదే అతని మనస్సులోని మనస్సే సమాధానపర్చింది ఒక విధమైన ధైర్యంతో చంద్రలీల రూము దగ్గరకు వచ్చాడు మెట్లు ఎక్కాడు వరండాలో నుంచున్నాడు లోపలినుండి మాటలు వినబడుతున్నవి శంకరం తన ఉనికిని తెలియజేయడంకోసం మెల్లగా దగ్గాడు అది విని లోపలినుండి కుక్క 'భౌ భౌ, మన్న చబ్దం విన్పించింది అతనికి చిన్నగా వణుకు ప్రారంభమైంది అంతలో ఎవరో కాలేజీ అమ్మాయి తొంగి చూసింది అతని సంగతి ఊదేసింది కాబోలు కొద్ది నిముషాల తర్వాత అతిశయంగా, కొంచెం చిరాగ్గా చంద్రలీల గొలుసుతో కుక్కను పట్టుకొని బైటకు వచ్చింది

సంభ్రమం సంకోచం స్వాతిశయం కలగాపులంగా ఉన్న చంద్రలీల వదనం మోహనంగా ఉంది కాని కుక్క మాత్రం శంకరాన్ని చూసి, పైకి రాబోతున్నది కంగ్! తప్పు అని బుజ్జగించింది చంద్రలీల

ఇంతకుముందు తొంగి చూసిన పిల్ల రెండు ఫోల్డింగ్ కుర్చీలు వరండాలో వేసింది కుక్కను లోపలికి తీసుకొని వెళ్ళింది శంకరం గాలి పీల్చుకొన్నాడు గుండెలో దడ తగ్గింది ఇంకా నుంచునే ఉన్నాడు

చంద్రలీల అతనివైపు కుర్చీని నెట్టింది మాట్లాడితే మాణిక్యాలు రాలిపోతాయి కాబోలు అనుకొన్నాడు శంకరం బుద్ధిగా కూర్చున్నాడు తలంతా బ్లాంక్ అయిపోయింది నోరు ఎండి పోయింది పెదాలు తడుపుకొంటున్నాడు


'సుశీ! ఓ గ్లాసు మంచి నీళ్ళు తేవే' కేకేసింది

వెంటనే ఇందాకటి అమ్మాయి గాజుగ్లాసులో నీళ్ళు తెచ్చి యిచ్చింది త్రాగి. గ్లాసు యిస్తూ 'థాంక్స్ అన్నాడు నవ్వుతూ వెళ్ళింది లోపలకు

'ఊఁ ' అంటూ కుర్చీకి ఆనుకుని నిలబడింది చంద్రలీల వచ్చిన పని చెప్పి వెళ్ళండి అన్నట్లుగా ఉంది ఆమె ఆంతర్యం శంకరం చంద్రలీల వైపు చూశాడు ఆమె ఎటో చూస్తున్నది ఎట్లా మొదలు పెట్టాలో అతనికి అర్థం కాలేదు గొంతు సవరించుకొన్నాడు

'నే నే నేను ఫైనల్ బి ఏ చదువుతున్నా నా పేరు భవాని శంకరం నేను మీతో అంటుండగానే చంద్రలీల మాట్లాడింది

'ఆడ పిల్లల కాలేజి గేటు దగ్గర బీటు వేసే మీరు ఫైనల్ బి ఏ చదువుతున్నారా?



బాగుంది ఎగతాళి గొంతులో ధ్వనించింది

నేను దురుద్దేశంతో గేటు దగ్గర నిలబడలేదే?

'కావచ్చు, పోలిక చెప్పవలసివస్తే తాటి చెట్టు, గేటు – రెండూ ఒక్కటే!'

'కానీ తాటి చెట్టు దగ్గర కల్లు కోసం, కాలేజి గేటు దగ్గర కళ్ళ కోసం

'ఏ కళ్ళ కోసం?

మీ కళ్ళ కోసం ఊహించని సంభాషణ సాగుతున్నదనిపించింది శంకరానికి

ఆఁ మిస్టర్ భవాని శంకరంగారు మీరు హద్దు మీరి మాట్లాడుతున్నారు మీరు ఇక్కడకు రావడం ఒక తప్పు, ఔచిత్యం లేకుండా మాట్లాడటం రెండో తప్పు ఒక మాట మాట్లాడేముందు, ముందు వెనుకలు చూసి, అవతలి వాళ్ళ ఆంతర్యం చూసి మాట్లాడాలి

చంద్రలీలగారు! ఇక్కడకు రావడం తప్పు కాదనను కాని తప్పుగా ప్రవర్తించలేదు, ప్రవర్తించను ఈ సంభాషణ ఇట్లా మారుతుందని అనుకోలేదు నేను ఎందుకు సాహసించి, ఇక్కడకు రావలసి వచ్చిందో తెలుసుకోవాలని లేదా?'

అది నాకు అనవసరం ఇట్లా రావడం ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుందో మీరు ఊహించారా?

బాగా ఊహించాను పరిణామాలు, ఫలితాలు సవ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నా'

'సరే ఏ ఫలితం ఆశించి వచ్చారో చెప్పండి '

'నేను నేను మిమ్మల్ని ఆరాధిస్తున్నా మీరు హర్టు కావచ్చు ముందు వినండి కాదంటే వెళ్ళిపోతా

ఈ మాట చెప్పడానికి ఇక్కడికొచ్చారా?

అవును అక్కడ ఈ మాట చెప్పడానికి వీలుండదని, మీ ఉద్దేశం తెలుసుకోడానికి వీలు కల్గదనీ

'అసలు మీరు మాట్లాడుతున్న దానిలో అర్థం ఉందా? ఒక పెళ్ళికాని పిల్ల దగ్గరకు వచ్చి ఆరాదిస్తున్నానని చెప్పడానికి ఇట్లా రావడం మంచిదేనా? ఆడపిల్లకి కూడా మగ మహారాజుల్లా మనసుంటుందనీ తల్లి దండ్రులుంటారనీ, హోదాలు, అంతస్థులు ఉంటాయనీ, వాళ్ళకీ ఆరాధనా తత్వం ఉంటుందని మీకు తెలియదా?'

'మీరన్నది కరక్టే కాదన్ను నా ఉద్దేశం తెలియజెప్పడానికే నేను వచ్చింది మీరూ ఆలోచించండి లోకంలో ఇలాంటివి ఎక్కడ జరగవంటారా? అందరి దగ్గరికీ వెళ్ళి ఒక మగవాడు ఆరాధించానని ప్రాధేయపడడు నచ్చిన వాళ్ళ దగ్గరే మనస్సు విప్పుకుంటాడు పోతె మీ మాటల్ని బట్టి, హోదాలు, అంతస్థులు మీ కిష్టమని గ్రహించాను రెండు మాటలుచెప్పి రెండు నిముషాల్లో వెళ్ళిపోతా

ఆశావాదము

నువు కోరుకున్న
రైలుబండి ఓ జీవిత కాలము
లేటని తెలిసి కలత చెందకు
కనీసం నీ కోసం
కాచుకొన్న ఎద్దుల బండిలో నయినా
కదులు మొండిగా!
'కుందేలు – తాబేలు' కథ
జ్ఞాపకం వుంది గదా నీకు
గమ్యం కలిసొస్తుంది
దానంతటదే నీ చెంతకు!

–"శ్రీకాంత్"

చంద్రలీల ప్రేమలీల

ఇక్కడకు రెండుమైళ్ళ దూరంలో ఉన్న గ్రామం నా స్వంగామం నా తల్లి దండ్రులకు ఒక్కణ్ణే! ఆరు ఎకరాలు మాగాణి ఉంది ఇక్కడకు మైలు దూరంలో నే రెండు ఎకరాల నిమ్మతోట ఉంది సొంత ఇల్లుంది ఇది నా కున్న ఆస్థి, వ్యక్తిగా ప్రేమించే మనస్సున్నది ఆరాధించే తత్వం ఉంది ఒక వ్యక్తిని సుఖ పెట్ట గలిగేందుకు నాకున్న ఈ అర్హతలు చాలనుకొంటాను'

చంద్రలీల మాట్లాడలేదు లోపలికి వెళ్ళింది ఒక నిముషం అయిన తర్వాత గొలుసుతో కుక్కను తీసుకొని వచ్చింది రెండో చేతిలో నాలు గైదు సవరన్ల చంద్రహారం ఉన్నది భవాని శంకరం చూచేటట్టు దాని మెడలో ఆ బంగారు చంద్రహారం వేసింది

'చూడండి! శంకరంగారు! కుక్క మెడలో చంద్రహారం వేయడమంటే నావంటిది పది ఎకరాలున్న వ్యక్తిని పెళ్ళి చేసుకోవడమన్నమాట! మీరు చూశారుగా స్కూటరులో నా కోసం పడిగాపులు పడుతున్న శ్రీధర్‌ను, నాకు దూరపు బంధువైన మామయ్య కొడుకు పది లక్షల ఆస్థికి వారసుడు అతనంటేనే నేను పెదవి విరుస్తున్నాను తెలిసిందిగదూ! మనస్సులు, ఆరాధనలు, ప్రేమలు నా దృష్టిలో అర్థం లేవని అనలేను గాని డబ్బుతో ముడి పడేలేవు! దానిలో సందేహంలేదు నాకున్నది ఆకాశాన్ని అందుకొనే ఆశ! కాబట్టి మీరు వెళ్ళవచ్చు మీకు నిరాశ కల్గించినందుకు ఏమి అనుకోకండి నమస్కారం

'లీలా! ఎందుకే అంత పెడసరంగా మాట్లాడతావు నెమ్మదిగానే చెపొచ్చుగా అని సుశీల అంటున్నా, సుశీ! నీకు తెలియదు నోరు మూసుకో ఆ ఫొటో గ్రాఫర్ ఐదు గంటలకు వస్తానన్నాడు గదా డాక్టరు గారింటికి అప్పటికి మనం కూడా రెడిగా ఉందాం మన కింగ్‌ను కూడా చంద్రహారంతో ఫొటో తియ్యించాలి నువ్వు మర్చిపోకు అన్నది

భవాని శంకరం ముఖం కందగడ్డలా అయ్యింది అతని కన్నులు మండిన పువ్వు లయ్యాయి అతని గుండె కొలిమి అయ్యింది అతను లేచి చంద్రలీల వైపు చూసి చక చక వెళ్ళిపోయాడు పెదవులపై నవ్వుకొన్నది చంద్రలీల మెడలో చంద్రహారంతో కింగ్ శంకరం కిటికిలో ఉంచిన బిస్కట్ల ప్యాకెట్ పూల పొట్లాల మీదకు ఎగబడింది చంద్రలీల దాని ముందు నాల్గు బిస్కట్లు ఉంచి, గులాబీల పొట్లం విప్పి, సాలోచనగా కొన్ని క్షణాలు ఉన్నది

నీకు ఎవడు దొరుకుతాడో గాని ఈ శంకరంగారి వంటి వాడైతే గాని ని చేదు తిన్నగా తీయదు ఏమిటమ్మా నీ దూకుడు – ఆయనకేం తక్కువని, మంచి చెడు లేకుండా వాగడమేనా? ' అని సుశీల అంటూ చంద్రలీల చేతిలోని పొట్లంలో నుండి ఒక గులాబి పువ్వు తీసుకొన్నది

'నాకు తెలుసుగాని నువ్వు మాట్లాడక చూడు ఏం జరుగుతుందో ? అని ఆ ఫోటో గ్రాఫర్ వచ్చుంటాడు ఆ వేప చెట్టు క్రింద కింగ్‌ను ఫోటో తీయిద్దాం అబ్బా! ఆ ప్రక్క యింట్లో కుక్కలున్నాయి గదరా! సరే నువ్వెళ్ళి అతను వస్తున్నాడో లేదో చూడు అన్నది

సుశీల వెళ్ళి రెండు నిముషాల్లో తిరిగి వచ్చి 'అక్కణ్ణుంచి బయల్దేరాడు మనం రెడీ కావాలి' అన్నది.

'ఈ కుర్చీమీద కింగ్‌ను ఎక్కించి తీయిద్దాం ఫోటో ఊఁ, పద వేప చెట్టు దగ్గరకు' అని ఇద్దరు కలసి, కింగ్‌ను కుర్చీని తీసుకొని వెళ్ళారు కింగ్‌ను కుర్చీమీద కూర్చోబెట్టి, మెడలో వేసిన చంద్రహారం సరి చేశారు

సైడ్ పోజు అయితే చంద్రహారం చక్కగా కనబడుతుంది కదటే లీలా' అన్నది సుశీల

'నిజమేఁ . ఫోటో గ్రాఫర్ ఏమంటాడో చూద్దాం'

ఈ ఇద్దరు మాట్లాడుతుండగా ప్రక్క యింటి దొడ్లో నుంచి ఒక కుక్క హఠాత్తుగా కింగ్ మీద దూకింది అది కింగ్ కంటే పెద్దది, కింగ్ కూడా తన యజమానురాలి అండ చూసుకొని దానిపైనబడి కొరకబోయింది అంతలో చంద్రహారం కింగ్ మెడలో నుంచి జారి, ఆ కుక్క మెడలో పడిపోడం క్షణాల్లో జరిగి పోయింది

ప్రక్కన దొరికిన కర్ర పుల్లలతో, రాళ్ళతో ఆ కుక్కను కొట్టడానికి చంద్రలీల, సుశీల ప్రయత్నించేటప్పటికి అది భయంతో పరుగు లంకించుకొన్నది


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్. దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము మీ మనసును పులకింపజేయును.
Prem
THE REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ రంగులలో లభించును.
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

చంద్రలీల ప్రేమలీల

సుశీల జరిగింది గ్రహించి, 'అమ్మో! లీలా! ఆ కుక్క మెడలో చంద్రహారం పడిపోయిందే కింగ్ మెడలో నుంచి.... ఇప్పు డెట్లా?' కంగారుగా అని, 'బాబోయి.... కుక్క చంద్రహారం తీసుకెళ్తున్నది.... పట్టుకోండి.... పట్టుకోండి.... పట్టుకోండి....' అని అరచేటప్పటికి, రోడ్డు మీద జనం పోగయి, కుక్క వెంట పడ్డారు. కుక్క ఇంకా కంగారు పడింది. ఉరుకుల పరుగులతో భయంతో పరుగెత్తింది. జనం బిలబిలమంటూ కర్రలు పట్టుకొని దాన్ని వెంబడించారు. అది రోడ్డు మీదనుంచి, ప్రక్కన ఉన్న డొంక దారి పట్టి, ఈత చెట్ల గుబుర్లలో నుండి, గట్లు, పుట్టలు, చేలు దాటి దూరంగా ఉన్న నిమ్మ తోటలో దూరింది. ఎక్కడ నక్కిందో ఏమో గాని ఎవరికీ కన్పించలేదు. పట్టి చేతులతో కుక్క వెంటబడ్డ జనం తిరిగి వస్తే, చంద్రలీల గుండె గుభేలు మన్నది. సుశీల కన్నుల్లో నీళ్ళు తిరిగాయి.

అంతా కలలో లాగాజరిగి పోయింది!

మెడలో నాల్గు సవర్ల చంద్రహారంతో కుక్క అంతు చిక్కకుండా పోయింది! అయ్యో! ఇప్పుడేం చెయ్యడం?

ఎవరికైనా దొరికితే ఇస్తారా? ఆ కుక్కనే చంపి చంద్రహారం తీసుకోరూ? బంగారపు ముక్కు పుడక-కోసం మెడ పిసికి చంపే ఈ దేశంలో వెధవది కుక్క మెడలో చంద్రహారంతో బ్రతకడమే? ఇంట్లో వాళ్ళకి తెలిస్తే ఏమంటారు? ఏమిటిలా జరిగింది? భవాని శంకరాన్ని అవమానం చేద్దామని సంకల్పించిన కార్యం ఎంత అభాసుగా పరిణమించింది? అతను రాకపోతే ఇది జరిగేది కాదేమో? ముందుగా కింగ్‌ను ఇంటికి పంపించెయ్యాలి. దీని మూలంగా నష్టం జరిగింది. ఇటువంటి ఆలోచనలతో చంద్రలీల వ్యథ చెందింది.

ఒకరోజు అయిన తర్వాత పారిపోయిన కుక్క ఎదరింటికి తిరిగి వచ్చింది. కాని దాని మెడలోని చంద్రహారం లేదు. చెప్పడానికి దానికి నోరు లేదు. చంద్రలీల కన్నుల్లో నీరు కుక్కుకొన్నది. వారం రోజులు ఏడుస్తూనే ఉన్నది.


రెండు వారాలు గడిచాయి.


ఆదివారంనాడు ఏమి తోచక ఇంటి దగ్గర నుండి శంకరం నిమ్మతోట దగ్గరకు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వచ్చాడు. తోట వద్ద నుండి చూస్తే, తాటి చెట్లలో నుండి మహిళా కళాశాల అర అరగా కనబడుతున్నది. ఆ కాలేజి చూడగానే చంద్రలీల తళుక్కున మనస్సులో మెరిసింది. చంద్రలీల గర్వం, అతిశయం. విపరీత స్వభావం స్ఫురణకు వచ్చాయి. అప్రయత్నంగా దవడ ఎముకలు బిగిశాయి.

గేటు తీసుకొని తోట లోపలకు వెళ్ళాడు. షెడ్ దగ్గరనుండి నీళ్ళ గొట్టంలో నుండి వస్తున్న చప్పుడు వినబడుతున్నది. షెడ్ దగ్గరకు వెళ్ళాడు. అది తలుపువేసి, గొళ్ళెం వేసి ఉంది. గొట్టంలో వస్తున్న నీళ్ళు, నీళ్ళ తొట్టిలో పడి, దానిలోని రంధ్రం గుండా తూర్పు వైపుగా ఉన్న బోదెలోకి మళ్ళించబడ్డాయి. తూర్పు వైపున నిమ్మ చెట్ల పాదుల్లోకి నీళ్ళు పెడుతూ కమతగాడు కనకారావు రాగం తీస్తున్న శబ్దం ఉండి ఉండి వినబడుతున్నది. పడమటి వైపునకు వెళ్ళి అన్ని పాదులు సరిగా తిరగ వేశారో లేదో చూస్తున్నాడు. తోట చివర మేడి చెట్ల గుబుర్లో కంచెకు దగ్గరగా ఉన్న, నిమ్మ పాదు తిరగెయ్యలేదు. ఎంత మోసం! పనివాళ్ళు ఎందుకు తిరగెయ్యలేదో శంకరానికి అర్థం కాలేదు. పచ్చగా, గుబురుగా ఉన్న లేత నిమ చెట్టది. దాని పాద ఎందుకు వదిలారో తెలుసుకోవాలని కనకారావు దగ్గరకు వచ్చాడు. పాదులకు నీళ్ళు పెడుతూ 'చెల్లియో.... చెల్లకో తమకు చేసిన యెగ్గులు... సైచిరందరున్.... తొల్లి గతించె' అని రాగయుక్తంగా కనకారావు పాడు-తున్నాడు. పద్యంలో లీనమై పరిసరాలే మర్చి-పోయాడు.

'ఒరేయ్.... కనకం!' అని చప్పట్లు కొట్టాడు శంకరం.

శంకరాన్ని చూసి ఉలిక్కిపడి నుంచున్నాడు కనకారావు. తర్వాత చిన్నగా నవ్వాడు.





'వన్సుమోర్.... అని యినబడినట్టుంది సినబాబు-గారు...యెప్పు డొచ్చార్రు' అన్నాడు దగ్గరకు వస్తూ.

'ఇందాకనంగా వచ్చాన్రా.... నువ్వు కొలువుకూటం సీనులో ప్రవేశించావ్‌లే. .. అప్పుడు'

'అట్టాగా... నేను సూడనేలేదు సినబాబు'

'ఈ వారం రోజుల నుంచి తోట సరిగా చూస్తే గదా నన్ను చూడడానికి....'

'అదేంటి సినబాబు... రోజూ రావటంలా నేను....'

'వస్తే.... ఆ పడమర చిగుర్న ఉన్న గుబురు నిమ్మ చెట్టు కింద తిరగేసిందీ లేందీ చూళ్ళేదా? అసలు ఎందుకు వదిలేశారు?' చిరాగ్గాఅ న్నాడు.

'మరీ.... తిరగేశే రోజు సాయింత్రం ... దాని కింద పెద్ద కుక్క దూరిందంట.... కూలోడు సెట్టు కదిలించేతలికి ఆడిమీద పడబోయిందట... ఆడు బయపడి దాన్ని తిరగెయ్యకుండా వొదిలేశాడంట.... నేను తిరగేద్దామనుకుంటూనే ఉన్న. యిప్పుడు తిరగేత్తా... '

'ఏడిశావ్ గాని. . నీ పని చూసుకో .. షెడ్‌లో ఉన్న పంగల కర్ర, పార తీసుకురా. .. నేను తిరగేస్తాలే... '

'నిమిసంలో... తెత్తా ..' అని పరుగెత్తుకొని వెళ్ళి పంగల కర్ర, పార తీసుకొని వచ్చాడు. శంకరం నిమ్మ చెట్టు దగ్గరకు వచ్చి, చొక్కా విప్పి, పంగల కర్రతో నిమ్మ కొమ్మల్ని లేపి, చెట్టు చుట్టూ తిరగేయడం మొదలు పెట్టాడు.

పదిహేను నిముషాల్లో తిరగెయ్యటం పూర్తయ్యింది. బాగా చెమట పట్టింది. మొదట్లో రెండు పారలు వేసి, గుబురులో నుండి తీద్దాం అని శంకరం తల లేపేటప్పటికి, తలకి బరువుగా పాములాగా తగిలింది ఉలిక్కిపడి చూచేటప్పటికి వ్రేలాడుతూ మెరుస్తున్న చంద్రహారం!

శంకరం గుండె దడదడమంది! నిమ్మ కొమ్మలో స్వర్ణహార ప్రాప్తి!

మట్టి చేతులలో చంద్రహారాన్ని పట్టుకొన్నాడు. కొమ్మ పంగలో నుండి తీసుకొని బైటకు వచ్చాడు. పంగల కర్ర తీసేశాడు. కొమ్మలు వంగిపోయాయి.

చంద్రహారాన్ని పరీక్షగా చూశాడు. చంద్రహారం-లోని నాల్గు పలికల బిళ్ళమీద చంద్రలీల అని పేరు చూడగానే బిగుసుకొని పోయాడు. అతని తలలో జిలుగు జిలుగుగా ఓనాడు జరిగిన సంఘటన పునరావతమైంది. అయితే చంద్రహారం అక్కడకు ఎలా వచ్చిందో అర్థం కాలేదు. కానీ అది ఖచ్చితంగా పొగరుపోతు చంద్రలీలదే! చంద్రలీల తనను అవమానించి, న్యూనత పర్చి తన సమక్షంలో కుక్క మెడలో వేసిన చంద్రహారం ప్రస్తుతం తన హస్తంలో ఉంది!

కాలేజి దిక్కుగా చూశాడు. కుక్క కాటుకు చెప్పు దెబ్బ లాగా చంద్రలీలపై ప్రతీకారం తీర్చుకోడానికి మంచి అవకాశం దొరికింది. ఆడపిల్లకి అంత అహం-కారమా? ఒరి' డబ్బుంటే మటుకు. చంద్రలీల ముఖం దిగాలు పడిపోతే ఎలా ఉంటుందో చూడాలి – మనసులో అనుకొన్నాడు భవానిశంకరం.

'జెండాపై కపిరాజు. ..' అనే పద్యం రాగం తీస్తూ కనకారావు వస్తున్నాడు శంకరం గబుక్కున చంద్ర-హారాన్ని గుప్పిటలో బిగించి చొక్కాను చేతిలోకి తీసుకొన్నాడు.

'అయిపోయిందా... సినబాబుగారూ.... సేతిలో యేందో మెరుసున్నట్టుగా వుందే? యేంటది?'

'అదా? చిలక ప్రాణం!'

'అదేంటండీ. . మాయల పకీరు పేణం సిలకలో వుంటది గాని.... చిలక పేణం సేతిలో వుంటమేంటి?'

'ఆఁ.... ఆఁ.... మాయదారి చిలక ప్రాణం గుప్పెట్లో ఉంటుంది గానీ.... నీ డ్రామా డైలాగులు మాని, ఈ పంగల కర్ర, పార షెడ్డులో పారేసి, ఇంటికి పద' తెచ్చిపెట్టుకొన్న కోపంతో అన్నాడు. కనకయ్య మాట్లాడకుండా ఆ సామాన్ను తీసుకు పోయాడు.

సూర్యుడి ముఖం ఎర్రగా అయ్యింది. పశ్చిమ దిక్కంతా రాగ రంజితం అయ్యింది.


రెండు రోజుల తర్వాత ఒకనాటి సాయంత్రం భవానిశంకరం చంద్రహారంతో చంద్రలీల గదికి బయలు దేరాడు. ఈసారి ధైర్యంగా బయలు చేరాడు.

వరండా ఎక్కాడు. కుక్క పైన పడుతుందేమోనన్న పిరికితనం లోలోపల ఉంది. అయినా మొండి ధైర్యంతో ముందుకు అడుగేశాడు. లోపలినుండి మాటలు వినబడుతున్నవి.

'లీలా' నీ అవివేకాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు. లేని దాన్ని మసి పూసి మారేడు కాయను చేస్తే ఎంతకాలం నిలవగల్గి ఉంటుందో ఆలోచించడం లేదు నువ్వు. మనం మనలాగే ఉంటే ఏ గొడవలూ ఉండవు లేనిపోని ఆడంబరాలకు పోతే దెబ్బ తింటాం. కళ్ళు పోయే కాటుక ఎందుకే పెట్టుకోడం? మనకి రోజులు బాగా లేవు . మళ్ళా ఆ ఫంక్షన్ వ్యవహారాన్ని నెత్తి మీద వేసుకొంటే మునిగి పోతాం . '

'అబ్బా' సుశీలా' నీకు తెలియదు గాని నోరు మూసుకో అన్నీ ఏడ్‌వర్స్‌గానే పరిణమిస్తాయని ఎందుకు ఊహిస్తున్నావు? మాట యిచ్చాను. .. సాధ్యమైనంతవరకు చేతిది పడకుండా చూద్దాం '

'ప్రతి దానికీ నోరు మూసుకో అనే అంటున్నావు గాని ఒక్కసారైనా నా అభిప్రాయం అనుసరించావా? ఫలితం అనుభవిస్తున్నావు పాపం ... నిజాయి-తీగా, యదార్థంగా నీ చుట్టూ తిరిగిన శంకరం గారికి ఎదురుగా ఆ కోతిగాడు శ్రీధరరావును నిలబెట్టావు. అయినా మనస్సులోని విషయం వెళ్ళగక్కడానికి, కాళ్ళ దగ్గరకు వస్తే, కుక్క మెడలో చంద్రహారం వేసి అవమాన పర్చావు ఆ చంద్రహారాన్ని కాస్తా ఆ పాడు కుక్క ఎక్కడో పారవేస్తే, అందరూ నవ్వుతారని తేలు కుట్టిన దొంగలాగా లోలోపల ఏడ్చుకున్నావు. గోరు చుట్టు మీద రోకలి పోటులాగా పెద్ద శ్రీమంతుడని నువ్వు అనుకొన్న శ్రీధరరావు సిగ్గు లేకుండా 'డబ్బు అవసరం వచ్చింది . మీ చంద్ర-హారం ఇస్తే నాలుగు రోజుల్లో తిరిగి ఇచ్చేస్తా' అని అంటే నా మొహంలోకి చూశావు ... మనుషుల బండారం, మనసుల బండారం ఎప్పుడో ఒకప్పుడు



భైట పడుతుందే విచ్చిదానా.... అందుకే ఈ భేష-జాలన్నీ వద్దే తల్లీ అంటున్నా....'

'తల్లీ! నీ కో నమస్కారం... ఆ సంగతులన్నీ కెల-కొద్దు... అప్పుడట్లా ప్రవర్తించినందుకు, ఎంత మానసికంగా మధనపడుతున్నానో నీకు తెలియదు.. శంకరంగారు కనబడితే 'ఐయామ్‌సారీ' అని చెప్పడానికే చూస్తున్నా.... వారికి బాగా కోపం వచ్చినట్లుంది.... ఈ ఛాయలకే వచ్చినట్లు లేదు.... ఏం జరుగుతుందో చూద్దాం....' అంటున్నది చంద్రలీల.

చంద్రలీల ప్రేమలీల

కలలోలాగా వింటున్నాడు భవాని శంకరం అతని తలలోని చిక్కు ముడి విడి పోయింది! అయినా మగతనపు అహంకారం అతనిలో పడగ విప్పింది!

తలుపు కొట్టాడు.

'ఎవరూ?' అని తలుపు తెరచి, శంకరాన్ని చూసి 'మీ....మీ. ..రా...?' అని బొమ్మలాగా నిల్చుండి పోయింది. సుశీలకు కూడా నోట మాట రాలేదు.

చంద్రలీలను చూస్తూ శంకరం 'ఇదుగోనండీ' మీ చంద్రహారం.... ఆనాడు నన్ను అవహేళన చేస్తూ కుక్క మెడలో వేసిన చంద్రహారం.... మీరు నిజంగా ఏ ఉద్దేశంతో అలా చేశారో గాని, దాని పర్యవ-సానం ప్రయోజనకరంగానే పరిణమించిందని నేను అనుకొంటున్నా.... ఎందుకంటే గీటురాయి మీద బంగారం బండారం బైటినట్టు ఈ చంద్రహారం వల్ల గ్రహణం పట్టిన మనస్సుకు, సరైన అవగాహన కల్గినందుకు సంతోషిస్తున్నా.... బంగారం మనుషుల్ని కొంటుందేమోగాని. మనస్సుల్ని కొన-లేదనీ, ఆస్తులు అంతస్థులు అంతరాత్మను అణచ లేదనీ కూడా గ్రహిస్తే మంచిది.

కుక్క మెడలో చంద్రహారాన్ని వేశారు గాని మనిషి మెడలో వేశేటప్పుడు ఎటువంటి హారాన్ని వేస్తారో ఆలోచించుకోండి.... వస్తా....' అని అక్కడున్న కుర్చీ మీద చంద్రహారాన్ని ఉంచి మెట్లు దిగాడు.

ప్రొన్పడిపోయిన చంద్రలీలకు అసలు ఏం జరుగుతున్నదో అనే స్పృహ లేదు. కాని కన్నుల్లో నీరు కపోలాల మీదనుండి జారిపోయాయి. సుశీల వైపు మూగగా చూడ్డం తప్ప ఏమి చేయలేకపోయింది.

సుశీల గబుక్కున బైటకు వచ్చింది. శంకరం పది గజాలు వెళ్ళాడు. తొందరగా నడిచి కలుసుకొన్నది. చూసిన శంకరం మాట్లాడలేదు.

9అన్నయ్యగారూ! ఒక్క నిముషం! మీరు చంద్రలీలను క్షమించాలి. పొగరుబోతుతనంతో అనుచితంగా ప్రవర్తించిన మాట నిజమే! దాని ఫలితం అనుభవిస్తున్నది కన్నీళ్ళతో. అన్ని విష-యాలు మీరు తర్వాత తెలుసుకొంటారు. ఇప్పుడు లీల మనస్సు అద్దంలా ఉన్నది మీరంటే గౌరవం కలిగింది. ఇప్పుడది పెరిగింది. ఆ సంగతి ఆమె నోటి ద్వారానే వినవచ్చు. ఎల్లుండి సాయంత్రం నాలుగు గంటలకు వచ్చి ఐదు నిముషాలు వినియోగిస్తే, మీకు అన్ని సంగతులు విశదంగా తెలుస్తాయి. బొమ్మలాగా లీల నిలబడి కన్నీళ్ళతో కరిగి పోతుంటే నేను రాయబారిలాగా రాక తప్పింది కాదు. మరి.... మీరు.... ఆదివారం వస్తారుగా.... ఏదో మాట చెప్పండి. మీ మాటే మీ మనస్సనుకొంటాను. మీ మనస్సు లీలకు అందజేస్తాను' అన్నది సుశీల.

శంకరం ఆగాడు. సుశీల కన్నుల్లోకి చూసి నవ్వాడు. తర్వాత అన్నాడు: 'ఇంత మంచి చెల్లెలు దొరికినందుకు సంతోషిస్తున్నా ... ఆదివారం తప్పక వస్తా'. ఈ మాట అని ముందుకు కదిలాడు. ఆ సాయంత్రం అతని జీవితానికి అందాల బృందా-వనమే అయ్యింది.

నవ్వుతూ మెట్లెక్కుతున్న సుశీలను చూచిన చంద్రలీలకు ఎదలో లే వెన్నెల కాసి, కుర్చీమీద చంద్రహారం పుష్పహారంగా అనిపించింది. □


భలే బేరం!
ఒక ఆకర్షణీయమైన
ప్లాస్టిక్ డబ్బా
కేవలం రూ.1.75 లకే
3
సబ్బులతో
Super Power
Regal
DETERGENT CAKE
Tough on dirt - Soft on clothes
A Shaw Wallace Product
ACIL/0869/84-Tel
సూపర్ పవర్
రీగల్
మురికిని నిర్మూలిస్తుంది
బట్టలను కాపాడుతుంది
Shaw Wallace
షా వాలెస్ వారి
విశిష్ట ఉత్పాదన
ఈ సదుపాయం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పరిమితం



(గత సంచిక తరువాయి)

రోడ్డు దాటి వస్తున్నాడో వ్యక్తి.

"రమేష్. " అతణ్ని చూడగానే ఆశ్చర్యంగా అంది అనిత

అతడు వాళ్ళ దగ్గరికి వచ్చాడు.

"ఏమిటి నువ్విక్కడ . " అనితకింకా ఆశ్చర్యంగానే వుంది

"ఏం, నేను అమెరికాలోనే వుండిపోతాననుకున్నారా?" నవ్వాడు రమేష్.

"నేనీ దేశం వచ్చి పది రోజులయింది ఇక్కడ వుద్యోగంలో చేరి వారం రోజులయింది."

"ఇక్కడ వుద్యోగమా

"ఏమిటంత ఆశ్చర్యపడుతున్నావు? నేను అమెరికాలోనే వుండిపోవాలను కోలేదే. . చదువు పూర్తయ్యాక కొన్నాళ్ళు అక్కడే వుద్యోగం చెయ్యాలను కున్నాను సంవత్సరం చేశాను. ఇక్కడ ప్రభుత్వం వుద్యోగం ఇస్తానన్నది వచ్చేశాను."

"ఎక్కడుంటున్నావిప్పుడు?" అడిగింది అనిత

"ఇక్కడికి రాగానే మామయ్య వుంటాడని ఇంటికి వెళ్ళాను కాని మామయ్య పొలం పనులు చూసేందుకు ఆ రోజు ప్రొద్దునే ఊరికి వెళ్లాడట రెండు రోజులు హోటల్లో వున్నాను మూడో నాటికి హాస్పిటల్ వాళ్ళు ఇల్లు ఇచ్చారు." అంటూ విజయ్ వైపు చూసి "మీకు నేను తెలియదుగదూ! అనిత మాటల్లోపడి పరిచయం చెయ్యలేదు. నేను అనితకు బావను. నేను అనితను చేసుకోవల్సింది కాని మెడిసన్ చదువుతున్నా నాకు మెదడు పెరగలేదప్పుడు. రెండో పెండ్లి పిల్లను చేసుకోవడ మేమిటనిపించింది మామయ్యతో ఆ మాట అని అతణ్ని బాధ పెట్టానుగూడా..." రమేష్ ఇంకా ఏదో మాట్లాడబోతుంటే" రండి ఇంటికి వెళ్ళి మాట్లాడుకుందాము " అన్నాడు విజయ్.

త్రోవలో నిల్చొని అతడలా ఆ విషయాలు మాట్లాడడం విజయ్‌కు నచ్చలేదు.

"లేదు నాకు హాస్పిటల్లో పని వుంది. మరో రోజెప్పుడైనా వస్తాను కారుకేదో చిన్న రిపేరుంటే ఇచ్చి మీరు కనిపిస్తే ఇలా వచ్చాను." అన్నాడు రమేష్.

"మరో రోజెప్పుడో కాదు. ఎల్లుండి మా మ్యారేజ్ డే ఆ రోజు సాయంత్రాని కల్లా వచ్చెయి " అంది అనిత.

"అలాగే" అంటూ వెళ్ళిపోయాడు రమేష్

"అతడికప్పుడే కాదు, ఇప్పటికీ మెదడు పెరగలేదు." విజయ్ కారెక్కుతూ అన్నాడు.

> **జరిగిన కథ – 4:** అనితకు ఆ రోజు శుభప్రదమైన రోజు. భర్త విజయ్ రాకకై ఎదురు చూస్తున్న అనితకు రమేష్ రాక నిరాశ కలిగించింది. "ప్రముఖ రచయిత్రి అనితాదేవి అసలు రూపం" అంటూ ఎవరో పేపర్లో వేయిస్తే ఆ పని విజయే చేసి ఉంటాడని అతడిని నిలదీసి అడుగుతుంది అనిత. విజయ్‌కు తనకు మొదట పరిచయమైన అనిత గుర్తుకు వస్తుంది – అనిత ఆహ్వానంపై ఆమె ఇంటికి వెళ్ళిన విజయ్ ఆమె వితంతువని తెలుసు కొంటాడు. అనిత, విజయ్‌ల స్నేహం బలపడసాగింది. అనిత, విజయల పెళ్ళి జరిగి పోయింది.

"ఎందుకలా అంటున్నారు?" అంది అనిత.

"అతడి మాటలు విని. "

"విజయ్ .." అనిత అతడి వంక చూసింది.

"రమేష్ నన్ను చేసుకోలేకపోయానన్నాడని అలా అంటున్నారు గదూ

విజయ్ పలకలేదు

"మనం అమితంగా ప్రేమించే వ్యక్తులను ఎవరో చిన్న మాటన్నా భరించ లేము కాని రమేష్ నన్ను కించపరచాలన్న వుద్దేశంతో మాట్లాడలేదు తన మనసులో మాట చెప్పాడు ఒక పెండ్లయ్యాక పెండ్లి చేసుకోడమంటే రెండో పెండ్లే అవుతుంది ఆ మాట ఎవరైనా అంటే బాధ పడడం ఎందుకు?" రమేష్ రెండో పెండ్లి పిల్లను చేసుకోవడమేమిటనిపించిందన్నప్పుడు విజయ్‌ముఖంలో ముసిరిన బాధను చూసే తెలుసుకుంది, అతడా మాటను భరించలేక పోయాడని.

"ప్రేమించి పెండ్లి చేసుకున్న మీకు నన్నెవరైనా అలా అంటే బాధగా వుంటుంది. కాని విజయ్ నన్ను చేసుకున్నందుకు మీకా బాధ తప్పదు వ్యధా పూరిత స్వరంతో అంది అనిత

"నేను అతడలా అన్నందుకు బాధ పడడంలేదు అతడి తత్వమే నాకు నచ్చలేదు " అన్నాడు విజయ్.

అనిత మెల్లగా నవ్వి "అతడు నన్ను చేసుకోనన్నాడని తెలిశాక అతడి మీద కలిగిన దురభిప్రాయం మీకు అతణ్ని చూడగానే అయిష్టం కలిగించినట్లుంది అతడు సాంప్రదాయాలను కాదనలేక నన్ను చేసుకోలేకపోయాడు కాని నా మీద కోపంతో కాదు. ఆ విషయం మనం అర్థం చేసుకోవాలి." అంది.

'అనిత అన్నది నిజమేనేమో.. అనుకున్నాడు కాని అతడు పార్టీకి వచ్చినప్పుడు ఆ భావం ఇగిరిపోయేలా చేశాడు.

* * * * *

రమేష్ పార్టీకి వచ్చాడు

బైట ఆగిన కార్లను స్కూటర్లను చూసి లోపలి జనాల్ని అంచనా వేసుకున్నాడు.

రంగు రంగుల బల్బులతో అలంకరించబడిన భవనాన్ని చూసి 'పెండ్లి రోజును గూడా పెండ్లిలా జరుపుకుంటున్నారు' అనుకున్నాడు.

లోపలికి రాగానే అనిత కనిపించింది

"రా రమేష్..." అతణ్ని చూడగానే ఆహ్వానించి" నాన్న నీ కోసం ఎదురు చూస్తున్నారు. అదిగో, అక్కడున్నారు చూడు..." అంటూ కొద్ది దూరంలో వున్న తండ్రిని చూపించి తన స్నేహితులు రావడంతో అక్కడి నుండి వెళ్ళి పోయింది అనిత.

'అనిత జీవితంలో ఎంత మార్పు....' వెళుతున్న ఆమె వైపు చూస్తూ అనుకున్నాడు రమేష్

భర్తను కోల్పోయి దీనవదనంతో వున్న అనిత ఎక్కడ? మెరుపు తీగలా తిరుగుతూ అచలం ఎక్కినంత ఆనంద పడుతున్న ఈ అనిత ఎక్కడ?

పూర్వపు అనిత మీద తనకు జాలి వుండేది. అంత చిన్న తనంలోనే ఆమెకు భర్త పోయాడని బాధపడ్డాడు.

కాని ఆమెకు మళ్ళీ పెండ్లి చెయ్యాలనుకున్నానని ప్రసాదరావు వచ్చినప్పుడు ఆ జాలి, బాధ కరిగిపోయాయి.

'అది చెయ్యరాని పని...' అమెరికాలో మూడేళ్లు వుండి వచ్చినా అతడి ఆలోచనలో మార్పు లేదు.

"అనితది ఎంత వైభవ జీవితంరా..." అని తనలా అందరిలో చూస్తోంటే తల్లి మాటలు గుర్తొస్తున్నాయి.

"ఆ పెండ్లి కొడుకును, అనితను పొగడని వారు లేరు. రేపటి తరానికి వీళ్ళు ఆదర్శమట!" తల్లి వాళ్ళ పెండ్లి గురించి చెబుతూ అక్కసుగా అన్న మాటలు అతడిలో అసూయాగ్నిని రగిలించాయి.



తనకు దక్కాల్సిన కీర్తిని మరెవరో తన్నుకుపోయినట్లుగా అనిపించింది కాని, తను అనితను చేసుకోదలచలేదని, చేసుకోలేడని అనుకోలేదు.

అక్కడ కలకల నవ్వుల రావాలు తనను వెక్కిరిస్తున్నట్లుగా అనిపిస్తోంటే ప్రక్కనున్న మనుషులు మాట్లాడించినా పలకకుండా విజయ్ దగ్గరికి వచ్చాడు.

"హలో విజయ్... రమేష్ రాగానే విజయ్ స్నేహితుల మధ్య నుండి ముందుకు వచ్చి 'హలో...' అంటూ పలకరింపుగా నవ్వి స్నేహితులకు అతణ్ని పరిచయం చేశాడు.

పరిచయాలయ్యాక "నేను విజయ్ అనితల పెండ్లికి రాలేదు. అనుకోకుండా వార్షికోత్సవానికి వచ్చాను. నాకు చాలా సంతోషంగా వుంది." అంటూ విజయ్ వైపు

చూసి "మీరు అనితను చేసుకోవడంలో మీ ధైర్యం కనిపిస్తోంది. మిమ్మల్నెలా అభినందించాలో తెలియడంలేదు." అన్నాడు రమేష్.

"అనితను చేసుకోవడంలో మీకు ధైర్యం కనిపిస్తోందా?" ఆశ్చర్యంగా చూశాడు విజయ్.

"అంతే కదండీ..."

"అందరికీ ప్రేమ కనిపిస్తుందంటారు.!"

"కావచ్చు. అది వాళ్ళ అభిప్రాయం."

"అంతేలెండి. ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి. మనసునుబట్టే ఆలోచన్లు వస్తుంటాయంటారు. మీ మనసుతో ఆలోచిస్తే మీ భావనే వస్తుంది." అతడి మనసు అతడి మాటల్లో నే తెలిసిందన్నట్టుగా అన్నాడు విజయ్.

రమేష్ అతడి మాటలు పట్టించుకున్నట్లే లేదు.

"అనితను నేనే చేసుకోవాల్సింది. కాని రెండో పెండ్లిచనుకున్నాను. అప్పటికే నేను అమెరికా వెళ్ళి వచ్చి వున్నట్లయితే అనితను బాధ పడనిచ్చే వాణ్ని కాదు. నేనే అడిగి ఆమెను చేసుకొనే వాణ్ని." అమెరికా వెళ్ళి తను చాలా జ్ఞానం సంపాదించినట్లు మాట్లాడుతున్నాడు.

'అతడు చదువుకున్నవాడు. విదేశంలో వుండి వచ్చినవాడు. మేధావులతో తిరుగుతున్నాడు. అవేవీ ఇతడిలో సంస్కారాన్ని పెంచలేదే!' అందరిలో అతడలా మాట్లాడడం ఆశ్చర్యంగా వుంది విజయ్‌కు.

అతడి ధోరణిని ఆపాలని ఒకటి రెండు సార్లు అతడి హాస్పిటల్ విషయాలు అడిగాడు. కాని అతడు సూటిగా సమాధానాలు చెప్పి తన మాటల్లో పడిపోయాడు.

అనిత చిన్నతనంలోనే భర్తను కోల్పోవడం... తను బాధపడడం... వివరించి చెబుతున్నాడు.

అతడు హార్ట్ స్పెషలిస్ట్ అని, అమెరికాలో వుండి వచ్చాడని తెలియగానే అందరికి అతడితో మాట్లాడాలని కుతూహలంగా వుంది. కొందరు అమెరికా గురించి తెలుసుకోవాలనుకుంటే... మరి కొందరు తమ జబ్బుల గురించి చెప్పుకోవాలని ఆరాటపడుతున్నారు. అతడి మాటలు వింటూ అతడితో మాట్లాడే సమయం కోసం ఎదురు చూస్తున్నారు.

అనిత గురించి చెబుతున్నాడు కాబట్టి కొందరికి అతడి మాటలు ఆసక్తికరంగానే వున్నాయి.

రమేష్ వచ్చాడని తెలిసి అతణ్ని పలకరించేందుకు వచ్చిన ప్రసాదరావు గూడా అతడి మాటలు విని ఆశ్చర్యపోయాడు.

'ఏమిటీ సమయంలో ఆ మాటలు?' అనుకొని "రమేష్" అంటూ పిలిచి మాట్లాడబోతుంటే "నీ గురించే చెబుతున్నాను మామయ్యా. అనితను చేసుకోమని వస్తే మూర్ఖంగా మాట్లాడి నిన్ను బాధ పెట్టాను. కాని నీకు నన్ను మించిన అల్లుడు దొరికాడు. ఇక నీకే దిగులు లేదు." అన్నాడు రమేష్.

"ఎవరికెక్కడ రాసిపెట్టి వుంటే అక్కడ జరుగుతుంది. దాన్ని గురించి ఇప్పుడెందుకు అనుకోవడం?" అన్నాడు ప్రసాదరావు.

"అనితను చూస్తుంటే గుర్తొస్తుంది మామయ్యా..." అతడి ముఖంలో అప్రసన్నత చూసి తన మాటలు అతడికి కోపం తెప్పించాయని తెలుసుకున్నాడు రమేష్.

'కూతురి పెండ్లయ్యాక తను అతడి దృష్టిలో తేలికై వుంటాడు. తనంటే ఏమిటో తెలియదతడికి.' తన మాటలను ఆపదలచలేదతడు.

"అనితను నేను అప్పుడే చేసుకొని వుంటే ఆమెకండ్లలో ఈ వెలుగు అప్పుడే కనిపించేది. మూఢత్వం నన్ను ముందంజ వెయ్యనివ్వలేదు. కాలం మారిందని ఆలస్యంగా తెలుసుకున్నాను. భర్తపోయాడని బాధపడే రోజులు గతిస్తున్నాయి..." తనలా మాట్లాడితే అక్కడున్నవాళ్ళు విజయ్ అనితల గురించి కాకుండా వితంతు వివాహాల గురించి చర్చించడం మొదలు పెడతారని అతడి ఆలోచన

విజయ్ గురించి గొప్పగా చెప్పుకుంటుంటే తను వినలేదు

ప్రసాదరావు నిట్టూర్చి ప్రక్కకు వచ్చాడు.

'రమేష్‌ను తను ముందే చూసి వున్నట్లయితే అతణ్ని పార్టీకి పిలవవద్దని చెప్పేవాడు. దురదృష్టం కొద్దీ తను ఊర్లో లేడు.'

విజయ్ అతడు బాధ పడడం చూసి దగ్గరికి వచ్చి "డోన్ట్ వర్రీ. అతడి ఆటను కట్టిస్తాను." అంటూ వేగంగా అడుగులు వేసుకుంటూ బైటికి వెళుతుంటే ప్రసాదరావు కండ్లు పెద్దవి చేసి చూస్తున్నాడు

'రమేష్ మాటలతో అతడి మనసు మారుతుందేమో! అనిత జీవితం ఏమౌతుందో!' అని కలవర పడ్డాడు తను.

కాని విజయ్ రమేష్‌లా కాదు. వున్నత వ్యక్తిత్వం గలవాడు. అల్లుడి మీద అభిమానం మరింత పెరిగింది అతడికి.

స్నేహితులతో నవ్వుతూ తుళ్ళుతూ కబుర్లు చెప్పుకుంటూ తిరుగుతున్న అనితకు విజయ్, రమేష్‌ల అంతర్యుద్ధం గురించి తెలియదు.

ఆమెకు రమేష్ గురించి చెబితే బాధ పడుతుందని చెప్పగూడదనుకున్నాడు విజయ్.

రమేష్ అనుకున్న విధంగానే అక్కడి వారి మాటలు సాగబోతున్న సమయంలో మైక్ వచ్చింది. "ఏమిటో ప్రోగ్రామ్?" దాన్ని చూడగానే కొందరు అక్కడికి వచ్చారు.

మరి కొందరు అటు చూస్తూ తాము మాట్లాడాలనుకున్న విషయాన్ని మరచిపోయారు.

వాళ్ళు ఆ విషయం గురించి తీవ్రంగా ఆలోచించినట్లయితే అలా జరిగేది కాదు. కాని బంధుమిత్రులను కలుసుకున్న ఆనందం దానికంత ప్రాముఖ్యత నివ్వనియ్యలేదు. అన్ని కబుర్లలో అదో కబురుగా మాట్లాడబోయారే కాని దాన్ని గురించి అంతగా పట్టించుకోలేదు.

మైక్ పెట్టడం పూర్తి కాగానే భారతి వచ్చి "పూవులో పూవునై...." అంటూ దేవులపల్లి గీతంతో పాడడం మొదలు పెట్టింది.

భారతి సంగీతం నేర్చుకుంది. రేడియోలో గూడా ఆమె గొంతు తరచుగా వినిపిస్తుంటుంది. అందుకే ఆమె పాట అనగానే అందరి దృష్టి అటు మళ్ళింది.

ఆ రోజు అందరిలాగే ఆమె కూడా పార్టీకి వచ్చిందే కాని పాడేందుకంటూ ప్రత్యేకంగా రాలేదు. విజయ్ అప్పటికప్పుడు అనుకొని అడిగితే అంగీకరించింది.

రమేష్ మాటల ప్రభావం అక్కడ కనిపించకుండా వుండాలంటే మరో విశేషమేదైనా వుండాలి. ఏం చెయ్యాలని ఆలోచిస్తుండగా భారతి పాడుతుందన్న విషయం గుర్తొచ్చింది.

ఆమెకామాటే చెప్పాడు.

"నా పాట మీకు మేలు చేస్తుందంటే అంతకన్నా ఆనందం ఏముంది?" అంది భారతి.

"ఇలాంటి ఫంక్షన్స్‌కు లలిత గీతాలైతేనే బాగుంటాయి." అవే పాడతానన్నట్టుగా అంది.

"నీ ఇష్టం." అంటూ ఆమె ప్రక్కనున్న భార్గవవైపు చూశాడు విజయ్.

"నన్ను అడగనేలేదు. భారతి పాడడం..." అతడి మాటలను మధ్యలోనే త్రుంచేస్తూ "నన్ను అడిగేదేమిట్రా. భారతి చిన్నపిల్ల కాదు. తను నిర్ణయం తీసుకోగలదు. అయినా ఇదేం పెద్ద పని కాదు. వచ్చిన విద్యను నలుగురి ముందు ప్రదర్శించడం ఆనందంగా వుంటుంది. దానివల్ల ఎవరికైనా ప్రయోజనం గూడా వుందంటే ఇంకాసంతోషంగా వుంటుంది." అన్నాడు భార్గవ.

భార్గవ సుధాకర్‌లకు గూడా రమేష్ ప్రవర్తన కోపం కలిగిస్తోంది.

"అతడేం మాట్లాడుతున్నాడో అతడికే తెలుస్తున్నట్లు లేదు." అన్నాడు భార్గవ.

"తెలియకేం కాదు. ఓర్వలేనితనం. అమెరికా వెళ్ళి రాగానే గొప్పవాడైపోతాడా? అతడి బుద్ధిని అతడే బైట పెట్టుకుంటున్నాడు." రమేష్‌ను చురుగ్గా చూస్తూ అన్నాడు సుధాకర్

విజయ్ మనిషిని పంపించి మైక్ తెప్పించాడు

ఏమిటీ అనుకోని కార్యక్రమం?" మైక్ రాగానే చూసి విజయ్‌దగ్గరికి వచ్చి అడిగింది అనిత

భారతి బాగా పాడుతుంది పాడిస్తే బాగుంటుందనుకున్నాను " అన్నాడు విజయ్

భారతి రెండు మూడు పాటలు పాడేటప్పటికే అక్కడి వాతావరణంలో మార్పు వచ్చింది

చాలామంది నోట సంగీతం గురించిన మాటలు వినిపిస్తున్నాయి

'లోకం ఎంత విచిత్రమైనది!' అనుకున్నాడు విజయ్

గాలి ఎటు వీస్తే అటు వాలిపోయే తీగలాంటిది లోకం రమేష్ మాటలు వింటున్నంతసేపు పాటి గురించిన మాటలు భారతి పాడడం మొదలుపెట్టగానే పాటకు సంబంధించిన మాటలు '

'ఎదురుదెబ్బ తియ్యాలనుకున్నాడు ' అక్కడ మార్పును గమనించిన రమేష్ విజయ్ వైపు చూసి నవ్వుకోబోయి అతడు తన వంకే చూడడం చూసి గంభీరంగాకూరున్నాడు

'తను అనుకున్నది సాధించాడు విజయ్ ముఖంలో ఆనందమే లేదు మరి కాసేపట్లో భార్యకీ బాధను పంచుతాడు ' విజయ్ తన ఎత్తు తెలుసుకున్నాడనుకున్నా అతడికి బాధగా లేదు విజయ్ ముఖంలో బాధ విసుగు అతడికంత ఆనందం కలిగిస్తున్నాయి

రమేష్ పార్టీ కాగానే "వెళ్ళొస్తా నంటే సరేనంటూ తలూపాడు కాని అతణ్ని తన ఇంటికి రమ్మని చెప్పలేదు ప్రసాదరావు

*　　*　　*　　*　　*

'ఏమిటండీ, ఆ అమ్మాయినలా అకస్మాత్తుగా పాడమన్నారు?' ఆ రాత్రి అనిత గదిలోకి రాగానే అడిగింది

"భారతిచేత పాడించాననా? అంటూ కుర్చీలో కూర్చున్న విజయ్ లేచి మంచం మీదకి వచ్చాడు

"భారతికి మంచి అవకాశం ఇచ్చినట్లయింది ఇక ఆమె ఏ పెద్ద సభలకు వెళ్ళినా పాడగలుగుతుంది '

"అందుకనే పాడమన్నారా?" నవ్వి దిండ్లు సర్ది లైటు ఆర్పేసి వచ్చి పడుకుంటూ 'రమేష్ వస్తాడనుకోలేదు నేను అతడు తనను తను తక్కువ చేసుకొని వచ్చేందుకు సందేహిస్తాడనుకున్నాను అతడు అందరితో కలిసిపోయాడు కదండీ నా స్నేహితులు రావడం వల్ల నేను అతడితో మాట్లాడలేకపోయాను " అంది అనిత

రమేష్ తనను తను తక్కువ చేసుకోడం కాదు ఎక్కువ చేసుకొనే వచ్చాడు అతడు మాట్లాడడం, అతడి చుట్టూ మనుషులుండడమే చూసింది కాని అతడెం మాట్లాడాడో తెలియదు అనితకు తెలిస్తే ఆమె ఏమంటుందో ' అనుకొని 'అతడు వస్తాడనే అనుకున్నాను నేను " అన్నాడు విజయ్

"ఎందుకో?"

మొన్న నీతో మాట్లాడుతున్నప్పుడు చూశానుగదా తెలుసుకున్నాను "

"అతడి గురించి నేనేమీ అనుకోడం లేదని ఆరోజే గ్రహించి వుంటాడు అందుకే రాగలిగాడు " అంది అనిత

అనితా " ఆమెను దగ్గరికి తీసుకుంటూ "ఇప్పుడా విషయం ఎందుకు? మన విషయం మాట్లాడుకుందాము " అన్నాడు గుసగుసగా

"ఆహా ' అనిత నవ్వు అతడి ఎదలో కోటి వీణలు మ్రోగించింది

'తనీ రోజు ఆనందం దూరం కాగూడదని ఎంత ప్రయత్నించాడో ఆమెకు తెలియదు ' ఆమెను మరింత దగ్గరికి లాక్కుంటూ అనుకున్నాడు

*　　*　　*　　*　　*

అనిత మధ్యాహ్నం కాలేజి వదలగానే భోజనం చేసేందుకు వస్తుండగా లంచ్ రూమ్ ముందు రమేష్ కనిపించాడు 'నీకోసమే చూస్తున్నాను " అన్నాడు అనితను చూడగానే ఏమిటి విశేషం? చాలా రోజుల తర్వాత కనిపించావు " అంది అనిత నవ్వుతూ అతడు పార్టీకి వచ్చి వెళ్ళాక కనిపించడం అదే మొదలు పార్టీ జరిగి నెల రోజులయింది కాలేజిలో ఏదో పనుండి అక్కడికి వచ్చాడనుకుంది అనిత

'అమ్మకు ఒంట్లో బాగా లేదు గుండె నొప్పి వచ్చిందని టెలిగ్రాం వస్తే నిన్న వెళ్ళి పిలుచుకొచ్చాను ఆమె వచ్చి నప్పటినుండి నిన్ను చూడాలంటోంది నిన్ను తీసుకెళ్లాలని వచ్చాను "

'అత్తయ్యకు ఒంట్లో బాగాలేదా? ఫోన్ చేస్తే నేనే వచ్చేదాన్నిగా ' అంది అనిత

"మొదట ఫోన్ చెయ్యాలనే అనుకున్నాను కాని విజయ్‌కు నీవు నాతో మాట్లాడడం ఇష్టం లేదు నీవు నా కారణంగా బాధపడగూడదని తెలపలేదు ఇన్నాళ్ళు మీ ఇంటికి రానిది గూడా అందుకే" అన్నాడు కాని రమేష్ రాని కారణం అది కాదు

పార్టీ రోజు తన ప్రవర్తన విజయ్‌కు కోపం తెప్పించినా నలుగుర్లో ఏం అనలేకపోయాడని తెలుసు ఒంటరిగా కనిపిస్తే అసహ్యించుకుంటూ మాట్లాడతాడని భయంగా వుంది

"విజయ్‌కు నేను నీతో మాట్లాడడం ఇష్టం లేదా?" చిత్రమైన విషయం విన్నట్లుగా అంది

"అలా అని అతడు నీకు చెప్పాడా?"





మతం

మానుకు పోయి
మానవత్వపు కళ్ళు
మతం
ప్రయోగిస్తుంది
మహాత్ములకై గుళ్ళు

— ఎ. జనార్దనం

పసిడి బొమ్మ

"ప్రత్యేకంగా ఆ మాట చెప్పాలా? మీరు మొదటిసారి కనిపించినప్పుడె ఆ విషయం తెలుసుకున్నాను మనం మాట్లాడుతుండగానే అతడు కాలెక్కాడు

"అందుకు అతడ్ని ఇలా అర్థం చేసుకున్నావా?" అంది అనిత బాధ ధ్వనిస్తున్న గొంతుతో

'విజయ్ అలాంటి మనిషి కాదు నిన్ను ఆరోజు ఇంటికి రమ్మన్నారు ఆ విషయం మరిచావా?"

అది మర్యాదకన్నమాట పార్కి రోజు చూశాను అతడు నన్ను చూడగానే అప్రసన్నగా మారిపోయాడు "

నీవలా అంటే నేనేం చెప్పలేను విజయ్ నన్ను నీతో మాట్లాడవద్దని మాత్రం శాసించలేదు " అతడ్ని అర్థం చేసుకోనేందుకు అంతకన్నా ఎక్కువ చెప్పనక్కర్లే దనుకుంది విజయ్ గురించి ఆతడలా మాట్లాడడం బాధకలిగిస్తోంది అనితకు అతడితో వాళ్ళింటికి వెళ్లాలంటే గూడా మనస్సొప్పలేదు కాని అతడి తల్లి అనారోగ్యంగా వుండి తనను చూడాలంటున్నదంటే వెళ్ళకపోవడం బాగుండ దనిపించింది

పని మనిషి క్యారియర్ తీసుకొని వస్తే ఆమెతో నే ఇంటికి పంపించి రమేష్‌తో వచ్చింది రమేష్ అనితను తన ఇంట్లోనే భోజనం చెయ్యమని చెప్పాడు కాదంటే విజయ్ తనకు ఆంక్ష విధించాడనుకుంటాడని ఒప్పుకుంది అనిత

ఇంటికి వెళ్లాక రమేష్‌లాగే అతడి తల్లి కూడా మాట్లాడింది

"రమేష్‌ను చూస్తే మీ ఆయనకు కోపమట అందుకే మీ ఇంటికి రానన్నాడు నేను నిన్ను చూడాలంటే కాలేజికి వచ్చాడు " అంది రత్నమ్మ

"విజయ్‌ను మీరు అపార్థం చేసుకుంటున్నారత్తయ్యా అతడారోజు పని వత్తిడిలో వుండి విసుగ్గా కనిపించి వుంటారు. సాయంత్రం అతడ్ని పిలుచు కొస్తాను 'నువ్వే చూస్తావుగా ' అంది అనిత అతడ్ని చూస్తే అతడి మంచితనం గురించి నోటితో చెప్పనక్కర్లేదనుకుంది

"విజయ్ ఏం అనుకోనట్లయితే రమేష్ నన్ను పిలుచుకొస్తానంటే మీ నాన్న "నువ్వు వాళ్ళింటికి వెళ్ళొద్దు' అని ఎందుకంటాడు?" అంది రత్నమ్మ. ఆమె గొంతులో కోపం తొంగి చూస్తోంది

"నాన్న అలా అన్నారా?' ఆశ్చర్యంగా అంది అనిత

తల్లికి ఒంట్లో బాగా లేకపోతే పిలుచుకొచ్చానని రమేష్ చెప్పగానే ప్రసాదరావు వచ్చాడు

'అనితను చేసుకోనన్నాడని రమేష్ మీద కోపం పెట్టుకోకన్నయ్యా " అతడ్ని చూడగానే కన్నీళ్ళు పెట్టుకుంది రత్నమ్మ.

"నేనా విషయం మరచిపోయానమ్మా దాని గురించి ఇప్పుడేందుకాలోచన? అనితకు పెండ్లయింది సుఖంగా కాపురం చేసుకుంటోంది " అన్నాడు ప్రసాద రావు

'అది నిజమే అయినా అయినవాళ్ళం కాదన్నామని బాధగా వుందన్నయ్యా '

దానిదేముందమ్మా లోకంలో అందరూ విజయ్‌లే వుండరు అన్న ప్రసాద రావు మాటలు ప్రక్కనే వున్న రమేష్‌లో ఈర్ష్యను భగ్గుమనిపించాయి

'విజయ్ మహాత్ముడన్నట్లు మాట్లాడుతున్నాడు ' లో లోపల మండి పడుతున్నాడు కాని పైకి యేమీ అనలేదు అతడి మాటలు విననట్లే తల్లి వైపు చూస్తూ కూర్చున్నాడు

కొద్దిసేపు మాట్లాడి ప్రసాదరావు ఇంటికి వెళతానంటూ లేచినప్పుడు 'అనితను చూడాలనుందన్నయ్యా రమ్మని చెప్పు " అంది రత్నమ్మ

"మామయ్య చెప్పడమెందుకమ్మా నేను వెళ్ళి తీసుకొస్తాను " అన్నాడు రమేష్ అతడ్ని సాగనంపేందుకు లేస్తూ

"నువ్వు వాళ్ళింటికి వెళ్ళొద్దు ' రక్కున అని నాలుక్కరుచుకున్నాడు ప్రసాదరావు 'పార్కినాటి అతడి ప్రవర్తన గుర్తొచ్చి తను ముందు వెనక లాలోచించలేకపోయాడు రమేష్ యేమనుకుంటాడో ' అతడిలో సంస్కారం అతడ్ని బాధ పెడుతోంది

"ఏం, నేను వెళ్ళగూడదా?" రమేష్ అతడి వైపు చూశాడు

"వెళ్ళ గూడదని కాదురా ఎందుకో నాకు బాగుండదనిపించింది అంతే ' అంటూ వెళ్ళిపోయాడు ప్రసాదరావు

"విజయ్ అతడితో యేదో అనడం వల్లే నన్ను మీ ఇంటికి రావద్దని వుంటాడు విజయ్‌లా అందరుండరన్నప్పుడు తనకు కోపం వచ్చిందని తప్ప మిగతా విషయాలన్నీ చెప్పాడు రమేష్

'విజయ్ తన తండ్రితో యేదైనా అన్నాడేమో!' రమేష్ మాటలు విన్నాక అనితకు గూడా అనుమానం వచ్చింది

'విజయ్ తనను ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు తననింతవరకు తప్పు పడుతూ చిన్న మాట గూడా అనలేదు ' రత్నమ్మతో మాట్లాడుతూనే ఆలో చిస్తోంది

తను పెండ్లి కాగానే "వుద్యోగం చెయ్యడం మీకిష్టం లేదంటే మానేస్తాను అంది

'ఇదేమిటి? నీవు వుద్యోగం చేసేందుకు నా ఇష్టా ఇష్టాలు కావాలా? ఆశ్చర్యంగా చూశాడు

"నీవు చదువుకున్నావు జీవితాలను తరచి వ్రాసే రచయిత్రివి పెండ్లి కాగానే వ్యక్తిత్వాన్ని చంపుకోవాలనుకున్నావా?"

"ఏ చదువు రాతలు జీవితాన్ని నరకం చేసుకోమని చెప్పవు జీవితం పంచుకో వచ్చిన వారిని బాధపెట్టకుండా వుంటేనే సుఖంగా వుండగలుగుతారు " అంది అనిత

"అయితే ఆ సుఖాన్ని నన్ను దూరం చేసుకోమంటావా?" అలక ముఖం పెట్టాడు విజయ్

"అంటే మీకు "

'నీ ఇష్టాన్ని నువ్వు కాదనుకోడం ఇష్టం లేదు "


"విజయ్ ' మెరిసే కండ్లతో చూసింది

"స్త్రీ సమాన హక్కులు, స్వాతంత్ర్యం అంటూ మాటలు చెప్పడం కాదు స్త్రీ ఎందులోనూ తక్కువ కాదనుకోవాలి లేకపోతే బానిసత్వం వారసత్వం అవు తుంది నేను నా భార్యను శాసించాలని ఎప్పుడూ అనుకోలేదు ఆమె వ్యక్తిత్వం గలదిగా వుండాలనుకున్నాను " అన్న అతడు రమేష్ ఇంటికి రాగూడ దని, అతడు తనతో మాట్లాడగూడదని అనుకుంటాడా ' కాలేజికి వచ్చినా అదే ఆలోచనగా వుంది ఏ పనీ చెయ్యాలనిపించడం లేదు విజయ్ తన తండ్రితో ఏం అన్నాడో అన్న ఆలోచనకన్నా అతడ్ని గురించి చెడుగా వినడమే బాధగా వుంది అనితకు

'విజయ్‌ను సాయంత్రం తనతో తీసుకెళితే వాళ్ళ అనుమానాలన్నీ తొలగి పోతాయి ' అనుకొని అతడికి ఫోన్ చేసింది

(ఇంకా ఉంది)

నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి. కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే.

మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క నమ్మకమైన ఫార్ములా చేసేదిది–చూడండెలాగో.



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే సూక్ష్మజీవులు పెరుగుతాయి.




కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన కలిగించే ఆహారపు తునకల్నీ, దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మజీవుల్నీ తొలగిస్తుంది.



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన, తాజా శ్వాస, దాంతోటే దృఢమైన, ఆరోగ్యమైన పళ్ళూను.

భోజనం చేసిన తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి.

నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి.



GK&E B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!



ఆ రాత్రి వారు వృథా చేసిన ఆఖరు క్షణం

సూర్యదేవర రామ్ మోహన్

ఉదయం పదకొండు గంటల సమయం. బాబు వాళ్ళింట్లో సందడి ఎప్పటిలానే ఉంది. బిజినెస్ బాబుకి చక్కని రూపవతి, గుణవతి అయిన భార్య. వెన్నెల్లు వెదజల్లే ముద్దులొలికే పాప పేరు వెన్నెల.

బాబు వాళ్ల కుటుంబంతో పాటు ఫ్యామిలీ ఫ్రెండ్ విజయ్, గిరి అందరూ హాలీడే ఎంజాయ్‌మెంట్ కోసం బాబు వాళ్ళింట్లోనే సిటింగు వేసారు సాయంత్రం వరకూ కబుర్లు, కార్డ్సుతో సరదాగా గడిచి పోయింది.

సాయంత్రం డిన్నర్ విజయ్ ఇస్తాననటంతో అందరూ వెళ్దామని నిర్ణయించుకున్నారు

అందరూ స్నానాలు చేసి, దగ్గర్లోనే ఉన్న బ్లూ ఫాక్స్‌కి కాలినడకన బయలుదేరారు సమయం రాత్రి 9 గంటలు కావస్తుంది

సిటీలో విలాసవంతమైన రేస్టారెంట్స్‌లలో బ్లూ ఫాక్స్ ఒకటి సాయంత్రం పూలతోటల నుంచి తెచ్చి టేబుల్స్‌పైన ఫ్లవర్‌వాజ్‌లో అమర్చిన పూల-గుత్తులు తాజా సువాసనలు వెదజల్లుతున్నాయి

డిమ్‌లైట్, మంద్రస్థాయిలో ఆఫ్రికన్ కాంగో డ్రమ్స్ మ్యూజిక్ అలలు అలలుగా వ్యాపిస్తుంది రెస్టారెంట్ అంతా బాబు వాళ్లంతా కార్నర్‌లో ఓ టేబుల్‌ను ఆక్రమించారు

పరిచయం ఉన్న బేరర్ పలకరింపుగా నవ్వి మోనూ అందించాడు. వినయంగా, ఎయిర్ ఇండియా మహారాజులా ముందుకు కాస్త వంగి ఆ షంగ టంలో వృత్తి ధర్మం ఉండవచ్చు, టిప్ తక్కువ వేయకుండా ఉండేందుకు పెట్టే మొహమాటం ఉండవచ్చు

మిసెస్ బాబుకి గుత్తివంకాయ కూర, ఆవకాయ దగ్గర్నుండి, చైనీస్ చౌచౌ వరకూ అన్ని వంటకాల గురించి తెలుసు అందుకే ఆమె ఆర్డరివ్వటం జరిగింది

బాబు మూడు బీర్స్‌కి ఆర్డరిచ్చాడు బాబు, విజయ్ లిమిటెడ్‌గా డ్రింక్స్ తీసుకుంటారు ఆ మూడు బాటిల్స్ వాళ్ళిద్దరికేనా? ఇది గిరిధర్ సందేహం, గిరికి బీరు, బ్రాంది అలవాటు బొత్తిగా-లేదు అది కొత్తగా చేసుకోవాలన్న కోరిక అసలు-లేదు

ఎప్పుడూ లేని బాబు, బీరు తీసుకోవాల్సిందే అంటూ ఇరుకున పెట్టటం గిరికి మనస్తాపం కలిగించింది పవిత్రమైన ఫ్రెండ్‌షిప్‌ను బీరు త్రాగటంతో ముడిపెట్టడం గిరికి బొత్తిగా ఇష్టంలేదు

ప్రాణానికి ప్రాణంగా చూసుకునే స్నేహాన్ని ఒక వ్యసనంతోగాని, ఓ ఆడదానితోగాని– ఆమెకు సంబంధించిన కోర్కెతోగాని, డబ్బుతోగాని ముడి-పెట్టటం గిరికి నచ్చదు

ఆర్డరిచ్చిన బీరు, డిషెస్ వచ్చాయి సమయం కబుర్లతో ఉరుకులు పెడుతుండగా పక్కటేబిల్ దగ్గరకు ముగ్గురు స్త్రీలు, ఇద్దరు మగవారు వచ్చారు

అలవోకగా అటువైపు చూసిన మిసెస్ బాబు వెంటనే "సినీ నటి మిసెస్ మాలిని వచ్చింది" అంది ఉద్వేగంగా

వెంటనే అందరూ అటువైపు చూసారు అందరి-లోనూ ఆశ్చర్యం, ఆనందం, ఆతృత తొంగి చూసాయి

మాలిని తెలుగు చిత్ర పరిశ్రమను ఏలుతున్న ఏకైక నటి– ఆమె ప్రతి చిత్రం ప్రేక్షకులకు గొప్ప అనుభూతి చక్కని నటనా వైదుష్యం, హావభావ ప్రకటనలతో పాటు, తీర్చి దిద్దినట్టున్న అవయవ సంపద ఆవిడ సొత్తు

మరి అంతటి నటి పబ్లిక్ లైఫ్‌లోకి రావటమే వింత, అందునా బార్‌కు రావటం మరీ వింత



AMAR MOHAN

నటి మాలిని పక్కన ఆమె భర్త, ఎదురుగా తల్లి, ఆ పక్కన ఫ్రెండు, ఆవిడ భర్త-భర్త ఫ్రెండు కూర్చున్నారు

సాధారణంగా సినీ నటులన్న, క్రికెట్ ప్లేయర్లన్నా సామాన్య ప్రజానీకానికి పిచ్చి క్రేజ్. బాబు వాళ్ళ మిత్ర బృందంలో క్రేజ్ ఎవరికీ లేకున్నా, క్యూరియాసిటీ మాత్రం వుంది

నవ్వుతూ, నవ్విస్తూ, ఎదుటివారి మూడ్స్‌ని, మనస్తత్వాల్ని అర్థం చేసుకుని మెలగటంలో మిసెస్ బాబు చాలా గొప్పది

విలక్షణమైన వ్యక్తిత్వం, ఎవరి అహంకారానికి, ఇగోకి లొంగని ఆత్మ విశ్వాసం ఆమె సొత్తు. ఆమెకు అప్పుడప్పుడు చిన్న చిన్న ప్రాక్టికల్ జోక్స్ వేయటం చాలా సరదా

సాధారణంగా అందరికీ సినీ నటిపై వుండే క్రేజ్ కొద్దీ, బార్‌లో వున్న వాళ్ళంతా నటి మాలిని వైపు చూస్తుంటే, ఆమె భర్త మాత్రం బార్‌లో ఉన్న ఇతర అమ్మాయిల వైపు చూస్తున్నాడు. అదిగో అదే సమయంలో మిసెస్ బాబులో చిన్న చిలిపి ఆలోచన

అలవోకగా నటి మాలిని వైపు చూస్తున్న మిసెస్ బాబు కొద్దిగా కళ్ళు తిప్పి మాలిని భర్తవైపు చూసింది అదే సమయానికి అటువైపే చూస్తున్న మాలిని భర్త, మిసెస్ బాబుకి చిక్కిపోయాడు

ఆ వెంటనే మిసెస్ బాబు మాలిని భర్తను చూస్తూ పలకరింపుగా ఓ చిరునవ్వు నవ్వింది అతనూ హుషారుగా నవ్వాడు ఇదంతా ఓ క్షణంలో జరిగిపోయింది ఇలా మూడుసార్లు జరిగింది

ఇది గమనించిన నటి మాలినిలోని అహం, అసూయ, ఇన్‌ఫీరియారిటీ కస్సుమంది తనభర్త తను పక్కనుండగా మరో స్త్రీని, అది తనలా నటికాని, ఎందులోనూ గొప్పకాని ఓ సాధారణ స్త్రీని చూసి నవ్వటం ఆమెకి పుండుమీద కారం రాసి-నట్లయింది

★ ★ ★ ★

ఆ రాత్రి హోటల్ రూము చేరుకున్న నటి మాలిని భర్త డ్రెస్ మార్చుకొని, బెడ్ మీదకు చేరుకోగానే తమకంగా మాలినిని కౌగిలిలోకి తీసుకుబోగా మాలిని తన అసూయను వెళ్ళగక్కుతూ- భర్తను విడిపించుకు దూరంగా జరుగుతూ

దూరంగా జరిగిన మాలినిని మరింత దగ్గరకు లాక్కొని కళ్ళలో కళ్ళుపెట్టి "ఇదే. ఈనాడు నీలో తొంగి చూసిన అసూయే నీలో ఎప్పుడు తొంగి చూస్తుందా? అది నీకై నీవే ఎప్పుడు బయట పెడతావా అని ఎదురు చూస్తున్నాను

"హేట్సాఫ్ టు దట్ నైస్ లేడీ" అన్నాడు

విదిలించుకోకపోయినా, భర్త కౌగిలిలో అలాగే ఉండిపోయి ఆశ్చర్యంగా చూసింది భర్తవైపు

"నేను మగవాడిని మగ వాడిలో ఉండే బలహీనతలు అసూయ, అహం నాలోనూ ఉంటాయనీ తెలుసు నేను నీవెంట ఉండగానే చాలాసార్లు అవసరం లేకున్నా, నన్ను నిర్లక్ష్యం చేస్తూ, ఇతర మగవాళ్ళతో మాట్లాడటం, వారితో పార్టీలకు వెళ్ళటం అవన్నీ చూసిన నాలో పొంగే అసూయ ఈనాడు నీలోను పొంగింది నీవు ఆడదానివి బయటపడ్డావు; నేను మగవాణ్ని – మథనపడుతూ వస్తున్నాను

నీ వృత్తిలో, అంటే నటనలో నీవు సహనటులతో క్లోజ్‌గా ఉండటాన్ని వృత్తిధర్మంగా నేనర్థం చేసు-కొగలను – లేకుంటే నటిని పెళ్ళి చేసుకోక పోదును

కాని వృత్తిగా కాకుండా ఉండే క్లోజ్‌నెస్ ఇన్నాళ్ళు నేనెలా భరించాను? "టేకిట్ ఈజ్ !" అన్నాడు భార్య కళ్ళలోకి చూస్తూ

భర్తను ఇప్పుడిప్పుడే ఈ రాత్రే పూర్తిగా చూస్తున్న మాలిని తాను నటి తాను గొప్పది. తన భర్త తక్కువవాడు అని. ఇన్నాళ్ళు తాను చేసిన పనులన్ని కళ్ళముందు కనిపించి సిగ్గిల్లచేసాయి

మనం ముందుగా మనుష్యులం ఆ తర్వాత నీవు నటివి తరువాత నేను విద్యాధికుడ్ని ఆ తర్వాత భార్యా భర్తలం మనుష్యులుగా మనకుండే బలహీనతలు మనలో ఉండటం ఆశ్చర్యమేం కాదు

నాభార్య నాకే సొంతం నా భర్త నాకే సొంతం ఇదే హిందూ వివాహ చట్టాన్ని ప్రపంచమంతా గౌరవించేలా చేస్తున్న సూత్రాలు

కళ్ళు తెరిపిన బడ్డ మాలిని గొప్ప నటిగా కాకుండా, నటి అయినందువల్ల వచ్చిన హోదాతో కాకుండా ఆ ఇగోతో కాకుండా ఓ సాధారణ ఇల్లాలుగా, భార్యలా, ప్రేమగా భర్తను ఆర్తిగా గుండెలకేసి హత్తుకుంటూ. "సారీ డార్లింగ్" అంది. అదే ఆ రాత్రి వారు వృధా చేసిన ఆఖరు క్షణం ☐



సినిమా

(నరసింహరాజు) కాకీ యూనిఫామ్‌తో గంభీరంగా నిలుచోనున్నాడు

మౌనం భరించలేక జ్యోతి చిరుకోపంతో శోభనం గదిలో కూడా ఆ దర్పం వదల కూడదా! మీ పోలీసు వాళ్లతో వచ్చిన చిక్కే ఇది, అంది

సమాధానంగా వెనుక నుంచి చెయ్యి ముందుకు సాచాడు ప్రసాద్ అతని చేతిలో సంకెళ్ళున్నాయి

జ్యోతి! ఈ సంకెళ్లను నేరం చేసిన వాళ్లని బంధించ డానికి మాత్రమే ఉపయోగిస్తారు ఇప్పుడు నా ఎదురుగా ఉన్నది నువ్వు అంటే- ఎవర్ని అరెస్ట్ చెయ్యాలో అర్థమైందనుకుంటాను?

బంధించవలసింది వాటితో కాదు అవి పక్కన పడేసి జ్యోతి చిలిపిగా చూస్తూ అతని భుజాల మీద చేతులు వేసింది

జ్యోతిచేతులు తియ్!

అతని తీవ్రతను చూసి చివాలున తన చేతులు వెనక్కి తీసుకుంటూ నిజంగా నన్ను అరెస్ట్ వేయడానికే ఈ సంకెళ్ళు? నాట్ ఎ జోక్? అడిగింది. జ్యోతి ప్రసాద్ తొణక్క పోయేసరికి ఒక్క క్షణం ఆలోచించి చేతులు ముందుకు చాచింది ఊం కానివ్వండి



"మయూరి"లో సుధ

లలితా మూవీస్ జి. జగదీశ్ చంద్ర ప్రసాద్ రెండు చిత్రాలు

'ప్రేమలూ పెళ్ళిళ్ళూ, సంసారాలు – వాటి మిట్ట పల్లాలను కూలంకషంగా తరచి తరచి మలచిన కథ 'మీ కాపురం బాగుందా?' చిత్రం షూటింగ్‌ను డిసెంబర్ 24 న ప్రారంభించాం. ఒకే షెడ్యూల్‌లో జనవరి 15 కి. పూర్తవుతుంది. పేదల కష్టాలను డబ్బురూపంగా మార్చుకొని ఆనంద డోలికల్లో తేలియాడుతున్న ధన మదాంధులకు కళ్ళు తెరిపించే యువకుడుగా సుమన్, అంతస్థులను పట్టించు కోకుండా ప్రియుని కోసం కష్టాలు కొని తెచ్చుకున్న యువతిగా భానుప్రియ నటించిన "సంఘర్షణ" చిత్రం పూర్తయింది. ఇది ఫిబ్రవరిలో విడుదల లవుతుంది" అంటూ జగదీశ్ చంద్ర ప్రసాద్ తను నిర్మించే రెండు చిత్రాల వివరాలను తెలియ జేశారు.

"మీ కాపురం బాగుందా?" చిత్రంలో మురళీ మోహన్, చంద్రమోహన్, ముచ్చెర్ల అరుణ, అశ్విని, రాళ్ళపల్లి, పి. ఎల్. నారాయణ, కాకినాడ శ్యామల, హేమసుందర్ పాత్రధారులు. "గర్జన" చిత్రంలో సుమన్, భాను ప్రియ, గిరిబాబు, హేమసుందర్, రాళ్ళపల్లి, పి.ఎల్. నారాయణ, రాజేంద్ర ప్రసాద్, శుభ, సూర్యకాంతం, అనూరాధ నటించారు. ఈ రెండు చిత్రాలకు కాశీ విశ్వనాధ్ కథ, మాటలు రాశారు, సత్యం సంగీతం, కె. ఎస్. మణి ఛాయ, విజయకుమార్ శిల్పం, శ్రీపురం కిరణ్ ప్రొడక్షన్, బాలు కూర్పుతో అనిల్‌కుమార్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

"పగబట్టిన పాంచాలి"లో పడక గదిలో బందీ

పాల గ్లాసుతో జ్యోతి (రత్న జ్యోతి) పడకగదిలోకి సిగ్గుతో తల వంచుకుని ప్రవేశించింది. బుగ్గలు ఆలికిడికి తల పక్కకు తిప్పింది. భర్త ప్రసాద్

మోహన్‌బాబు రాధిక



విశేషాలు

-జి. వి. జి.

ప్రసాద్ సంకెళ్ళు తగిలించాడు. 'ఎందుకని అడగవేం?'

"ఆ అవసరం లేదు. కారణం లేకుండా ఇలా చెయ్యరని నాకు తెలుసు.'

"థాంక్స్ జ్యోతీ!" అంటూ ప్రసాద్ ఆ గది వెనుక వైపు తలుపు తీసి, జ్యోతిని తీసుకెళ్ళిపోయాడు.


కె. ఆర్. విజయ ముఖ్య భూమికను నిర్వహించే స్టార్ ఆర్ట్స్ క్రియేషన్స్ పగబట్టిన పాంచాలి చిత్రాన్ని కె.ఎస్. రెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. మురళీకృష్ణ, ఎ. సుబ్బారెడ్డి నిర్మించారు.

పూర్తిగా గోదావరి ప్రాంతంలో రూపొందిన "తల్లీ గోదావరి"

'పవిత్రమైన గోదావరి తల్లి ఎక్కడో నాసిక్‌లో ఉద్భవించి, కొండలు, కోనలు, లోయలు, మైదానాలు, మిట్ట పల్లాలు, ఆనకట్టలను, ఆటుపోట్లను ఎదుర్కొంటూ, కల్మషాలు, ఎందరివో పాపాలు, దోషాలు తనలో కలిసినా భరిస్తూ, పైకి గంభీరంగా కనిపిస్తూనే ఆఖరున అంతర్వేది దగ్గర మహా సాగరంలో సంగమం చెందుతుంది. అలాగే గోదావరి నది గర్భంలో పుట్టి, గోదావరి నామధేయురాలై, పరుల కోసమే తన జీవితాన్ని సార్థకం చేసుకున్న మహోన్నతమైన పాత్రను కె. ఆర్. విజయ అద్భుతంగా పోషించారు. ఆమె సరసన సత్యనారాయణ అమోఘంగా నటించారు. యువ జంటగా చంద్రమోహన్, అనుపమ నటించారు. ఇంకా రాళ్ళపల్లి, పి. ఎల్. నారాయణ ఆదిగా గలవారు పాల్గొన్నారు' అన్నారు వీరం మస్తాన్‌రావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అంగర లక్ష్మణరావు నిర్మించిన 'శ్రీ హరి లక్ష్మీ ఫిలిమ్స్' వారి ఈ చిత్రం పూర్తిగా పాలవలం, కోడిపల్లి, యానాం, గొల్లల మామిడాడ, అంతర్వేది దగ్గరా పలు ప్రాంతాలలో తయారైంది. ఆత్రేయ, గోపి గీతాలకు రమేష్ నాయుడు సమకూర్చిన వీనుల విందైన సంగీతంలో గోదావరి పవిత్రతను, గాంభీర్యాన్ని, పల్లెదనాన్ని, దుష్టత్వాన్ని వింటాం. ఎ. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రహణంలో చూసి తరిస్తాం. అనిశెట్టి రచన, ది వెంకటరత్నం కూర్పు, జి. మల్లికార్జునరావు ప్రొడక్షన్‌తో ఎల్యాణ ఆనందరావు సమర్పించే ఈ తెలుగు గ్రామీణ స్వచ్ఛత కనిపించే చిత్రం అతి త్వరలో విడుదలవబోతోంది.

"మాంగల్య బలం"లో





"పల్నాటి సింహం"లో కృష్ణ

యు. కె. కంబైన్స్ "ప్రేమించు ప్రేమకై"

పూర్తిగా సింగపూర్‌లోనే తయారైన విశిష్ట వినూత్న ప్రణయ గాథ" అన్నారు అమరనాథ్. ఈయన సమర్పణలో నవయువ నిర్మాత కిషోర్ జె. నిర్మించే మనోహరమైన పై చిత్రంలో సుహాసిని, రాజకుమార్, చారుహాసన్ ఆదిగా గలవారు నటించారు. రాజన్ బాలకృష్ణ దర్శకుడు. వసంతకుమార్ మాటలు, వేటూరి పాటలు, జాయ్ సంగీతం, ఎం. రామకృష్ణ పర్యవేక్షణలో తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రం అతి త్వరలో విడుదలవబోతోంది.



సినిమా

ముగ్గురు హీరోలతో జయభేరీ ప్రొడక్షన్స్ 7 వ చిత్రం

"మా సంస్థ నుంచి వెలువడే మరో ఉత్తమ-కుటుంబ గాథా చిత్రం. మొదటి షెడ్యూల్ శోభన్-బాబుగారి జన్మ దినం జనవరి 14 న ప్రారంభమై 20 వరకు జరిగింది. ఫిబ్రవరి 11 నుంచి 20, మార్చి 18 నుంచి 31, ఏప్రిల్ 22 నుంచి 30 నాలుగు షెడ్యూ-ల్స్‌లో షూటింగ్ వుంటుంది. మేమిదివరకు తీసిన చిత్రాలన్నీ రెండు షెడ్యూల్స్‌లోనే పూర్తయ్యాయి. భారీ తారాగణం అవడం వలన ఈ చిత్రాన్ని నాలుగు షెడ్యూల్స్‌లో ప్లాన్ చేశాం" అన్నారు మురళీ మోహన్



నటనలో నేను నేర్చుకోవలసింది ఎంతో వుంది - అందుకే రాజకీయాల్లో చేర బోతున్నాను!

ఈయన సమర్పించే పై సంస్థ 7 వ చిత్రంలో-ఈయనతో పాటు శోభన్‌బాబు, చంద్రమోహన్ హీరోలు. సుమలత. సుహాసిని. తులసి హీరో యిన్‌లు. సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, అన్నపూర్ణ తక్కిన నటవర్గం. కిశోర్ నిర్మాణ సారథ్యంలో తయారవుతున్న ఈచిత్రానికి గణేశ్‌పాత్రో మాటలు, చక్రవర్తి సంగీతం, కె. శ్రీహరి ఛాయ, హరి శిల్పం,రాజగోపాల్ కూర్పు, బి. వి. సుబ్బారావు ప్రొడక్షన్, శాయి సహ దర్శకత్వం, అమరేశ్వరరావు సహకార దర్శకత్వం తెరవేనుక హంగులు. రాజా చంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మాగంటి వెంక టేశ్వరరావు నిర్మాత.



"ఏ తండ్రి తీర్పు"లో జయసుధ

మురళీమోహన్ సమర్పణలో జయభేరీ ఆర్ట్ ప్రొడక్షన్స్ 6వ చిత్రం

"జీవిత భాషణ, సంఘర్షణ, డ్రామా, మెలో డ్రామాలతో కూడుకున్న కథా చిత్రం." అన్నారు మురళీమోహన్. ఈయన సమర్పిస్తూ ప్రధాన పాత్ర నిర్వహించే పై సంస్థ ఆరవ చిత్రంలో జయసుధ నాయిక. సత్యనారాయణ, గిరిబాబు, ప్రభాకరరెడ్డి, ఈశ్వరరావు, బాలాజీ, సాయిచంద్, వీరభద్రరావు, కమలాకర్, రాజ్యలక్ష్మి, కె విజయ, సంయుక్త తతిమ్మా పాత్రలు నిర్వహిస్తున్నారు రాజాచంద్ర దర్శకత్వంలో మాగంటి వెంకటేశ్వరరావు నిర్మించే ఈ చిత్రానికి గణేశ్‌పాత్రో మాటలు, చక్రవర్తి సంగీతం, కె. శ్రీహరి చాయ, బి. వి. సుబ్బారావు ప్రొడక్షన్, హరి

"శివకన్య"లో రూప



శిల్పం. కె. అమరేశ్వరరావు సహకారదర్శకత్వం, రాజగోపాల్ కూర్పు, ఏ. ఎస్. కృష్ణమోహన్ సహ దర్శకత్వం. తెర వెనుక హంగులు "సెప్టెంబర్ 10 నుంచి 25వరకు మొదటి షెడ్యూల్ పూర్తయింది.' ఇక జనవరి 20 నుంచి 25 వరకు జరిగే షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తయిపోతుంది.' అన్నారు నిర్మాణ సారథ్యం వహించే కిశోర్

జగ్గయ్య, ఈశ్వరరావు, నూతన్ ప్రసాద్, రాళ్ళపల్లి, సుభ పాత్రధారులు. సత్యమూర్తి మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, భాస్కరరాజు శిల్పంతో పి. కొండలరావు నిర్మాణ సారధి. సహకార దర్శకులు పుల్లారావు, బాబూరావు, ప్రణవానంద్. ప్రొడక్షన్ బత్తుల నాగేశ్వరరావు, గోటేటి చలపతిరావు, సాయి.



"ఈ తరం ఇల్లాలు"లో రేవతి

విజయ బాపినీడు దర్శకత్వంలో శోభన్‌బాబు "మహారాజు"

"జనవరి 30 నుంచి ఫిబ్రవరి 9, ఫిబ్రవరి 18 నుంచి నెలాఖరు వరకు షెడ్యూల్స్ అన్నారు" విజయ బాపినీడు ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎం నరసింహారావు నిర్మించే రాశీ మూవీ క్రియేషన్స్ వారి "మహారాజు" చిత్రంలో శోభన్‌బాబు, సుహాసిని,

పద్మజా పిక్చర్స్ "లిటిల్ రాస్కెల్"

"పాఠకులను విశేషంగా ఆకర్షించిన "లిటిల్ రాస్కెల్" మా తదుపరి చిత్రం అన్నారు "టెర్రర్" చిత్ర నిర్మాత ఎ. హెచ్. నరసింహారావు. ఇందులో కూడా భానుచందర్ హీరో. మోహన్‌గాంధీ దర్శకుడు



సుమన్, సంయుక్త, అత్తిలి లక్ష్మి, జయసుధ, "న్యాయం మీరే చెప్పాలి"

సాయికిరణ్ మూవీస్ "ఖూనీ"

అనుకున్నా ప్రెస్మీట్‌తో ఎన్నో మలుపులు తిరిగే ప్లాట్ ఉన్నా సెంటిమెంట్‌గా ఉంది అన్నారు మానవత్వం ఉండే దర్శకత్వంలో, గోగినేని ప్రసాద్ ఈ చరిత్ర ఏ సిరాతో, పల్నాటి పులి అనంతరం సమర్పించే ఖూనీ చిత్రం మొదటి షెడ్యూల్ జనవరి 14 నుంచి 25 వరకు జరిగింది. భానుచందర్, అహల్య, దేవి మీనా, సూర్యర్ అయ్యర్, శ్రీధర్, ప్రభాకరరెడ్డి, మాడా, ఎ ఆర్ వరలక్ష్మి, అనూరాధ, స్మిత, సత్యరాజ్, సంపత్ పాత్రధారులు. రెండవ షెడ్యూల్ ఫిబ్రవరి 5 నుంచి 15 వరకూ, చివర షెడ్యూల్ మార్చి 15 నుంచి 25 వరకూ జరుగుతుందని నిర్మాణ బాధ్యతలు వహించే కె బాబూరావు తెలిపారు. రాబిన్ కథకు మాటలు సంభాషణల- సత్యానంద్ ఇళయరాజా సంగీతం, రఘుపతి ఛాయ, కళ్లి శిల్పం, కందస్వామి కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే [illegible] భావనారాయణ ఏప్రిల్‌లో విడుదల చేయ తలచినట్లు చెప్పారు.

"ప్రచండ భైరవి"

'జానపదంతో పాటు పౌరాణికం మిళితం చేసి వచ్చిన కథను, సంభాషణలను పేరాల సమకూర్చారు. జానపద బ్రహ్మ బి విఠలాచార్య పుత్రుడు బి వి శ్రీనివాస్‌కు దర్శకత్వ బాధ్యతను అప్పగించాం. డిసెంబరు 27 నుంచి జనవరి 9 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. హొగెనకల్‌లో ఫిబ్రవరి 1 నుంచి 9 వరకు, మళ్ళీ ఫిబ్రవరి 19 నుంచి 30 వరకు. ఆతర్వాత చివరి షెడ్యూల్ మార్చి 2 నుంచి 13 వరకు. ఈ చిత్రం కోసం బ్రహ్మాండమైన సెట్లు అత్యధిక వ్యయంతో వేయిస్తున్నాం' అని తెలిపారు శివశక్తి ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించే క

మహేంద్ర, కె ప్రకాష్‌రెడ్డి, నరసింహరాజు, స్మిత, అనూరాధ, జయమాలిని, సుదర్శన్, వేలు, శ్రీలక్ష్మి, అతిథి పాత్రధారులుగా రంగనాథ్, కె ఆర్ విజయ పాల్గొంటున్నారు. కె. వి. మహదేవన్ సంగీతం, సంప్రు ఛాయ, నాగరాజారావు శిల్పం, డి ప్రసాద్ ప్రొడక్షన్స్. దిలీప్ సహకార దర్శకత్వం, నాయని మహేశ్వరరావు కూర్పు నిర్వహిస్తున్నారు.


నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు చిత్రాలు

న్యాయం మీరే చెప్పాలి చిత్రాన్ని తమిళంలో రజనీకాంత్‌తో, కన్నడంలో అనంతనాగ్‌తో, మలయాళంలో ఓ ప్రముఖ హీరోతో తీస్తారు. గెస్ట్‌లుగా కన్నడంలో రజనీకాంత్, మలయాళంలో కమలహాసన్, తమిళంలో భాగ్యరాజా నటిస్తారు. తమిళ చిత్రంలో అంబిక నాయిక. ఎస్ ఎ చంద్రశేఖర్ దర్శకుడు. తమిళ, మలయాళ చిత్రాలు ఏప్రిల్ 12న విడుదలవుతాయి.

అమితాబ్, తాతినేని రామారావు కాంబినేషన్‌లో తయారవుతున్న లక్ష్మీ ప్రొడక్షన్స్ హిందీ చిత్రం ఏప్రిల్ 5న విడుదలవుతుంది. తాతినేని రామారావు దర్శకత్వంలో ఒక హిందీ చిత్రం జనవరి 21న, మరో హిందీ చిత్రం అక్టోబర్‌లో మొదలవుతాయి. మొదటి చిత్రంలో శ్రీదేవి. రెండవ చిత్రంలో శ్రీదేవి, జయప్రద నాయికలు. కె భాగ్యరాజాను హిందీ సినిమా రంగానికి దర్శకునిగా పరిచయం చేసే చిత్రం జూన్‌లో ప్రారంభమై, డిసెంబర్‌కు పూర్తవుతుంది.

పూర్ణచంద్రరావు సమర్పణలో శ్రీకర్ ప్రొడక్షన్స్ అధినేత వంకినేని సత్యనారాయణ మార్చిలో ప్రారంభించే చిత్రానికి జి రామమోహనరావు దర్శకుడు

"వందేమాతరం"లో రాజశేఖర్





"అందరి కంటే మొనగాడు"లో కృష్ణ

"అందరికంటె మొనగాడు"

"శ్రీమంతుల కుటుంబంలో పుట్టి పైలా పచ్చీసుగా తిరిగే ఆరుగురు తమ్ముళ్ళకు పెద్ద దిక్కు వారి అన్నయ్య కృష్ణ. ఆ కుటుంబంలో జయసుధ నర్స్‌గా ప్రవేశించి, వారిని దారికి తీసుకు వస్తుంది. నర్స్ ప్రేమలో పెద్దన్నయ్య పడతాడు. హాయిగా ఉన్న ఆ కుటుంబంలోకి ముమ్మూర్తులా పెద్దన్నయ్యను పోలిన వ్యక్తి ప్రవేశించడంతో కథ అనూహ్యమైన మలుపులు తిరుగుతుంది. సెంటిమెంట్‌తో పాటు యాక్షన్ పుష్కలంగా ఉన్న ఈ చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం విశేషాకర్షణ. విలన్ పాత్రను అసమాన చాతుర్యంతో పోషించిన ఎ. శ్రీరాంరెడ్డి ఉత్తమాభిరుచి గల నిర్మాత కూడాను" అన్నారు డైరెక్టర్, ఎడిటర్ డి. కృష్ణ. ఈయన స్వర్గీయ ఆదుర్తి సుబ్బారావు చిత్రాలకు సంకలనకర్తగా పని చేసి, అన్ని శాఖల్లోనూ అనుభవం గడించి, 'ఖైదీ బాబాయ్' లాంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించారు. శ్రీ అజంతా ప్రొడక్షన్స్ 'అందరి కంటె మొనగాడు' చిత్రంలో ప్రభాకరరెడ్డి, ఈశ్వరరావు, మాడా, రాంజీ, రాజా, మిశ్రో, శుభాకర్, శ్రీలక్ష్మి, నవ దుర్గ, లక్ష్మికళ, శ్రీశైలజ, సుమంగళి, కళావాణి పాత్రధారులు. డి. ప్రభాకర్ సంభాషణలకర్త. కె.వి. మహదేవన్ స్వరకల్పనలో రోహిణీకుమార్, సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయ, తోట శిల్పం, శీను నృత్యాలు, సాంబశివరావు సాహసాలు, మురళీకృష్ణ నిర్మాణతతో డి. కృష్ణ, వి. యమ్. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, కూర్పు బాధ్యతలు వహించారు. ఫిబ్రవరి విడుదల. ఈ చిత్రం అనంతరం ఒక వారంటీ చిత్రాన్ని, సుమన్‌తో డి కృష్ణ దర్శకత్వంలో "మొనగాళ్ళకు సవాల్" చిత్రాన్ని నిర్మించనున్నట్లు ఎ. శ్రీరాంరెడ్డి తెలిపారు.

తెలుగులో 3-డి చిత్రం "ఛూ మంత్రకాళి"

"3-డి. ఎర్రివిషన్-వైడ్ స్క్రీన్, 4 ట్రాక్ స్టీరియో ఫోనిక్ సౌండ్‌తో చాలా కాస్ట్లీగా చిత్రాన్ని రూపొందిస్తున్నాం" అన్నారు రాయపరాజా. ఈయన సమర్పించే హేమా మూవీస్ ఇంటర్నేషనల్ "ఛూ మంత్రకాళి" చిత్రానికి జనవరి 1 న సత్యా స్టూడియోస్‌లో ప్రారంభోత్సవం జరిగింది. అర్జున్, బొంబాయి నటి కుష్బూ నాయకా నాయికలు. మాంత్రికుడుగా రావు గోపాలరావు తొలి సారిగా నటిస్తున్నారు. ఆస్ట్రేలియన్ నటుడు బాన్ క్రిష్టో, స్మిత, అనూరాధ, జయమాలిని ఇతర తారాగణం. భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు, చక్రవర్తి సంగీతం, తోట తరణి శిల్పం, రాజగోపాల్ కూర్పుతో డి. హేమాబిందు నిర్మించే ఈ చిత్రానికి అశోక్‌కుమార్ ఛాయ, దర్శకత్వం నిర్వహిస్తున్నారు. చివరి షెడ్యూల్ మార్చి 1 నుంచి 15 వరకు.

ఎ. వి. ఎం. ప్రొడక్షన్స్ చిత్రాలు

శోభన్‌బాబుతో కె. బాపయ్య దర్శకత్వంలో తయారయ్యే చిత్రానికి పరుచూరి సోదరులు స్క్రిప్ట్ రాస్తున్నారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. కృష్ణంరాజు నటించే చిత్రానికి కె. శంకర్ దర్శకుడు. గంగై అమరన్ దర్శకత్వంలో నిర్మితమయ్యే చిత్రంలో శరత్‌బాబు, సురేష్, సుజాత, నళిని, ఊర్వశి ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. నిర్మాతలు ఎం. కుమరన్, కె. షణ్ముగం.

సురేష్ అధినేత డి. రామానాయుడు చిత్రాలు

సుమన్ హీరోగా ఫిబ్రవరిలో సుమలత, విజయశాంతి, సత్యనారాయణ ప్రభృతులతో ప్రారంభమయ్యే చిత్రానికి గోపాల్ దర్శకుడుగా పరిచయం గావింపబడుతారు. ఏప్రిల్‌లో హిందీ కథానాయకుడు. సెప్టెంబర్‌లో ఎ ఎన్. ఆర్, శ్రీదేవితో ఒక చిత్రం, కన్నడంలో బోయిన సుబ్బారావు దర్శకత్వంలో ఒక చిత్రం ప్రారంభమవుతాయి. ఇప్పుడు "దేవత" తమిళ చిత్రం కృష్ణమూర్తి దర్శకత్వంలో పూర్తి కావస్తోంది.

ప్రముఖ పాత్రికేయుడు, రచయిత, అత్యుత్తమ చలన చిత్ర దర్శకుడు, అభ్యుదయవాది శ్రీ కె. ప్రత్యగాత్మ షష్ట్యబ్ది మహోత్సవం, చలన చిత్ర రజతోత్సవం ఇటీవల మద్రాసులో విజృంభణలో జరిగినప్పుడు ఆయన ద్వారా వెండి తెరకు పరిచయం గావింపబడిన శ్రీ కృష్ణంరాజు ఆయన వద్ద శిష్యరికం చేసిన దర్శకులు సర్వశ్రీ తాతినేని రామారావు, కట్టా సుబ్బారావు, పి. డి. ప్రసాద్, మోహన్ గాంధీ, సి. వి. రమణ, గురుపూజ నిర్వర్తించారు.





సినిమా

మన దేశంలో తొలి 3–డి పౌరాణిక చిత్రం "శ్రీ కృష్ణలీలలు"

3–డి ప్రక్రియను పూర్తిగా వినియోగించి, ప్రేక్షకులు అత్యంతం తాదాత్మ్యం చెందే చిత్ర కథ "శ్రీ కృష్ణ లీలలు," అన్నారు కమలాకర కామేశ్వరరావు. ఈయన దర్శకత్వంలో "కొంగు ముడి" నిర్మాతలు అనం గోపాల కృష్ణారెడ్డి, కందేపి సత్యనారాయణ భారీ ఎత్తున నిర్మించే పై చిత్రం షూటింగ్ ఫిబ్రవరి 10 నుంచి ఏప్రిల్ 10 వరకు ఏకబిగిన జరుగుతుందని సమర్పకులు కె. వి. వి. సత్యనారాయణ తెలిపారు. ప్రముఖ తాంత్రిక ఛాయా గ్రాహకుడు రవికాంత్ నగాయిచ్ నేతృత్వంలో రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రంలో నలభైకి పైగా 3–డి ఎఫెక్ట్స్ ఉంటాయట.

నిర్మాత అర్జునరాజు చిత్రాలు


జూలై నుంచి జితేంద్ర, శ్రీదేవి జంటతో ఒక హిందీ చిత్రం, అక్టోబర్ నుంచి కృష్ణంరాజు హీరోగా కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ఒక చిత్రం, 1986 ఫిబ్రవరి నుంచి చిరంజీవి హీరోగా ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో ఒక చిత్రాన్ని నిర్మిస్తారు.

జంధ్యాల రచన, దర్శకత్వంలో "పల్లవి"

నా డైరెక్షన్‌లో జయప్రద నటించటం ఇదే తొలిసారి" అన్నారు జంధ్యాల ఈయన మూర్కు చిత్రం 'పల్లవి' షూటింగ్ జనవరి 1 నుంచి జరుగుతోంది. శ్రీ సాధన ఆర్ట్ పిక్చర్స్ పతాకంలో సూర్యదేవర సాంబ శివరావు, తుమ్మ ధనుంజయరావు నిర్మించే ఈ చిత్రానికి ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం సంగీతం, డి. ప్రభాకర్ ఛాయ, కొండపనేని రామ లింగేశ్వరరావు శిల్పం, యోగానంద్ ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పు తెర వెనుక హంగులు జయప్రద, మోహన్ నాయికా నాయకులు. ఏప్రిల్‌లో చిత్రీకరణ ముగుస్తుంది

క్రాంతికుమార్ దర్శకత్వంలో "సాగర్" 3–డి చిత్రం

"సాగర గర్భంలోని వింతలూ విశేషాలతో వినోద ప్రధానమైన సోషియో ఫాంటసీ", అన్నారు క్రాంతి-కుమార్ ఈయన దర్శకత్వంలో, ప్రముఖ పంపిణీ-దారులు కోగంటి కేశవరావు సమర్పణలో విఖ్యాత ఛాయా గ్రాహకుడు ఎస్. వెంకటరత్నం నిర్మించే కె. వి. కె. ఫిలిమ్స్ "సాగర్" 3డి చిత్రం షూటింగ్ జనవరి 16 నుంచి జరుగుతోంది. సుహాసిని, మాస్టర్ అర్జున్, రాళ్ళపల్లి, చలపతిరావు ప్రభృతులు పాల్గొంటున్నారు. గణేశ్‌పాత్రో రచన, చక్రవర్తి సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయ, భాస్కరరాజు శిల్పం, కృష్ణంరాజు కూర్పుతో మార్చి నెలాఖరున విడుదలవుతుంది □



దర్శకత్వం: **ఎ.కోదండరామిరెడ్డి**

నిర్మాత: **డా॥ఎమ్.తిరుపతిరెడ్డి**

నిర్వహణ: కె.ధనుంజయరెడ్డి

సీరియల్

మౌన విపంచి

ఆరె పద్మజా చౌదరి

(గత సంచిక తరువాయి)

దీపావళికి జయశ్రీ కుటుంబంతో ప్రతి సంవత్సరం వస్తుంది. ఎప్పుడు వీలైనా కాకపోయినా ఆమె భర్త సుధాకర్ దీపావళికి తప్పకుండా వస్తాడు ప్రతిసారీ. బెంగుళూరు నుండి నంద కిశోర్ పండుగ దినాలుకాక మరో వారం శెలవు పెట్టి వస్తాడు. ఆ రోజు ఒంటరిగా ఉన్న మిత్రులందరినీ ఆహ్వానిస్తారు. ఆ పండుగను ఉత్సాహంగా, వైభవోపేతంగా జరపటం పరిపాటి.

ఎలక్ట్రిక్ బల్బులను కృష్ణచైతన్య ఏమాత్రం అంగీకరించడు. ఇంటి చుట్టూ వీలైనంత వరకూ క్రిందా, పైనా అంతటా ప్రమిదలు వెలగాల్సిందే. వాటి అందం, హుందా బల్బులకు ఏమి వస్తుందంటాడు. బాణాసంచా రాత్రి తొమ్మిది. పది గంటల వరకూ కాల్చాల్సిందే.

ఆ రోజంతా ఆ యిల్లు వెలుగులు చిందుతూ ఉంటుంది. ఇంట్లోని వెలుగు కన్నా ప్రభావతమ్మ మనసులోని వెలుగు మరింత అధికం. పిల్లలంతా వస్తారు. అల్లరి చేస్తారు. హడావిడి చేస్తారు. హంగామా చేస్తారు. నవ్వుతారు తల్లిని నవ్విస్తారు. ఇంటినిండా నవ్వులు పువ్వులు పండిస్తారు. అంతకు మించి ఏ తల్లి కోరుకుంటుంది.

ఎప్పటిలాగే నందకిశోర్, జయశ్రీ కుటుంబం వచ్చారు. హడావిడి మొదలైంది. రామస్వామిగారు కొంత డబ్బు తీసి భార్య చేతికిచ్చి 'పిల్లలందరికీ కొత్త బట్టలు తెచ్చుకోమను" అన్నారు.

ఆ విషయం ఆమె పిల్లల ముందు పెట్టింది. బట్టలు కాబట్టి మగపిల్లలు అట్టే ఆసక్తి చూపించలేదు. సుధాకర్‌కు ఎప్పుడూ మామగారిచ్చే కానుకల మీద దృష్టి లేదు.

జరిగిన కథ – 7 : రామస్వామి, ప్రభావతమ్మల పెద్ద కొడుకు కృష్ణచైతన్య. అక్క కూతురు రాజ్యలక్ష్మికి సీరియస్‌గా ఉందని వెళ్ళిన ప్రభావతమ్మ, అక్కడ రాజ్యలక్ష్మి చనిపోవడంతో రాజ్యలక్ష్మి కూతురు ప్రభాతను తన యింటికి తీసుకు వచ్చేసింది. ప్రభాత తన రూములో ఉండటం ప్రభావతమ్మ కూతురు రాధకు కొంత ఇబ్బంది కలిగించింది. పండక్కి వచ్చిన ప్రభావతమ్మ పెద్ద కూతురు జయశ్రీ తమ ఇంట్లో ఉన్న ప్రభాత పనిపిల్ల అనుకోవడం కృష్ణచైతన్యకు కోపం తెప్పించింది. కృష్ణచైతన్య తనయందు శ్రద్ధ చూపడం ప్రభాతకు ఆనందం కలిగించింది. కృష్ణచైతన్య ప్రోద్బలంతో ప్రభాత మెట్రిక్‌కు చదవడం ప్రారంభించింది. కృష్ణచైతన్య ప్రభాతపట్ల శ్రద్ధ చూపటంతో ప్రభావతమ్మలో సంఘర్షణ ప్రారంభమైంది.

జయశ్రీ, రాధ చాల ఉత్సాహం చూపించారు. చివరకు వాళ్ళిద్దరూ వెళ్ళి అందరికీ బట్టలు తెచ్చేలా నిర్ణయం జరిగింది. ఆ సాయంకాలం జయశ్రీ తయారై రాధను పిలిచింది షాపింగ్‌కు వెళ్ళడానికి. అప్పటికే పిక్చర్ ప్రోగ్రాం ఫిక్స్ చేసుకుంది రాధ తన స్నేహితులతో ఫోన్లో. 'సారీ అక్కా! ఈ రోజు ఆ పిక్చర్ లాస్ట్ డే అట. ఫ్రెండ్స్‌తో తప్పకుండా వస్తానని చెప్పాను. రేపు వెళ్దాం. పోనీ నువ్వెళ్ళిరా నీ సెలక్షన్ బాగుంటుంది" అంది హడావిడిగా తయారౌతూ.

రాధ రానందుకు జయశ్రీకి డిసప్పాయింట్‌మెంట్ కాదుగానీ, సుధాకర్‌ను బయలుదేరదీయడమే కష్టం అయింది. సుధాకర్ నిస్సహాయ స్థితిలో భార్యను అనుసరించాడు. అతనికి జయశ్రీతో షాపింగ్ అంటే భయం. జయశ్రీ షాపింగ్ ముగించుకుని వచ్చేసరికే చాల ప్రొద్దు పోయింది. రాధ పిక్చర్ నుండి వచ్చింది. బయటకు వెళ్ళిన కృష్ణ చైతన్య, నంద కిశోర్ కూడా వచ్చేసారు.

రాధ తనకు తెచ్చిన చీరె ఎలా ఉందోనని చూచుకుంటోంది. జయశ్రీ అన్నల ముందు వారికి తెచ్చిన బట్టల నుంచి "ఎలా ఉంది నా సెలక్షన్" అంటోంది. "మీ అమ్మ చీరె చూపించు' అంటున్నారు రామస్వామిగారు. జయశ్రీ పిల్లలు రెడీమేడ్ దుస్తులు అప్పుడే ధరించే ప్రయత్నంలో ఉన్నారు.

సుధాకర్ ఇవేమీ పట్టించుకోకుండా అలసటగా కుర్చీలో వాలిపోయాడు. ప్రభావతమ్మ బట్టల నాణ్యాన్ని పరీక్షిస్తోంది.

కృష్ణచైతన్య చూపు దూరంగా నిల్చొని వారి చేతుల్లో నూతన వస్త్రాలను చూస్తున్న ప్రభాత మీద నిలిచింది. హఠాత్తుగా అతనికి జయశ్రీ తెచ్చిన బట్టల మీద ఆసక్తి కలిగింది. అన్నింటినీ క్రిందామీదా వేసి చూసాడు. ఏది ఎవరిదో తెలుసుకున్నాడు.

"జయా! ప్రభాతకు తెచ్చినవి ఏవీ?" అడిగాడు. పిల్లలకు సైజు సరిగ్గా అమరిందో లేదో చూచుకుంటున్న జయశ్రీ ఈ ప్రశ్నకు నిరుత్తర అయింది. "తీసుకునిరాలేదు" అంది అతి నెమ్మదిగా.

అతడు తల్లికేసి చూసాడు.

'మన యింటా, వంటా ఉందమ్మా ఈ పద్ధతి? చివరికి రామూకు కూడా తెచ్చారు, అన్నాడు కోపంగా.

ప్రభావతమ్మ నిరుత్తరురాలైంది. ప్రభాతకు వెలితి జరిగినందుకు బాధ పడింది.

'రేపు తెప్పిస్తాను' అంది.

"ఐయాం సారీ! అమ్మా! ఇలా జరగడం..." అర్ధోక్తిలో ఆపేసాడు.

కృష్ణ చైతన్య అంత నిక్కచ్చిగా తానేదో నేరం చేసినట్టు మాట్లాడుతుంటే జయశ్రీ చిన్నబుచ్చుకుంది. ప్రభాతను కించ పరచాలనిగాని, లేకుంటే ఆమెకు ఎందుకులే అనే అభిప్రాయంగాని ఆమెకులేవు. ఇంట్లో అందరికీ ప్రభాత అలవాటయ్యింది. కానీ జయశ్రీకి ఫామిలీ అనగానే తన కుటుంబ సభ్యులు మాత్రమే గుర్తు వచ్చారు. అందుకు తోడు సుధాకర్ విసుగు. "త్వరగా కానియ్యి" అంటూ నిలవనీయలేదు. ఒకటే కంగారు పెట్టేసాడు. "కనీసం అత్తైనా వెళ్ళబోయే ముందు గుర్తు చేస్తూ ఒక మాట అంటే బావుండేది." అంది.

కృష్ణ చైతన్య మాట్లాడకుండా కారు తాళం చెవులు తీసికొని ప్రభాత నిల్చున్న చోటికివెళ్ళి 'పద వెళ్దాం' అన్నాడు. ఆమె రానన్నట్టు తల అడ్డంగా ఊపింది.

ఆమె మొండితనం అతనికి మరింత చికాకు కల్గించింది. 'ఎవరిష్టం వచ్చినట్టు వారు ఉండండి.' విసురుగా వెళ్ళిపోయాడు.

'కృష్ణా! ఇప్పుడెక్కడికిరా? షాపులు కూడా మూసేస్తారు' కేకవేసింది ప్రభావతమ్మ బయటకు విన్పించేలా-

వినపడినా విననట్టు వెళ్ళిపోయాడు కృష్ణ.

'అన్నయ్యకు ఈ మధ్య కోపం కూడా వస్తోందేమిటి'! అంది జయశ్రీ చిన్నబుచ్చుకుని.

"అవన్నీ క్రొత్త ఫీలింగ్స్‌లే"- రాధ.

ప్రభావతమ్మ భర్త ముఖంలోకి చూడలేక పోయింది

నంద కిశోర్ ప్రభాతను పరిశీలనగా చూసాడు. వచ్చినప్పటి నుండీ అతనికి ప్రభాత చాలసార్లు తటస్థ పడింది గానీ అతడు ఆమెను గుర్తించీ గుర్తించ నట్లు ఊరుకున్నాడు. ఫలాన ప్రభాత మన యింట్లో ఉంటోంది. అని తెలుసుకుని పెద్దగా పట్టించుకోలేదు. 'ఓహో' అనుకున్నాడు.

ఇప్పుడీ వ్యవహారం అంతా చూసాక అతనిలో కుతూహలం కలిగింది.

తన కారణంగా ఇంత దుమారం రేగేసరికి ప్రభాతకు నెత్తి బాదుకోవా లన్పించింది. అందరూ తననే నిశితంగా చూస్తున్నారు. కృష్ణ చైతన్య ప్రవర్తనకు తనే కారణం అన్న భావం వారి చూపుల్లో ఉన్నట్లు ఆమె ఫీలయ్యింది. ఆమెకు జయశ్రీ, సుధాకర్, నంద కిశోర్‌లతో అంత సన్నిహితత్వం లేదు. జయశ్రీ కలుపుగోలుగానే ఉంటుంది. కానీ, సుధాకర్, నంద కిశోర్ అసలామెను ఒక వ్యక్తిగా గుర్తించినట్లు కూడా అనిపించలేదు. అందుకే వారు వచ్చిన దగ్గర్నుండీ ఆమె దూర దూరంగా మెలుగుతోంది.

వెళ్ళినవాడు ఒక్క గంటకుగానీ తిరిగిరాలేదు కృష్ణ. పండుగ సందర్భంగా షాపులు చాలవరకూ తెరిచే ఉన్నాయి. కానీ వచ్చిన చిక్కంతా సెలక్షన్ వద్దనే వచ్చింది. అతడు ఆడవాళ్ళ బట్టలు ఎప్పుడూ కొనలేదు. కనీసం ఎవరైనా కొనేటప్పుడు ఆ సమీపంలో కూడ లేడు. జయశ్రీ రాధ ఎప్పుడైనా వారి బట్టలు చూపించి సంబరంగా వాటి ధరలూ అవీ చెప్పినా బుద్ధికెక్కించుకోలేదు.

షాపులోకెళ్ళి చీరెలు కావాలి అనగానే సేల్స్‌మన్ "రండిసార్! కాటనా? పాలియెస్టరా? నైలెక్సా? జార్జెట్టా? పట్టా?" అడిగాడు.

అతనికేమి చెప్పాలో పాలుపోలేదు. ఆ సేల్స్‌మన్ అనే పేర్లేమిటోగాని అవి ఇంత వరకూ వినలేదు. మెడ మీద గోక్కున్నాడు- తల సవరించుకున్నాడు- అటూ యిటూ దిక్కులు చూస్తుంటే అతని దృష్టి షోకేసులో ఉన్న బొమ్మ మీద పడింది. 'అలాంటిది' అన్నాడు 'షిఫాన్' అంటూ చీరెలు తీసాడు సేల్స్‌మన్. లేత నీలం రంగు మీద జరీ పువ్వులతో పెద్ద జరీ బార్డర్ ఉన్న షిఫాన్ చీరె సెలక్ట్ చేసి గబగబా రాబోతుంటే 'సార్ మా చింగ్ బ్లౌజ్ తీస్కోరా?' అని సేల్స్‌మాన్ కేకేసాడు.

వెనక్కొచ్చి అదేదో మీరే చూడండి అని అతను పాక్ చేసిన బ్లౌజ్ తీసుకుని బయటకు వచ్చాడు.

ఆ చీరె, జాకెట్టు ప్రభాత ముందు పెట్టే వరకూ అతని ఉద్రేకం తగ్గలేదు.

'ఊ! తీసుకో' అంటుంటే ప్రభాత నిశ్శబ్దంగా ఉండిపోయింది.

ఆ వాతావరణంలో, ఆ పరిస్థితులలో కృష్ణ చైతన్య వద్ద నుండి కానుక తీసుకోవడం ఆమెకు సుతారమూ ఇష్టం లేదు. ఆ విషయం అతనికి అర్థం కావడం లేదు.

ఆమె యిరకాటాన్ని చూస్తే రాధకు జాలి వేసింది. "ఏదీ,! ప్రభాతా! నీ చీరె చూడనివ్వు" అంటూ కృష్ణ చైతన్య చేతిలో నుండి పాకెట్ తీసుకుంది. ఆ ఖరీదైన చీరె చూడగానే రాధ మతి పోయింది. అంత ఖరీదైనది ఈసారి జయశ్రీ కూడా తీసుకోలేదు. వాళ్ళిద్దరూ ధర్మవరం ప్యూర్ సిల్క్ ప్రింటెడ్ శారీస్ తీసికున్నారు. చిన్నబుచ్చుకున్న మనసుతో పైకి వెళ్ళిపోయిన జయశ్రీని కేక వేసింది. 'అక్కా! కిందికి రా! అన్నయ్య తెచ్చిన చీరె చూడు!' అని.

జయశ్రీకి ఆ మాటలు విన్పించాయో, లేదో గాని దిగి మాత్రం రాలేదు.

కృష్ణ చైతన్య అక్కడి నుండి వెళ్ళడం చూసి "నాకిలాటి చీరె ఒకటి తీసికోమని ఎంత కాలం నుండీ అడుగుతున్నానమ్మా!' అంది రాధ. ప్రభావతమ్మ జవాబిచ్చే లోగానే ప్రభాత దగ్గరకొచ్చి అంది. "ఆ చీరె నువ్వే తీసికో పిన్నీ!" అని. "అఖ్ఖర్లేదు- నాకేమంత ఖర్మ పట్టలేదు" అంటూ ఆ పాకెట్‌ని విసురుగా ప్రభాత చేతిలో పెట్టి వెళ్ళిపోయింది రాధ.

'అమ్మమ్మా! నాకీ చీర వద్దు" అంది మెల్లగా. ఒకవేళ కృష్ణ చైతన్యకు వినిపించి వస్తాడేమోనని.

'అది మీది. దాన్ని గూర్చి యింత రభస దేనికి?" అన్నాడు నంద కిశోర్ మొదటిసారిగా ప్రభాతతో డైరెక్టుగా మాట్లాడుతూ-

ప్రభాత ఆ సంబోధనకు విస్తుపోయింది. అతను 'మీరు' అని తనని మన్నిస్తున్నాడు. తనకన్నా ఒక దశాబ్దం పైగా ముందు పుట్టినవాడు. వరుసకు మేనమామ. అలా మన్నించడంలో అతని ఆంతర్యం ఏమిటి?

"తీసికెళ్ళి దాచుకో" అంది ప్రభావతమ్మ పండుగ ఎప్పటిలా ఆనందంగా జరిగింది. ఆ రోజు అందరూ క్రొత్త దుస్తులు ధరించారు. ప్రభాత మాత్రం రోజూ కట్టుకునే చీరె కట్టుకుంది. సాయంత్రం కట్టుకుంటుందిలే అనుకున్నారు. అయినా ఆమె ఆ చీర బయటకు తీయలేదు. ఎవరూ ఏమీ ప్రశ్నించలేదు. కృష్ణ చైతన్య గమనించీ మిన్నకున్నాడు. అప్పటికే అతడు తన ప్రవర్తనకు సిగ్గు పడుతున్నాడు. ఎప్పటిలా అమ్మతో మెత్తగా మాట్లాడక అలా రాషుగా ఎందుకు ప్రవర్తించాను, పొరపాటు దిద్దుకునే అవకాశం జయకు కలిగించకుండా ఆవేశంగా ఎందుకు వెళ్లాను అని తర్కించుకున్నాడు.

ఆ సంఘటన జరిగాక కృష్ణ చైతన్య, ప్రభాత ముఖా ముఖి కలుసుకోలేదు. ప్రభాత చదువు బంద్ అయింది. కృష్ణ చైతన్య కూడా స్టడీ రూమ్‌లోకి వెళ్ళడంలేదు. అతను నంద కిశోర్ వచ్చిన దగ్గర్నుంచీ సమయమంతా అతనితో గడుపుతున్నాడు.

దీపావళి నవ్వుతూ వీడ్కోలు తీసుకుంది. తర్వాత జయశ్రీ కుటుంబం వీడ్కోలు తీసికుంది. మరో రెండు రోజులుండి నంద కిశోర్ వెళ్ళిపోయాడు. వెళ్ళబోయే ముందు స్టేషన్ వరకూ సాగనంపడానికి వచ్చిన అన్నయ్యతో యిలా అన్నాడు.

"ఆ అమ్మాయి చాలా చిన్న పిల్ల.

కృష్ణ చైతన్య దిక్కులు చూడసాగాడు.

"అన్నయ్యా!'

"ఏమిట్రా?"

"ఒక్క విషయం చెప్పాలని యెప్పటినుండో నా ప్రయత్నం."



చెప్పెయ్యి ఎవరి విషయం?

'నీ విషయం నేనేమి చెప్తాను?'

"ఎవరామ్మాయి?"

"పరిమళ కన్నడీస్."

" "

"నాకు బెంగుళూరు వెళ్ళినప్పటినుండీ పరిచయం "

"డిసైడ్ చేసికుని యెంత కాలమయ్యింది?"

"మూడు సంవత్సరాలు వాళ్ళ వాళ్ళు తొందర పెడుత్తున్నారు."

"నాచురాల్లీ అయినా నువ్విప్పుడా చెప్పడం?"

"ఎలా చెప్పను? చెప్పే అవకాశాన్ని నువ్విప్పుడే కలిగించావు "

"సారీరా నందా!"

"దట్సాల్ రైట్ "

"జాబ్ చేస్తోందా?"

"టీచర్‌గా "

"నాన్నగారితో మాట్లాడనా?"

"ముందు నీవిషయం కానివ్వు "

"నాక్కొంచెం టైం పడుతుందిరా "

"ఎందుకు?"

"వాతావరణం తేలిక పర్చాలి అందర్నీ సన్నద్ధం చేయాలి "

"ఆల్ రైట్ నేను నిరీక్షిస్తాను "

"అది నీ యిష్టం "

"నా విషయం బాగా సివియర్ ఔతుందేమో?"

"అలా అని చెప్పలేము. ఒక వేళ వాళ్ళు వున్నత కుటుంబానికి చెందిన వాళ్ళైతే పెద్దగా సమస్య వుండదు "

"ఆయన స్టేట్ గవర్నమెంట్‌లో పెద్ద ఆఫీసర్ పైగా కలిగిన కుటుంబం "

"దెన్. సమస్య లేదు విష్ యూ ఆల్ ది బెస్ట్."

"థాంక్యూ "

"వెళ్ళగానే ."

"ఉత్తరం వ్రాస్తాను ట్రెయిన్ కదలబోతోంది నువ్వు ముందు దిగేసెయ్యి "

అతడు దిగిన ట్రెయిన్ ప్రియమైన తమ్ముడ్ని కనుమరుగు చేస్తూ కదలిపోయింది. నంద కిషోర్‌ను పంపి యింటికి వెళ్లాలంటే మనసు భారంగా వుంది. అయినా ఆ రాత్రి తన స్టడీ రూం తప్పించి వేరే వ్యాపకాలు యేముంటాయి?ఇంట్లో అడుగు పెట్టిన కృష్ణ చైతన్య మార్పును వెంటనే గ్రహించాడు. లైబ్రరీ గదిలోని ప్రభాత మంచం హాల్లోకి మార్చబడింది నిద్ర పోతున్న రాము కాలింగ్‌బెల్ చేసిన శబ్దానికి లేచి వచ్చి తలుపు తీసి వెంటనే వెళ్ళిపోయాడు. ఎప్పుడూ యెన్ని గంటలకైనా యెదురొచ్చే తల్లి కనుపించలేదు. అతడు లోలోన నవ్వుకున్నాడు స్టడీ రూంలోకి వెళ్ళను మనస్కరించలేదు విశ్రాంతిని కోరుకున్నాడు తన గదిలోనికి వెళ్ళబోతూ నిశ్చింతగా, పసి పాపలా నిద్దురపోతున్న ప్రభాతను చూచి "అదృష్టవంతురాలు" అనుకున్నాడు

*   *   *   *   *

ఆ మరునాడు ప్రొద్దున్నే కాఫీ త్రాగుతూనే బయటకు వెళ్ళిపోయాడు కృష్ణచైతన్య. మధ్యాహ్నం వచ్చి తన కోసం కాచుకుని వున్న తల్లితో కలసి భోజనానికి కూర్చున్నాడు ఆమె అడిగిన ఒకటి రెండు ప్రశ్నలకు పొడిగా జవాబులిచ్చి అతి త్వరగా భోజనం ముగించి లేచాడు కృష్ణచైతన్య ఆ తరువాత నాలుగైదురోజులు కూడా అతని కార్యక్రమం, ప్రవర్తన యిలాగే వున్నాయి. సాయంత్రం రావడమే ఆలస్యంగా వచ్చి వెంటనే యెటో వెళ్ళి తిరిగి రాత్రికే అతని రాక అందువలన ప్రభాత పాఠాలు కూడా సాగడం లేదు అతని నూతన విధానాన్ని గూర్చి బాధపడిన వ్యక్తులు యిద్దరు ఆ యింట్లో- ప్రభావతమ్మ, ప్రభాత

"వాడు అదోలా వుంటున్నాడండీ" అంటూ సవిస్తరంగా చెప్పింది

ఆయన బదులుగా నవ్వారు

"వాడికి కోపమే వచ్చిందో బాధే కల్గిందో తెలియడంలేదు నాకంతా అయోమయంగా వుంది" దిగులుగా అంది

అసలు కృష్ణచైతన్య అంత మూడీ మనిషి కాదు ఎప్పుడైనా కోపం వచ్చినా ప్రదర్శిస్తాడు త్వరగానే మర్చిపోతాడు. అలాంటి వాడు యిలా ప్రవర్తిస్తున్నాడంటే యే తల్లి మనసు వ్యథ చెందదు

"నీ కొడుకు చాలా తెలివైనవాడోయ్" అన్నారు రామస్వామిగారు

ఆమెకు అర్ధం కాలేదు

"వాడికి నీ మనసు నొప్పించను యిష్టం లేక మెల్లగా నిన్ను తన మార్గం లోకి రప్పించుకుంటున్నాడు "

"మీకెంతసేపూ వాడ్ని ఆడిపోసుకోవడమే వాడు గట్టిగా ఔనంటే కాదనేవారు యెవరు?"

"వాడికి అలా గట్టిగా అనడమే ఇష్టంగా లేదు తన మనసులోని మాట నీ నోటి వెంట చెప్పించాలని...."

"ఛ మీరూరుకోండి "

"ముందు ముందు అంతా నీకే అర్ధమౌతుంది నేను చెప్పింది వెంటనే యెప్పుడు అంగీకరించావు?" అన్నారాయన ఆ టాపిక్‌ను అంతటితో ముగింపుకు తెస్తూ.

మరో మూడు రోజులు అదే మాదిరి గడవడంతో ప్రభాతకు యేడుపొచ్చింది. అమ్మమ్మ వెంట వచ్చాక బ్రతుకు దుర్భరం కావడం యిదే ప్రథమం పెద్ద మామయ్య అంటూ వొక వ్యక్తి వున్నాడనే తలంపైనే లేకుండా అమ్మమ్మతో ఆ యింట అడుగు పెట్టింది ప్రభాత. అప్పుడామెకు భవిష్యత్తు అంధకారం అయితే యిప్పటి పరిస్థితి వేరు. ఆ యింట ఆమె తాను వూహించని, ఆశించని

ఆప్యాయతనూ, ఆదరణనూ అందుకుంది. పల్లెనుండీ వచ్చిన ఆ అనాథ, అనాగరిక యువతి ఆ మహా పట్నంలోని ఒకానొక నాగరికమైన వున్నత కుటుంబంలో సభ్యత్వం పొంది క్రమంగా వారి అలవాట్లను సంతరించుకుంది. మామయ్య చదువు పేరిట కలిగించిన ప్రోత్సాహంలో అతని మీద, జీవితం మీద ఆశలు పెంచుకుంది. జీవిత ధ్యేయాన్ని, దృక్పథాన్ని మార్చుకుంది.

ఆ రోజు ఆదివారం కావడంతో కృష్ణ చైతన్య యింటి వద్దనే వున్నాడు. ఇంటి వద్దనే చాలా రోజుల తరువాత తీరిగ్గా కూర్చున్న కొడుకుతో అనేక వ్యవహారాలు చర్చించ ప్రయత్నించి విఫలమైంది ప్రభావతమ్మ.

సాయంత్రం కృష్ణచైతన్య డాబా మీదనున్న మొక్కల పర్యవేక్షణలో పడ్డాడు. మధ్యలో "రాము" అంటూ కేకవేశాడు

రాము యింట్లో లేడు.

ప్రభాత గబ గబా పైకి వచ్చి "రాముా బజారు వెళ్లాడు మామయ్యా." అంది

రోజా కొమ్మను కత్తిరించడంలో నిమగ్నమై వున్న కృష్ణ చైతన్య "నువ్విలా వచ్చి యీ కొమ్మను పట్టుకో" అన్నాడు.

"నేనా మామయ్యా?" అంది సంభ్రమంగా.

"అవును నువ్వే మొద్దూ."

ఇన్ని రోజులుగా పట్టిన మబ్బులు వీడిపోయాయి.

"చదువుకొంటున్నావా?" తన పని చేసికుంటూనే అడిగాడు.

ఏమిటో తెలియని విధంగా తల వూపింది. ఏదో చెప్పాలని ప్రయత్నించి విఫలమైనప్పటికీ తడసిన కన్నులు అతనికి యెన్నో భావాలను తెలియచెప్పాయి. అతడు ఆమెలో కలిగిన సంచలనాన్ని గమనిస్తున్నాడు, అయినా గమనించనట్లు వుండిపోతున్నాడు.

సమయం కోసం నిరీక్షించగల వోపిక, అంత వరకూ ఆమెతో హద్దుల్లో వుండగల మనో నిగ్రహం అతనికున్నాయి.

ఆ విషయం ఆమెకు తెలియదు. మామయ్య కొన్నిసార్లు చనువుగానూ, మరికొన్ని సమయాల్లో ముభావంగానూ యెందుకుంటాడా అని యోచిస్తుంది.

"ఇప్పుడు చెప్తాను కానీ వెళ్ళి బుక్స్ తెచ్చుకో."

"ఇప్పుడా?"

"అవును."

ఆశ్చర్యంగా, అనుమానంగా చూస్తున్న ప్రభాతను చూచి నవ్వుతూ "నా పని నేను చేసికుంటూనే నీకు లెసన్ ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను" అన్నాడు.

ఆ రోజు నుండి ప్రభాత పాఠాలు చురుగ్గా సాగుతున్నాయి! ఆమె కూడా యెంతో శ్రద్ధగా చదువుతోంది. "మామయ్య చదువుకున్న వారిని గౌరవిస్తాడు. తను కూడా బాగా చదువుకుని అతని మెప్పు పొందాలి. అతనుచెప్పిన 'అర్హత'ను సంపాదించుకుని అతని ప్రక్కన స్థానాన్ని పొందాలి" అని నిశ్చయించుకున్న ప్రభాత భవిష్యత్తులోకి ఆశగా చూస్తోంది.

* * * * *

రాధ, కృష్ణచైతన్యను సినిమాకు తీసికు వెళ్ళమని పోరు పెడ్తోంది నాలుగు రోజుల నుండి. తాను చూడాలనుకుంటున్న సినిమా ఆ రోజే ఆఖరు రోజట. ప్రాణం తీసేస్తోంది.


"సరే, రెడీ అవ్వండి" అన్నాడు కృష్ణచైతన్య.

"ఎవరెవరేమిటి?" అంది పెంకెగా.

ఆమె ముఖంలోకి చికాకునూ, కంఠంలోని హేళననూ గుర్తించనట్లు అతి మామూలుగా "నువ్వూ, ప్రభాత" అన్నాడు.

"ఆమెతో నేను రాను" అంది మొండిగా.

మరీ యింత నిస్సంకోచంగా చెప్తుందని వూహించని కృష్ణ చైతన్య తెల్లబోయాడు. వెంటనే సర్దుకుని "రాధా! మరీ చిన్నపిల్లలా ప్రవర్తించకు. ఆ అమ్మాయితో నీకేమిటి వంతు. ప్రభాత నా అన్నవారు లేని వ్యక్తి. ఈ ప్రపంచంలో ఆమెను కోరుకునేవారు, ఆమె కోసం అతి చిన్న త్యాగం చేయగలిగిన వారు కానీ లేరు. మన దయా దాక్షిణ్యాల మీద యిక్కడ వుంటోంది. అలాటివారి పట్ల దయార్ద్రతతో మెలగాలి. ఆమెను రమ్మనకపోతే రాదు. ఆమె వచ్చినందు



వల్ల మనకు కష్టం కలుగదు" అన్నాడు.

కృష్ణచైతన్య యిచ్చిన వుపన్యాసాన్ని ఆసాంతం వోపిగ్గా విన్నది రాధ. అయినా ఆమెలో యేమాత్రం మార్పు లేకపోవడం గ్రహించిన కృష్ణచైతన్య" అయినా ఆ అమ్మాయికీ నీకూ పోలికేమిటి? వంతు యెందుకూ?" అన్నాడు చిరాగ్గా.

"అవునవును వంతెందుకు, ఆమెకేమో పండక్కి యేడొందల ఖరీదైన షిఫాన్ చీరె, మాకేమో నాలుగొందల్లో సాదా సిల్కు చీరె." అంది రోషంగా

ఆమె రోషకారణానికి విస్తుబోయాడతడు.

"ఇంత సిల్లీ కారణం ఆమె మనసులో పెట్టుకుందా? ఆమెకెందుకీ చదువు?" అనుకున్నాడు.

పైకి మాత్రం నవ్వుతూ "ఒ.కె నీకు ఉగాది పండక్కి వెయ్యి రూపాయల చీరె కొనిస్తాను సరేనా?" అన్నాడు.

"....."

"పోనీ... ఫస్టు రాగానే

"ఊహుఁ!"

"మరి యింకెప్పుడంటావు?"

"నాకు యీ రోజే కావాలి?"

"ఈ రోజా? అంటే యిప్పుడా?"

"నిజానికి నువ్వు నా చేత అడిగించుకోవాలా? మొన్నేగా సంక్రాంతి వచ్చి పోయింది అప్పుడు కొనివ్వాల్సింది."

ఎదురు చూడని మరో నిష్ఠూరాఘాతాన్ని భరించలేక "నా పర్సులో యిప్పుడు వెయ్యి రూపాయలున్నాయనే అనుకుంటున్నావా?" అన్నాడు.

"మనం యెప్పుడూ వెళ్లే షాప్‌లో చెక్ తీసికుంటారు." గుర్తు చేసింది.

ఆమె మంకుతనం చిరాకు కలిగించినా అణచుకున్నాడు. మరేం మాట్లాడినా ఆమె మనసులో స్థానం చేసికున్న దురభిప్రాయాలు పెరిగిపోతాయి. వాటినిప్పుడు పూర్తిగా పెకిలించాల్సిన బాధ్యత అతనిపైన వుంది. అందువలన ఆమె యిష్ట ప్రకారమే కానివ్వాలనుకున్నాడు.

"అలాగేలే. త్వరగా రండి." అన్నాడు.

అప్పటి వరకూ శిల్పంలా వున్న రాధను చైతన్యం ఆవహించి చెంగున తల్లి వద్దకు వెళ్ళి విషయం చెప్పింది. కృష్ణచైతన్య చీరె కొనిస్తాననగానే అంత వరకు వున్న వుక్రోషం ఆవిరైపోగా ప్రభాతతో" త్వరగా రెడీ కావాలి. అన్నయ్య మనల్ని సినిమాకు తీసికు వెళ్తున్నాడు." అంది.

ఇన్నాళ్ళకు రాధ తనతో మనసారా మాట్లాడుతుంటే సంతోషంతో చేతిలో వున్న పనిని త్వరగా ముగించుకుని "వెళ్ళనా అమ్మమ్మా?" అంది.


(ఇంకా వుంది)

వైద్యశాస్త్ర ఉరవడిలో...
సరిక్రొత్త సవ్వడులు!

విజ్ఞానశాస్త్రం వికాసం చెందేకొద్దీ మానవ జీవితంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. మవులిక విలువలను కూడ మార్చివేసే అద్భుతాలు జరుగుతున్నాయి. బయో ఇంజనీరింగ్ ఈ మార్పులకి మూలమని చెప్పడానికి సందేహపడనక్కరలేదు. వైద్య శాస్త్ర ఉరవడిలో వినవస్తున్న సరిక్రొత్త సవ్వడులు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, ఆందోళనని కలిగించి సంచలనాన్ని సృష్టిస్తున్నాయి. వీటి పర్యవసానం ఎలా ఉంటుందో ఊహకి అందడం లేదు.

మొన్నటికి మొన్న పసిపాపకి తోకలేని కోతి గుండెను పెట్టి మూడు వారాలు బ్రతికించి విశ్వ వ్యాప్తంగా ఉత్కంఠను సృష్టించిన అమెరికన్ వైద్యులే నేడు కృత్రిమ హృదయాన్ని మనిషికి అమర్చి బ్రతికించడమనే అసాధ్యాన్ని వాస్తవంచేసి చూపెడుతున్నారు! మనిషి గుండెను-మరో మనిషి గుండెతో నో, జంతువు గుండెతో నో-బదిలీ చేయడం కష్టసాధ్యంతో కూడుకొన్న విషయమే కాని విచిత్రం మాత్రం కాదు. కాని అల్యూమినియమ్

కృత్రిమగుండె పనిచేసేవిధం





కృత్రిమ హృదయం నమూనాని తయారు చేసిన రాబర్ట్ జార్విక్!

లోహంతోను, పాలీ యూరెథిన్ అనబడే రసాయనిక పదార్థంతోను చేసిన కృత్రిమ హృదయాన్ని మనిషికి అమర్చి బ్రతికించడం మాత్రం అద్భుతమనే చెప్పాలి!

1967 నుంచి గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. క్రిస్టియన్ బెర్నార్డ్ (62) తొలిసారిగా ఈ ప్రక్రియ నెరిపిన ఖ్యాతిని గడించుకొన్నారు. 21 సంవత్సరాల యువతిని మూడవ సారిగా పెళ్లాడ-బోతున్న డాక్టర్ బెర్నార్డ్ జంతువు గుండెను ఉపయోగించడంకన్నా కృత్రిమ గుండెను వాడడమే శ్రేయస్కరమని చెబుతున్నారు. 1980 లో పరాయి పదార్థం దేహంలోకి ప్రవేశిస్తే, ఆ దేహం చూపే వైముఖ్యాన్ని బాగా తగ్గించే సైక్లోస్పోరిన్ అనే మందుని బూజు మొక్కల నుంచి తయారు చేయడంతో, గుండె మార్పిడి శస్త్ర చికిత్సలు మంచినీళ్లు త్రాగడంలా అయిపోయాయి.!

కొంతకాలం క్రిందట డాక్టర్ బార్నీ క్లార్క్ అనే వైద్యునికి కృత్రిమ గుండెను అమర్చడం జరిగింది. అయితే అతడు అతి కష్టంమీద 112 రోజులు మాత్రమే బ్రతక గలిగాడు. ఆపరేషన్‌కు పట్టిన టయిమ్ కూడ ఎక్కువే! పైగా రోగికి నిరోధక శక్తి పడిపోవడం పెద్ద అవరోధమయ్యింది కూడా! ఈ శస్త్ర చికిత్సలోని కష్ట సుఖాలను బాగా బేరీజువేసి రెండవ ప్రయత్నాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగింది.


నేడు కృత్రిమ హృదయంతో ప్రపంచంలో బ్రతికిఉన్న ఏకైక వ్యక్తిగా ఉన్న విలియమ్స్ ష్రోడర్ (52) కు కొన్నాళ్ల క్రితం అమెరికాలోని లూయిస్‌విల్లికి చెందిన హుమానా ఆసుపత్రిలో గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది.

కేవలం 3న్నర గంటలపాటు జరిగిన ఈ శస్త్ర చికిత్సకు సారథ్యం వహించిన డాక్టర్ విలియమ్ డేవిస్ (40) ఎంతో నైపుణ్యంతో జార్విక్–7 అని పిలువబడే కృత్రిమ హృదయాన్ని ష్రోడర్‌కు సునాయాసంగా అమర్చ గలిగాడు. 36 గంటల తరువాత ష్రోడర్ లేచి కూర్చుని ఉల్లాసంగా కబుర్లు చెప్పడమే కాదు, బీరు కూడ పుచ్చుకొని అందరినీ చకితులను చేసాడు! ఈ కృత్రిమ గుండె ప్రస్తుతానికి నిమిషానికి 70 సార్లు కొట్టుకుంటోందట! అయితే ష్రోడర్ వయసు మళ్ళినవాడు, పైగా మధుమేహ రోగి. ఈ గుండె ఎంత కాలం పని చేస్తుందో వేచిచూడాలి!

అంతా బాగానే ఉంది కృత్రిమ గుండె మార్పిడి ఇంత సులభ మవుతుందని, మనిషి మరణాన్ని ఇంత తేలికగా దూరంగా ఉంచుతాడని ఎవరూ అనుకొని ఉండరు. ఇదెంతగానో సంతోషాన్ని కలిగించే అంశమే కాని ఈ శస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చుని ఊహించుకుంటే మాత్రం ఆ సంతోషం కాస్తా మటు మాయమవుతుంది .

గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు ఒక లక్ష డాలర్‌లకు పైగా ఖర్చవుతుంది అదే లివర్ మార్పిడికి అయితే లక్షా ముప్పై అయిదు డాలర్‌ల పైచిలుకు అవుతుంది మూత్రపిండం మార్పిడికిగాని, క్లోమ గ్రంథి మార్పిడికి కాని 30 నుంచి 35 వేల డాలర్‌లు ఖర్చవుతుందని తెలుస్తోంది. 1983 నుంచి ఇంతవరకు గుండె మార్పిడికి సంబంధించిన శస్త్ర చికిత్సలను చేయించు-కొన్న వారు రెండు వందలకు మించలేదు. కృత్రిమ గుండె విషయమైతే సరేసరి! బాగా డబ్బు ఉన్న వాళ్ళ కోసమే ఈ చికిత్సలా అని సందేహం కూడ వస్తుంది. అయితే ఈ చికిత్సలు నిర్వహించడానికి ఉపయోగించే యంత్రాలు బాగా విలువ చేసేవి. పైగా కృత్రిమ గుండె తయారీ–ఇంతవరకు స్పష్టంగా రూపకల్పన చేసుకోలేదు కదా!

కృత్రిమ గుండెను రూపొందించే పద్ధతి, అమర్చే విధానంలో, విప్ల-వాత్మకమైన మార్పులు రావాలి. ఆర్థికంగా ఈ చికిత్స విలువను సామాన్యునికి




కృత్రిమ గుండెను అమర్చిన 36 గంటలకే లేచి కూర్చుని ఉల్లాసంగా బీరు సేవిస్తున్న విలియమ్స్ ష్రోడర్!

చేరువగా ఉండేలా చూడాలి. అప్పుడే శాస్త్రజ్ఞుల కృషి తాలూకూ ఫలితాలు లక్ష్యాన్ని చేరుతాయి. అమెరికన్‌ల జీవన సరళిలో ఈ చికిత్సలకయ్యే వ్యయం ఏమంత ఎక్కువైనది కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. గుండె మార్పిడి శస్త్ర చికిత్స అమెరికాకు పరిమితంకాదు. ప్రపంచ మొత్తం జనావళికి ప్రాణం పోసె కల్పతరువు అది! పేద ప్రజానీకం అభ్యున్నతే విశ్వాభ్యుదయానికి దారి తీస్తుందన్న సంగతిని ఎవరైనా గుర్తు పెట్టుకోక తప్పదు.

కృషితో నాస్తి దుర్భిక్షమ్!

–డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు



చిల్లర దేవుళ్ళూ..... చిల్లర రాళ్ళూ.....!

—పాలగిరి వేణు

మల్హోత్రా అప్పారావు యింట్లో రాత్రి భోజనం... భారీగా వుంది... ఆ భారీతనాన్ని భరించే శక్తి నా చిరుపొట్టకు సాధ్యమయ్యేలా లేదు... అయినా ఓపికున్నంతవరకు మెలమెల్లగా లాగించినా, అప్పారావు దంపతులు మాత్రం "పూర్ యూటర్" అని అననే అనేశారు... ధన్యుణ్ణి.... అంతలోనే వదిలేశారు.... లేకపోతే నా ప్రయాణం వాయిదా వేసుకోవాల్సి వచ్చేది.... 'బస్టాండు'కు తోడువస్తానన్నాడు అప్పారావు . అప్పటికే పది దాటింది. . తిరిగి వచ్చేందుకు ఆటో ఛార్జీలు దండుగ.... అందులో చలిగాలిగా వుంది... వద్దన్నాను.... అప్పారావు చాలా సంతోషించాడు... -తోడువస్తానన్నది మొహమాట మవుతే- నూ 'బ్లూ మూన్' హొటల్ వెలవెలపోతోంది.... ఒకప్పటి దర్జా, హంగు పూర్తిగా మాసిపోయాయి .. 'కాంపౌండు వాల్' పూర్తిగా పడదోయటంతో మరీ బోసిగా వుంది.... ఆ ప్రక్కనే అప్పారావు యిల్లు.... వీధి రాజమార్గమ్మైనా అంత సులువుగా ఆటోలు దొరకవు... దొరికినా ఏ ప్రాంతానికైనా సరే 'ఎక్ట్రా' ఛార్జీ పుచ్చుకోందే కదలరు.... మరి ఆటో వారికి కూడ కొన్ని నియమ నిబంధనలు దానిని మించి కొన్ని ఆశయాలు కూడ వుండడం సహజమే కదా?....

"నాన్నగారూ!" అంటూ కేకేస్తూన్నాడు అప్పారావు జ్యేష్ఠుడు శీను.... మెయిన్‌గేటు దగ్గర ఆటో కోసం కాపలా కాస్తూ. . 'ఆటో'ను పట్టి లోనికి తీసుకొచ్చాడు.... నా సామాన్లు చూశాక మీటరుమీద ఓ మూడు రూపాయలిమ్మన్నాడు ఆటో వాలా.... నేను 'ఒకటి' అన్నాను.... అప్పారావు "పోనీ ఓ రెండు యిచ్చేద్దూ" అంటూ సామాన్లు ఆటోలోకి పెట్టేశాడు . 'ఆటో వాలా' నామీద కనికరించినట్లుంది... . మౌనంగా ఆటో 'స్టార్ట్' చేశాడు. . అప్పారావు, అతడి కుటుంబ సభ్యుల దగ్గర శెలవు పుచ్చుకుని ఆటోలో కూర్చున్నాను.... నా సామానంతా ఓ బ్రీఫ్‌కేసు, జర్నీ బ్యాగ్ యింకా పిల్లలకోసం కొన్న బూట్లు పెట్టె ఒకటీను.... అంతే....? ఛార్జీ విలువ పెంచేసింది సామాను ఆటో కదిలింది.... చలిగాలి రివ్వున వీస్తోంది.. కడుపు బాగా బరువుగాను, కొంత యిబ్బందిగాను వుంది . రాజ్‌భవన్ రోడ్డు సాఫీగా వుండడంవల్ల ఆటో మంచి వేగంగా వెళుతోంది .. 'ఖైరతాబాద్ చౌరస్తా'లో ఆటో ఆపమన్నాను. బడ్డీ కొట్టుకెళ్ళి ఓ కిళ్ళీ కట్టించి, వేసుకుని సిగరెట్ వెలిగించాను మొమాటంగా ఆటోవాలాకు ఓ కిళ్ళీ, సిగరెట్టు తీసుకొమ్మని చెప్పాను ... ఏక్ జర్దా కాశ్మీర్ ఖిమాం శివాజీ జర్దా జరాజ్యాదా ఔర్. ." అంటూ చండకం పూర్తిచేసి, రెడ్ విల్స్ సిగరెట్ తీసి వెలిగించి, గుప్పున పొగ వదిలాడు .నా మొహమాటం విలువ బాగానే వుంది.... నేను తాగేది చార్మినార్ సిగరెట్టు....వేసుకునేది సాదాకిళ్ళీ కొట్టు కుర్రాడికి రెండు రూపాయల నోటు అందించాను...

"ఔర్ ఏక్ ఆఠాణా దేవ్ సాబ్" అంటూ చేయి చాపాడు. .. దిమ్మ దిరిగింది తప్పదు అనుకుంటూ రూపాయి నోటు యిచ్చాను . . తిరిగి యీయవలసిన అర్ధ రూపాయికిగాను రెండు పావలా వక్కపొడి పొట్లాలు నా చేతిలో పెట్టి, నాకు మాట్లాడే అవకాశం యీయకుండా, వేరే బేరం చూసుకో సాగాడు. ఆ కుర్రాడు బాగానే వుంది ?

"చలింగే సాబ్! బహుత్ ఔర్ హోగయ్!...." అంటూ తుపుక్కున బయటకు వుమ్ముతూ ఆటో స్టార్ట్ చేశాడు ఆటో వాలా.... బుగ్గన కిళ్ళీ . పెదాల మధ్య సిగరెట్ మంచి రాజరీవిలో వెలిగి పోతున్నాడు.... అవును సొమ్మొకడిది.... సోకు ఒకడిదీను.... అవును .. అతణ్ణి అనుకుని ఏం లాభం .? నాకు కిళ్ళీ, సిగరెట్ కావాలని అతడు అడగలేదుగా.... మనమే ఏదో దర్జాకు పోయాం! యిప్పించాం.. పోనీద్దూ!. .

ఆ కొట్టు కుర్రాడు చిల్లర యీయకుండా వక్కపొడి పొట్లాలు అంటగట్టాడు.... మంచి తెలివైన వాడుగా వున్నట్లున్నాడు. ..

సిగరెట్‌వల్ల కొంత రిలీఫ్‌గా వుంది.... ఆటో మంచి 'స్పీడు'గా వెళ్తోంది.. ' మొహంజా మార్కెట్ వైపు వెళ్ళమన్నాను ఆటో వాలాతో.... ఇంకో ఐదు నిముషాల్లో ఆటో 'మార్కెట్' దగ్గర ఆగింది. .

"జల్దీ కరిదియేనా సాబ్! గాడి హమారా మాలిక్‌కు దేనే కొహై...." అంటూ ఆటోవాలా హెచ్చరించాడు. ..

రక రకాల మామిడి పళ్ళు. లైట్ల వెలుగులో ప్రతి పండూ బంగారు రంగులో అద్ది తీసినట్లు మెరుస్తూ వున్నాయి....

ఆయియేనా సాబ్ ఫస్ట్ క్లాస్ మాల్"

ఎలా అని అడిగాను బంగినపల్లి మామిడి పళ్ళ వైపు చూపిస్తూ..

"కెజి పాంచ్ రుపయ్యే..... ఫస్ట్ క్లాస్ మాల్...."

నాలుగు చేసుకోమని బేరం పెట్టాను.... ఒక్క పైసా తగ్గనన్నాడు ఇంకో రెండు నిముషాలు బేరం సాగించాక కెజీకి పావలా తగ్గించాడు. . ఇంతలో 'ఆటో వాడు' భొయ్యి బొయ్యిన 'హారన్' వాయిస్తున్నాడు! ." హోగేయా! అభీ'ఆరమ్" అంటూ ఆటో వైపు తిరిగి చెప్పేలోగా ఓ ఐదు కెజీలు తూకం వెయడం, పేపర్ బ్యాగ్‌లో వేసి, దారం చుట్టేయడం, ఆ బ్యాగ్‌ను నా చేతుల్లో వుంచేయడం ఒక్క క్షణంలో జరిగిపోయాయి . తూకంలో ఏదైనా మోసం జరిగిందేమో? మళ్ళీ తూకం వేయమంటే ఏం బావుంటుంది? అసభ్యంగా వుండదూ?.... పాతిక రూపాయల్ని పర్సులోంచి తీసి యిచ్చాను. ." చిల్లర్ నైయేనా సాబ్" అంటూ తన గల్లా పెట్టెలో చిల్లరకోసం వెతికాడు ప్రక్క దుకాణంలో అడగమన్నాను.. .వాళ్ళ దగ్గరకూడ వుండదని వున్నా వాళ్ళెవ్వరని నాకు చెప్తూ, నాకు యీయవలసిన రూపాయి పావలాకుగాను, ఏదో బిచ్చం వేస్తున్నట్లు ఓ చిన్న గిలకబారిన పండును నాచేతుల్లో పెట్టాడు... ఇంతలో పేరు బ్యాగు చిరిగి, రెండు మామిడి పళ్ళూ కిందపడ్డాయి.... "అరేరే! క్యాహోగయా సాబ్! అరే అలీమియా హో సాబ్‌కు జరా అచ్చాబుట్టీలా తేరే" అంటూ కొట్లో పంజేస్తున్న కుర్రాడిని బుట్టకోసం పంపాడు.... ఆటో వాలా గొడవ పెట్టేస్తున్నాడు. . అలీమియా వచ్చాడు పళ్ళన్నీ బుట్టలోనికి సర్దాడు.... చాలా సంతోషించాను . . "షుక్రియా" అంటూ ఉర్దూలో చెప్పాను.... బుట్ట తీసుకుని బయల్దేరేలోగా అలీమియా 'తీన్ రూపాయ్ దేవ్ సాబ్" అని అన్నాడు . ఎందుకన్నాను.. ? బుట్ట ఖరీదు మూడు రూపాయలన్నాడు మరోసారి తల తిరిగినట్లయింది.... కొట్టతనే ఏదో 'ఫ్రీ'గా బుట్ట యిచ్చాడనుకున్నానేగాని యిలా బుట్టకు కూడ డబ్బు తీసుకుంటాడను కోలేదు.... బుట్ట చూద్దామంటే మరీ పాడుబడి, యిరిగి వుంది .. తప్పలేదు.... ఇంకో ఐదిచ్చాను.... రెండు ఒక్క రూపాయల నోట్లు చేతిలో పెట్టాడు ఆ కొట్టతను ... బుట్ట మోసుకుని వచ్చి ఆటోలో కూచున్నాను.... డ్రైవర్ యింకో డ్రైవర్‌తో బాతాఖానీ కొడుతున్నాడు.... ఆటో ప్రక్కనే బుట్టలు అమ్ముతున్నారు.... బుట్ట ఖరీదెంత అని అడిగాను ఆటోలో కూచునే.... రేండు రూపాయలన్నాడు బుట్టలమ్మే మనిషి.... ఎంత మోసం చేశాడు ఆ పళ్ళ బుట్టతను.... కేజీకి పావలా తగ్గించినట్లే తగ్గించి, లాభమంతా బుట్టలో సంపా-

దించేశాడు.... మరి పళ్ళు తూకంలో....? చూస్తే బావుండేది?.... డ్రైవర్ వచ్చేశాడు.... బండి కదిలింది.... నేను మార్కెట్‌లో చాలా ఆలస్యం చేశానని కొంత విసుక్కున్నాడు.... బస్టాండు చేరాను....మీటరు పదకొండు ముప్పావలా చూపిస్తోంది....మీటరు ఎనిమిది రూపాయలకన్నా ఎక్కువకాదు.... అప్పారావు ఇంటి దగ్గర ఆటో ఎక్కినప్పుడే మీటర్ చూసింటే బావుండేది.... అంటే అప్పటికే ఎక్కడనుంచో 'మీటరు' వేసుకొనే వచ్చినట్లుంది....మీటర్ ఎక్కువ చూపిస్తోందని అడిగాను.... వెయిటింగ్ ఛార్జీలతో సరిపోయిందన్నాడు.... ఆటో చుట్టూ బిచ్చగత్తెలు... చేతుల్లో పసిబిడ్డలు... ప్రతి ప్రయాణికుడి మీద దండయాత్ర చేస్తున్నారు.... వీళ్ళని కంట్రోలు చేసేందుకు పోలీసులు వుంటే బావుండేది... ఆటోలోంచి సామాన్లు బయటకు తీస్తుంటే, యీ బిచ్చగత్తెలు కాళ్ళకు అడ్డం పడుతూ నానా యాతన పెట్టేస్తున్నారు....ఆటో డ్రైవరే వాళ్ళను గదిమాడు.... వాళ్ళు తిట్టుకుంటూ, ఆగిన మరో ఆటో వైపు పోయారు....

చిల్లర యీయమంటూ మూడు ఐదులు ఆటో డ్రైవర్ చేతిలో వుంచాను. "అబ్ క్యా దేనే కోఫై సాబ్.... బరాబర్ హో గయా...."

నాకు వళ్ళు మండిపోయింది....మీటర్ ఛార్జీ పదకొండు ముప్పావలా, ఎగస్ట్రా రేండు వెరసి పదమూడు ముప్పావలా.... నేనిచ్చింది పదహేను... అంటే నాకు యింకా రూపాయి పావలా రావాలని విశదీకరించాను.... నేను ఖైరతాబాద్‌లోను, మొహంజా మార్కెట్‌లోను చాలా ఆలస్యం చేశానని, ఆలస్యం చేయకుండా వుంటే యీపాటికి యింకో సవారి దొరికేదని, లగేజీ కూడ ఎక్కువని తనూ కారణాలు చెప్పాడు.... నాకు విసుగేస్తోంది.... చిరాకేస్తోంది....ఎవరో వచ్చి ఆటోను మాట్లాడుకుంటున్నారు.... నా ముందే ఆటో వెళ్ళిపోయింది.... డ్రైవర్ మాత్రం మీటరును అలావుంచే తీసుకెళ్ళిపోయాడు. పాపం ఆ ప్రయాణీకుల నెత్తిమీద ఎంతభారం పడుతుందో మరి.... వారిమీద అనవసరంగా జాలిపడిపోయాను....

"అరేయ్! పంతులుగారి దగ్గర సామాన్లు అందుకోరా!"

నేను వెనుకకు తిరిగి చూసేలోగా ఒకడు నా సామాన్లన్నీ పట్టేసి గబగబ ముందుకు నడిచాడు....

"బాబ్బాబూ! ఆగు...." అతడు ఆగలేదు....నేనే ముందుకు వెళ్ళి అతడి కాళ్ళకు అడ్డంపడ్డాను.... అతడు ఆగాడు.... లైసెన్సడ్ కూలీ....

"కనీసం చెప్పకుండానే సామాన్లిలా పట్టుకు రావటం తప్పు అని, కూలీ డబ్బులు ఎంత యివ్వాలో మాట్లాడకుండా రావటం చాలా చాలా తప్పు అని ఆ కూలీకి నచ్చచెప్పాను.... అతడు సామాన్లు మాత్రం దించలేదు....

"ఎక్కడికెళ్ళాలి పంతులుగారూ!"

చాలా మర్యాదగా పలకరిస్తున్నాడు గురడు.... సంతోషం....చెప్పాను.... పండ్ల బుట్ట నన్ను అందుకోమని చెప్పి, ప్లాట్‌ఫారం వైపు వడివడిగా నడిచాడు....నిజంగా చెప్పాలంటే నా సామాన్లన్నిటిలోను ఆ బుట్ట బరువే ఎక్కువుగా వుంది....

"ఎంతియ్యామంటావేమిట్?"

"ఎంతో గింత యివ్వండి పంతులూ...

రూపాయి నోటు చేతిలో పెట్టాను చాలన్నట్లు....

"భలేవారండీ....ఇంకో రూపాయి రానీండి"....

"అదేంటి రెండు రూపాయలే...."

"అవును.... రెండు రూపాయలే....

"ఏం బరువుందని...."

"అల్లాంటప్పుడు మీరే తెచ్చుకోవచ్చుగా....

ఛళ్ళన చెంపమీద లాగించినట్లయింది నాకు.... సామాన్లు మోసుకు రమ్మని నేనే అతడిని బ్రతిమాలినట్లు నటిస్తున్నాడు.... ఎంత మోసం....

సమాధానం ఏమని చెప్పాలి....

"రూపాయి యివ్వండి.... ఇంకో బేరం చూసుకోవాలి...."

"పోనీ ఓ అర్ధ రూపాయి తీసుకో?...."

"ఈ కరువు రోజుల్లో రూపాయిక ఏం దొరుకుతుంది.... దొరలు ఓ సారి కాఫీ తాగినట్లు.... మీలాంటి పెద్దలు మంచిమనసు చేసుకుని ఎంతో యింత యిస్తేగాని మా కడుపు నిండదు.... దొరలు దయచేయాలి...." అంటూ చేతులు నలుపుకుంటూ నన్ను హిప్నటైజు చేస్తున్నట్లుంది. రూపాయి నోటు యిచ్చి పంపించేశాను.... ఆకూలి దండం పెట్టి వెళ్ళిపోయాడు....

ప్లాట్‌ఫారం నిండా క్రిక్కిరిసిన జనం.... అంతా కోలాహలంగా వుంది.... కనీసం సామాన్లు వుంచేందుకు కూడ స్థలం లేదు....

ఈ మధ్య కరీంనగర్ వైపు వెళ్ళే బస్సులకు అంటే ముఖ్యంగా గోదావరి ఖని, ఫెర్టిలైజర్ సిటీ వెళ్ళే బస్సులకు రిజర్వేషన్ సౌకర్యం తొలగించడంతో ప్రయాణీకులు ఎంతో యిబ్బంది పడుతున్నారు.... రాకపోకల్ని తెలిపే బోర్డు వున్నా, ఏ బస్సు ఏ వేళకు వెళుతుందో 'ఎంక్వయిరీ'లో అడిగి తెలుసుకోవాల్సిందే!....నేను వెళ్ళాల్సిన బస్సు గురించి అక్కడే వున్న ఒకట్రాఫిక్ యిన్స్పెక్టర్‌గారిని అడిగాను.... గోదావరి ఖని కెళ్ళాల్సిన బస్సు యింకా గోదావరి ఖిని నుండీ రాలేదని, అది ఎప్పుడు బయల్దేరి



వెళ్తుందో తమకు తెలియదని, వివరాలు కావాల్సివస్తే 'ఎంక్వయిరీ'లో అడగమని, ఎంతో శాంతంగా చెప్పాడు అతడి పేరు ఉగ్రమూర్తి.

టికెట్ల కోసం 'క్యూ'లో నిలబడాలి.... నిలబడాలంటే ఎంతో యిబ్బంది వెంట సామాన్లు వుంటే . సామాన్లు ఫ్లాట్‌ఫారం మీదనే పెట్టాలి లేకపోతే సామాన్లని ఓ తెల్సిన వాడిని వెతుక్కుని, అప్ప చెప్పాలి.... 'క్యూ'లో నిలబడ్డా సామాన్లమీదే చూపంతా. 'క్యూ' చూద్దామంటే ఎంతో తొక్కిడి .. సాధారణంగా రెండు, మూడు 'క్యూ'లు వుంటాయి.... గోదావరి ఖని వైపు వెళ్ళే వాళ్ళందరూ ఒక 'లైను'లో నిలబడి వుంటే, రప్పున 'కౌంటర్' ముందు "ఆసిఫాబాద్" అంటూ బోర్డు పెడతారు. ఆసిఫాబాద్ కెళ్ళే 'క్యూ' ముందు 'గోదావరి ఖని' బోర్డు.... దాంతో 'క్యూలు' చెల్లాచెదరు. తొక్కిసలాట. . ముందున్నవాడు వెనకవుతాడు . అంతా తారుమారు . .ఇదంతా కంట్రోలర్లు చిద్విలాసంగా గమనిస్తుంటారే తప్పా, ప్రయాణీకులకు ఏలాంటి సాయం చేయడానికి ముందుకు రారు....పైగా ఏవేవో 'ఛార్జీలు' తిప్పుతూంటారేగాని ప్రయాణీకులకు ఏమి కావాలో అడగరు ఏమైనా 'కంప్లైంట్' చేస్తే, ఒకరికి ముగ్గురు తోడయి, ప్రయాణీకుల్ని దబాయించి నోరుమూయిస్తారు....రోడ్డు రవాణా సంస్థ చేస్తున్నది ప్రజాసేవకాదు.... ప్రజాసేవ ...

అంతమంది ప్రయాణీకుల్లో నాకు తెలిసిన వాడెవడు తారసపడలేదు కనిపిస్తే నా సామాన్లు అప్పజెప్పి 'క్యూ'లో నిలబడాలి. 'క్యూ' చాలా పొడుగ్గా వుంది. . నా చూపుకు ఆనేలా సామాన్లని ఫ్లాట్‌పారంమీద వుంచి 'క్యూ'లో నిలబడ్డాను. .

ఐదు... పదినిముషాలు... అరగంట గడిచింది ఇంకా బస్సు 'స్పాట్' మీదకు రాలేదు. గోదావరి ఖని వచ్చి 'షెడ్'లో కెళ్ళిందట.. ఇంకో పది నిముషాలు. గోదావరిఖని కెళ్ళే బస్సు స్పీడుగా... అదాటుగావచ్చి 'స్పాట్'లో ఆగింది . తమ తమ సామాన్లందుకుని, ప్రయాణీకులందరూ బస్సును ముట్టడించేశారు... లోన సీట్ల మీదకు బయట నుండే సామాన్లు గిరాటేశారు.....

మా క్యూలో చలనం రెండో 'క్యూ' ఎదురుగ్గా 'కౌంటర్' ముందు గోదావరిఖని బోర్డు వేలాడదీశారు... మా 'క్యూ' ముందు ఆసీఫాబాద్ బోర్డు. అంతే ఒక్కటే తొక్కిడి .. ఆ 'క్యూ'లో వాళ్ళు ఒక్కటే పరుగులు... ఏమయితేనేం? నేను ముందుకన్నా యింకొంచెం ముందున్నాను మా 'క్యూ'లో ...

"గోపాలంగారూ!"

ఎదురుగ్గా శ్రీనివాసులు... మా ఫ్యాక్టరీలోనే పనీ చేస్తున్నాడు. ..

"చిల్లరగా ఓ రెండు యివ్వండి. . ఆటో కివ్వాలి..."

జేబులో నుండి రెండు రూపాయలిచ్చాను... శ్రీనివాసులు పుచ్చుకొని, వెళ్ళిపోయాడు....

తనక్కూడా టికెట్ కావాలంటాడేమో అనుకున్నాను .

'క్యూ' కదులుతోంది... జేబులొంచి డబ్బుతీసి

"చిల్లర దేవుళ్ళూ... చిల్లర రాళ్ళూ!"

లెక్క పెట్టుకున్నాను ఛార్జీకోసం. సరిగ్గా రెండు రూపాయలు తక్కువ వచ్చాయి... పర్సులో వందరూపాయల నోటు వుంది....

నా వంతు వచ్చింది.... వంద నోటిచ్చాను... వూరుపేరు చెప్పాను...

"చిల్లరలేదుసార్! చిల్లరగా వుంటే యివ్వండి..."

నా దగ్గర చిల్లరగా లేదన్నాను....

"మరి మీ 'టిక్కెట్టు డబ్బుపోనూ. . ఓ రెండు రూపాయలు తక్కువగా వుంది మీ కిచ్చే మిగతా డబ్బులో ." అన్నాడు కౌంటర్లో బుకింగ్ కండక్టరు....

"మరీ రెండు రూపాయలు తక్కువయితే ఎలాగండీ!" ముఖం యిబ్బందిగాపెట్టాను.....

చూస్తూ... చూస్తూ .. రెండు రూపాయలు వదులుకోవాలనిపించలేదు...

"ఏంటండీ ఆలస్యం... మీరు టికెట్టు తీసుకోక పోతే మాకు దారి యివ్వండి" అంటూ విసుగు చూపిస్తున్నారు నా వెనుక నిలబడి వున్న ప్రయాణీకులు...

"చిల్లర తీసుకొస్తా .. దయచేసి నా టికెట్టు ప్రక్కన వుంచండి..."

అతడు తలూపాడు . నేను 'క్యూ'లో నుండి బయటపడ్డాను చిల్లరకోసం...

నా సామాన్లు ప్లాట్‌ఫారం మీద జాగ్రత్తగా వున్నాయి .. అయినా నా సామాన్ల ప్రక్కన తమ సూట్‌కేసుల మీద కూచున్న ఆ యిద్దరి కుర్రాళ్ళ వేషాలు చూశాక నా కెందుకో అనుమానం కలిగింది. .. చిల్లరకోసం వెళ్తే, వాళ్ళు నా సామాన్లు దాటేస్తే శ్రీనివాసులు ఎక్కడున్నాడో. మరి...? అనవసరంగా మొహమాటానికి పోయి ఆ రెండు రూపాయలిచ్చాను.. ఆ రెండే నా దగ్గరుంటే యిలా యిరుకున పడేవాణ్ణికాదు .

'టెలిఫోను బూత్ 'ప్రక్కనే' కూల్ డ్రింక్స్' షాపు వుంది. సామాన్లు వైపు ఒక కన్నేసి "కూల్ డ్రింక్స్' షాపు దగ్గరకెళ్ళాను .. "మాజా" యివ్వమన్నాను... ఎందుకైనా మంచిదని, ముందుగానే వంద చూపించాను. అదే నేను చేసిన పొరపాటు... బాటిల్ని 'ట్రే'లో నుండి తీసేవాడల్లే వెంటనే వుంచేశాడు....

"చిల్లరలేదు "

"తెచ్చుకోండి?"

"చిల్లరకోసమే 'మాజా తాగుతూంటా?"

"చిల్లర యిచ్చే 'మాజా' తాగండి..."

"థ్యాంక్స్"

"వెల్‌కంసార్"

చిల్లర ఎలా సంపాదించాలి? ఎక్కడ సంపాదించాలి?

'క్యూ' వైపు పరుగెత్తాను... 'క్యూ'లో ఎవరూ లేరు. కౌంటర్‌లో బుకింగ్ కండక్టరు డబ్బు లెక్క పెడుతూ ఏదో ఛార్ట్ నింపుతున్నాడు.... బస్సు నిండా జనం ఎక్కి కూచున్నారు.

"ఆలస్య మయిపోయింది . టికెట్లన్నీ యిచ్చేశాం . "

'అదేలాసార్! మీకు చెప్పే వెళ్ళాగా?"

"భలేవారండీ! ప్రతివాడూ చెప్పినమాట వింటే మాపని అయినట్టే.

"ఇక బస్సుల్లేవుగా...?"

"ఎంక్వయిరీలో అడగండి..."

నేను మానసికంగా చాల బాధపడిపోయాను. ఒక్క రెండు రూపాయలు నాది కాదనుకుంటే నాకు టికెట్టు దొరికేది.. సుఖంగా ప్రయాణం చేసేవాణ్ణి... ఏం చేయాలో తెలియక నా సామాన్ల దగ్గర నిస్త్రాణగా నిలబడి పోయాను. .

"ఏంటోయ్! గోపాలం... ఊరికేగా " అంటూ శ్రీనివాసులు ఎదురుగా నిలిచాడు.

"అవును ఊరికే.... కాని టికెట్టు దొరకలేదు."

"నాకు చెప్తే తెప్పించేవాడ్నిగా..."

"మరి నీవు 'క్యూ'లో లేవుగా

"భలే వాడివోయ్... మనది ఓ మూడు రూపాయలు కావనుకుంటేచాలు ప్రక్కనుండి సంపాదించవచ్చు..." అంటూ నవ్వాడు... పొలక మారింది....

"అవును నిజమే!"

"ఇక బస్సులు లేనట్టున్నాయి... ఇదే ఆఖరి బస్సు..."

"అవునట....

"మరిరాత్రంతా యిక్కడే.

"తప్పదుగా..."

బస్సు బయల్దేరింది. శ్రీనివాసులు పరుగెత్తుకు వెళ్ళి బస్సెక్కేశాడు....

సామాన్లన్నీ మోసుకెళ్ళి ఓ సిమెంటు బెంచి దగ్గర వుంచాను.. బెంచీ మీద కూచున్నాను.

ఆసీఫాబాద్ వెళ్ళే బస్సొచ్చింది. .. దాంట్లో కరీంనగర్ వెళ్ళొచ్చు అక్కణ్ణుంచి వేరే బస్సు. . ఆ వోపికలేదు... శారీరకంగా, మానసికంగా అలసిపోయాను..

శ్రీనివాసుల్ని చూస్తూనే నాకు వళ్ళు మండిపోయింది .. అతడికిచ్చిన ఆ రెండు రూపాయలే నన్ను మోసం చేశాయి... ఈ బెంచీ మీద వూసురోమంటూ, దోమల్ని తోలుకుంటూ కూలబడే వాణ్ణికాదు... చలిగా వుంది. 'జర్నీ బ్యాగ్' లోంచి టర్కీ తువ్వాల్ని బయటకు లాగి భుజమ్మీదుగా కప్పుకొని ముంగాళ్ల మీద కూచున్నాను.... ఏకాకిగా...!

పాన్‌వాలా, ఆమ్‌వాలా, ఆటో వాలా, కూలీవాలా అందరూ నాతో ఆడుకున్నారు . చిల్లరకు ముసుగుపెట్టారు.

అదే చిల్లర పేరుతో ఓ రెండు రూపాయలు మిగిల్చుకో బోయాడు కౌంటర్ కండక్టర్...

అయినా ఏమయితేనేం నా జాగరణకు కారణం మాత్రం శ్రీనివాసులు కాదూ?...

నిజంగా నేను అపమర్దుణ్ణి కదూ?....ఛ్.....

చెవుల దగ్గర దోమలు సంగీతం పాడేస్తున్నాయి... మరి.... అయినా తప్పదు యీ రాత్రికి జాగరణ.. □

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.

★ ప్రతీ కార్టూన్ **వెనుక** కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ **మీదే** పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.

★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు – బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

సం॥

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఐ. ఆర్.–కార్వార్

మిమ్మల్ని అత్తయ్యా అని పిలవాలనిపిస్తోంది.

★ సారీ, నా అల్లుళ్ళు కూడా నన్ను అమ్మ అంటారు.

విగ్రహారాధనపై మీ అభిప్రాయం!

★ దృష్టి కేంద్రీకరించడానికి–అవసరమే.

పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు యిచ్చినందుకు మీ రెంత పుచ్చుకుంటారు?

★ సంపాదకు లిచ్చినంత! బేరమాడను!!

యు. ఆర్. పి.–రాయచూరు

స్నేహితుల మధ్య తేడాలు సమసినట్లు, బంధువుల మధ్య ఎందుకు సమసిపోవు?

★ చుట్టరికానికి స్నేహానికీ వున్న తేడాయే అది స్నేహం అన్నీ మరిచి క్షమించేలా చేస్తే చుట్టరికం దెప్పి పొడుస్తూనే వుంటుంది.

నిశ్శబ్దంగా చప్పుడు చేయడం, రహస్యంగా చెవిలో అరవడం.... వంటి పదములు రచయితలు ఉపయోగిస్తున్నారు. బహుశా అర్థం వారికీ తెలియదేమో.

★ దాంట్లో అర్థం కానంత విషయం లేదయ్యా – సైలెంట్‌గా ఉరుములు కురిపించే వారిని, పిడుగులు వేసే వారిని నేను చూశాను. అలాగే–పిడుగుపాటు లాంటి మాటలు చెవిలో రహస్యంగా అరవగల కఠినాత్ములూ వుంటారు. కొత్త ప్రయోగాలని మెచ్చుకోవాలే గాని – హేళనచేసి తీసిపారేస్తే ఎలా?

ఆర్. ఎస్. ఆర్.–బలిజేపల్లి

ప్రతి చిన్న విషయాన్ని గురించి లోతుగా ఆలోచిస్తాను. ప్రతి మనిషి జీవితాన్ని కథలుగా రాయాలనుకొంటాను. యీ మధ్య కొందరివి అలా రాశాను కూడా కాని తెలివి అనే పదానికి అర్థం తెలియ లేదు.

★ బ్రతికిపోయావు అందుకే అలా ఎవరి జీవితాన్నైనా సరే ఓ కథగా చూడగల్గుతున్నావు! తెలివి యధాతథంగా జీవితం దింపడానికి కాదు–ఆ జీవితం కల్గించిన ఉత్తేజంతో కొత్త సృష్టి చేయడానికి మటుకు కావాలి.

పి. జి. కె. పి. బల్లిగూడ ఒరిస్సా.

ఆకాశవాణిలో ప్రసారమైన నాటకం దిన దిన గండం' విన్న మాకు చాలా నచ్చింది. ధన్యవాదాలు.

★ చాలా మంది యీ విషయం రాశారు. కాని అది మద్రాసు వారి ప్రసారం మీకెలా వినబడింది?

జి. వి. ఎల్. కందికుప్ప

రామలక్ష్మిగారూ మీరు రాసిన దినదినగండం చాలా బాగుంది. మీరింత బాగా రాస్తారని అనుకోలేదు. . .

★ అప్పుడప్పుడు – మంచివీ రాస్తానే!!

ఆర్. ఎస్. ఆర్. మల్కెందు

రేడియోలో వేరు వేరు కులాల వారైనా ప్రేమించి పెళ్లి చేసుకోవచ్చు నంటున్నారు కాని వారికి పుట్టిన పిల్లలది ఏ కులం?

★ రేడియోలో చెప్పారని కాదు చేసుకోవడం. మీ మనస్సైతే చేసుకోమని . ఎవరైనా చెప్తే ప్రేమిస్తారా?!



శ్రీనివాస్- భువనేశ్వర్

ఈ మధ్య వస్తున్న రచనలలో ఊకని పంచేవేగాని, ఊహని పెంచేవి కావు. కామెంట్?

★ ఊకలో బి కాంప్లెక్సు వుంటుందట. ఒంటికి మంచిదే అంటున్నారే!

నేటి కమర్షియల్ రచయితకి ఉండవలసిన లక్షణాలేమిటో వివరిస్తారా?

★ ఆదే తెలిస్తే నేనెందుకిలా వుంటానయ్యా. మనకి తోచింది కాక, ఏది చదివేవాళ్ళు కోరితే, అది, రాయడం, రాయకల్గడం – మొదటి లక్షణం! నమ్మకాలూ, ఆశయాలూ ఆదర్శాలూ మంచీ చెడూ యిలాంటి చొప్పదంటు పట్టుకు ప్రాకులాడడం – వదల కల్గడం. రెండో లక్షణం ఇక మూడోది – యాంటీ పబ్లిసిటీని ఫబ్లిసిటీగా మార్చుకో కల్గడం – (ఈ విషయంలో పత్రికలే – కమర్షియల్ రచయితలకి దన్నుగా నిలుస్తాయి!)

సిద్ధినేని గుడివాడ

కాన్వెంటు అంటే డిక్షనరీలో సన్యాసుల మఠం అని వుంది. మరి పసిపిల్లలను పంపే స్థలాలు కాన్వెంట్ అంటున్నారు.

★ క్రైస్తవ మత ప్రచారకులైన స్త్రీలుండే వసతి గృహం కాన్వెంటు. దానికి విభాగంగా వుండి విద్యాబుద్ధులు నేర్పించే సంస్థలు – కాన్వెంటులు. అంతే కాని కాన్వెంటంటే సన్యాసులకి యీ సంసార బాధ కట్టిపెట్టేవి కాదు. .. మన వాళ్లేం వాడినా మరీ అతికి పోతారు. అందుకే వెంకటేశ్వరా కాన్వెంట్లు కనక దుర్గా కాన్వెంట్లు – ఒకటేంటి మన దేవుళ్లంతా దిగుతున్నారు!

యు. ఆర్. ఎమ్మిగనూరు

ఒకవైపు వరకట్న నిషేధంపై ఉపన్యాసాలిస్తూ మరో వైపు వరకట్నం పుచ్చుకొనే పెద్ద మనుషులపై మీ అభిప్రాయం."

★ వారిపై వేరే అభిప్రాయం కూడా ఎందుకు? 'నే చెప్పేది విను నే చేసేది చెయ్యకు' అన్నది వారి సూక్తి

జి. వి. వి. పి. పాలమూరు

పవిత్రమైన ప్రేమను నటనగా భావించే ఆడదాన్ని ఏమనాలి?

★ అది ఆమె ప్రేమించా ననుకున్న వ్యక్తిపై కదా ఆధారపడి వుంటుంది? □



పీర్‌లెస్ వద్ద మీరు చేసిన పొదుపు యీ విధంగానే సురక్షితం

ఎందుకనగా మీరు కష్టపడి గణించిన పైకం పట్ల పీర్‌లెస్ ఎట్టి అశ్రద్ధ చూపదు.

మీరు పీర్‌లెస్ ద్వారా పొదుపు చేసినప్పుడు, అట్టి పైకమంతా ప్రభుత్వ రక్షణలో ఫిక్సెడ్ డిపాజిట్లలో జాతీయం చేయబడిన బ్యాంకులలోనూ, మరియు ప్రభుత్వ సెక్యూరిటీల్లలోనూ పెట్టుబడి పెట్టబడును. అట్టి పైకాన్ని, దానికి సంబంధించిన అధికారుల యొక్క ముందు అనుమతితో, సర్టిఫికేట్ హొల్డర్లకు చెల్లించేందుకు తప్ప, తిరిగి తీసుకొనేందుకు వీలులేదు. ఇట్టి పూర్తి భద్రత నిచ్చుటయే పీర్‌లెస్‌కి మరియే యితర నాన్-బ్యాంకింగ్ సేవింగ్స్ కంపెనీకి ముఖ్యతేడా.

పీర్‌లెస్ యొక్క అద్భుతమైన విజయానికి రహస్యం, 1956లో ప్రవేశ పెట్టిన అద్వితీయమైన సాంఘిక సంక్షేమ పథకాలలో వుంది. శాస్త్రీయ మరియు ఏక్చూరియల్ పద్ధతులపై ఆధారపడి స్వల్ప రాబడిగల వ్యక్తులచే పొదుపు చేయించుటకై ఉద్దేశించబడిన, అందరూ స్వాగతం చెప్పిన, యీ పొదుపు పథకాలు ఏడాది తరువాత ఏడాది పేరుపొందుతూ వస్తున్నాయి.

నేడు ప్రతీ ఏభైమందిలో ఒక భారతీయుడు పీర్‌లెస్ సర్టిఫికేట్ హొల్డర్. భారత దేశంలో మిగుల పెద్దదైన యీ నాన్-బ్యాంకింగ్ సేవింగ్స్ కంపెనీలో ప్రజల సంపూర్ణ విశ్వాసానికి యిదే తార్కాణం.

ప్రభుత్వ ఆధీనంలో వున్న మొత్తం పెట్టుబడి రు 500 కోట్లకు పైగా

Estd 1932

ది పీర్‌లెస్ జెనరల్ ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

పీర్‌లెస్ భవన్, 3 ఎస్ప్లనేడ్ ఈస్ట్
కలకత్తా-700 069

భారత దేశంలో నాన్-బ్యాంకింగ్ పొదుపు కంపెనీలలో మిగుల పెద్ద సంస్థ.

PGI-5724A

సీరియల్

కాగితప్పు పడవలు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

రామారావుని చూసి జయలక్ష్మి ఆశ్చర్య పోయింది. రామారావు వచ్చేసర్కి జయలక్ష్మి పడుకుని ఉంది, ఏదో నవలను చదువుతు. రామారావు ఆందోళన చూడగానే జయలక్ష్మి మనస్సు అతడియెంచు ప్రేమతో ఉప్పొంగింది.

"నిన్న వానలో తడిసేనుకదా– దగ్గు, జలుబు బాగా పట్టేసింది. మిరియాల కషాయం నిన్న రాత్రి, ఇవ్వాళ ప్రొద్దున్న పుచ్చుకున్నాను. చాలమట్టుకు దగ్గు తగ్గి పోయింది. ఇవాళ ప్రొద్దున్న తలపోటు, జ్వరం వచ్చింది. అందుకే ఆఫీసుకు రాలేకపోయాను."

"డాక్టరు దగ్గరకు వెళ్లావా?"

"ఎందుకు! జ్వరం పెద్దగాలేదు– కాస్త వచ్చింది. ఇందాక ఓ మెటాసిన్ మాత్ర వేసుకున్నాను. చాల మట్టుకు రిలీఫ్ ఇచ్చింది. సాయంత్రం జ్వరం పోతుందిలే."

"అలా అశ్రద్ధ చేయకూడదు. డాక్టర్ను పిలుచుకుని వస్తానుండు" అని రామారావు లేచి వెళ్ల బోయాడు. అప్పుడే గదిలోకి వచ్చిన కమలమ్మ అతడి ఆందోళన చూచి నవ్వుకుంది.

"మీరేమి కంగారు పడకండి– ప్రొద్దున్న నుంచి చాలమట్టుగ జ్వరం తగ్గి పోయింది. సాయంత్రం సరికి తగ్గి పోతుంది." అని కమలమ్మ రామారావుని ఆపివేసింది.

సాయంత్రం ఆరు గంటలకు రామారావు కంటకాపల్లి వెళ్లి పోయేడు. జయలక్ష్మి జ్వరం తగ్గి పోయింది. దగ్గు మాత్రం పోలేదు. రామారావు బెనాడ్రిల్ సిరప్ కొని తెచ్చిచ్చి వెళ్లి పోయేడు. మరునాడు ఆదివారం- ఇంట్లో తల్లిచ్చిన టిఫిను తినేసి కొత్తవలస వచ్చేడు రామారావు పది గంటలకు. ఆ సరికి జయలక్ష్మి పడుకుని ఉంది.

"ఏమయింది జయా ఇంకా మంచం దిగలేదు?"

"మళ్లీ రాత్రి జ్వరం వచ్చింది. దగ్గు ఎక్కువైంది. ప్రొద్దున్న మామూలుగానే లేచి కాఫీ త్రాగేను– కాని గుండెలో ఏదో బాధగా ఉంటే మళ్లీ పడుకొన్నాను.

జరిగిన కథ–14 : రామారావు, జయలక్ష్మి, కనకం, వెంకటరమణ, సుబ్బారావు మాష్టారు తోటపూడి రిజర్వాయరుకు పిక్నిక్ వెళ్లారు. సుభద్ర, సుబ్బారావు ఒకరి నొకరు ప్రేమిస్తారు. జయలక్ష్మి వారిని ఆటలు పట్టిస్తుంది. సుబ్బారావు సుభద్రల పెళ్లితోపాటు జయలక్ష్మి, రామారావుల పెళ్లి జరిపించను రామారావు తల్లి తండ్రులు సంకల్పించారు. కానీ కుటుంబరావు తన కొడుక్కి ఉద్యోగం దొరికిన తరువాతే జయలక్ష్మి పెళ్లి జరగాలని పట్టుపట్టాడు సుబ్బారావు, సుభద్రల పెళ్లి జరిగి పోయింది. జయలక్ష్మి తమ్ముడికి ఉద్యోగం వచ్చింది. కుటుంబరావు, జయలక్ష్మి పెళ్లి జరిపించను అంగీకరిస్తాడు. ఆ శుభ వార్తను రామారావుకి చెప్పింది జయలక్ష్మి. వారి పెళ్లి నిశ్చయమైంది. తండ్రి డబ్బులిస్తే జయలక్ష్మికి పట్టుచీర కొంటాడు రామారావు. వానలో తడిసిన జయ దగ్గటం ప్రారంభించింది. మరునాడు ఆమె ఆఫీసుకు రాకపోతే రామారావు కంగారు పడిపోయాడు.

జయలక్ష్మి మాటల్లో కాస్త ఆందోళన స్ఫురించింది

రామారావు చాల భయపడిపోయేడు.

"మరి డాక్టరు వచ్చి చూచేడా?"

"లేదు– జ్వరం ఎక్కువైతే పిలిపిద్దామనుకున్నాను.

"మంచిదానవే!"

రామారావు వెంటనే ఊరులోకి వెళ్లి దగ్గర్లో ఉన్న ఓ డాక్టరుని తీసుకు-వచ్చేడు. డాక్టరు జయలక్ష్మిని పరీక్ష చేసి ఏవో మందులు వ్రాసిచ్చేడు.

"డాక్టరుగారు! అమ్మాయికి మరే భయంలేదు కదా!" అని కమలమ్మ ఆదుర్దాగా ప్రశ్నించింది.

"అదేమిటండీ– కాస్త దగ్గు జ్వరానికే అంత భయపడిపోతారేమి? ఈ మందులు వేయండి. రేపటికి జ్వరము ఉండదు. దగ్గు ఉండదు." అని హామి ఇచ్చి డాక్టరు వెళ్లి పోయేడు. రామారావు బజారుకి వెళ్లి ఆ మందులు కొని తెచ్చి మొదటి డోసు తన చేత్తో జయలక్ష్మికి అందించేడు. జయలక్ష్మి,కమలమ్మ అతడి అనురాగానికి సంతోషించేరు.

రామారావు భోజనానికి వెళ్లొస్తానని లేస్తే కమలమ్మ వెళ్లనివ్వలేదు.

"ఇవాళ సెలవు రోజు కదా– ఇక్కడే భోజనం చెయ్యండి. సాయంత్రం కంటకాపల్లి వెళ్లవచ్చు."

"ఉండిపో రాము! మన పెండ్లి గురించి ఎన్నో మాట్లాడుకోవాలి," అని జయలక్ష్మి నవ్వుతో అంది. రామారావు ఉత్సాహంగా ఉండిపోతానన్నాడు. కమలమ్మ నవ్వుకుంది.

భోజనాలయేక రామారావు జయలక్ష్మి మంచం దగ్గరగ కుర్చీలాక్కుని కూర్చున్నాడు. కుటుంబరావు చుట్ట పొగలో లీనమయేడు. ఏదో పనుందని కృష్ణుడు ఊరులోకి పోయేడు. కమలమ్మ గదిలో పడుకుంది మధ్యాహ్నం చిన్న నిదుర తీయడానికి. మందు వేసుకున్న తరువాత జయలక్ష్మి జ్వరం తగ్గింది. పెండ్లి తతంగం, ఆచారాలు గురించి మాట్లాడుకుంటున్నారు.

"రాము! నువ్వేమను నాకు మాత్రం మన సాంప్రదాయసిద్ధమైన మన పెండ్లే ఎంతో నచ్చుతుంది."

"ఏమిటో నాకు అంత సేపు పీటల మీద కూర్చోడం విసుగ్గానే తోస్తుంది. పైగా బోలెడంత శ్రమ, డబ్బు దండుగ."

"కావచ్చు కాని జీవితంలో అంత మధురమైన ఘట్టం మళ్లీ రాదు కదా. పీటల మీద కూర్చో పెడ్తారు. మళ్లీ లేవనెత్తుతారు. విడిదింటికి వెళ్తుండం మళ్లీ పెళ్లింటికి వస్తుండటం త్రోవ పొడవునా బాజాలు అందరు ఈ పెండ్లి కూతురు, పెండ్లికొడుకు అనబడే వి. ఐ. పిలను చూడడానికి కుతూహల పడటం ఇవన్నీ నా కెంతో ముచ్చట. అంతే కాదు ఆ పెండ్లి మూడురోజులు మనకి జరిగే మర్యాద, గౌరవం జీవితంలో మరెప్పుడూ జరగదు."

"నాకేమిటో అంతా ఏదో అయోమయంగ తోస్తుంది. చక్కగ ఏ రిజిస్ట్రారు ఆఫీసుకో వెళ్లి సంతకాలు చేసి వస్తే ఎంత సింపుల్‌గా తేలిపోతుంది చెప్పు. ఎవ్వరికి ఈ పొగబాధ, ఈ అజీర్ణ బాధ, ఈ అప్పుల బాధ ఉండదు. కాని నీలాంటి ఆడవాళ్లు ఒప్పుకోరు. బాజాలు, బజంత్రీలుండాలి. బంధువులు, గోల, గల్లంతు, వందల మందికి వంటలు, వడ్డనలుండాలి. ఏమిటో నాకంత గోలగానే ఉంది."

"జీవితంలో ఓ రెండు మూడు రోజులు ఆపాటి శ్రమ తీసుకోక పోతే ఎలా? ఆ చిన్న పిల్లల ఏడుపులో నాకు సంగీతం ధ్వనిస్తుంది. ఆ పెండ్లి సందడి నాకెంతో మధురంగ ఉంటుంది. కొత్త చీరలు, పట్టు చీరలు కట్టుకుని పెండ్లిలో హడా విడిగా అమ్మాయిలు, కొత్త బట్టలతో పిల్లలు అబ్బాయిలు ఎవరికి వారే ఆ పెండ్లిలో ఓ ప్రముఖ పాత్రను వహిస్తున్నట్లు భావించి పెండ్లి పందిరిలో తిరుగుతుంటే ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందనుకున్నావు! ఏమను మనపెండ్లే పెండ్లి. దేవాలయాల్లో, దండలు మార్చుకోడం, రిజిస్ట్రారు ఆఫీసులో సంతకాలు చేసి రావడం నా కెందుకో దొంగతనంగ పారిపోయి పెండ్లి చేసుకున్నట్లుగ

తడుస్తుంది. మధు పర్కాలు ముడివేసుకుని హోమగుండం చుట్టూ తిరుగుతుంటే మనస్సుకి దైవత్వం సిద్ధించినట్లుంటుంది."

"ఏమిటోయి జయా! నీ కలలు, నీ ఊహలు చాల గాఢంగ ఉన్నాయే. సరే– మన పెండ్లి తతంగమే బాగుంటుంది– అలాగే మనం పెండ్లి చేసుకుందాము. పెండ్లిలో ఇంకేం కావాలి నీకు?"

"మా అమ్మండి పెండ్లిలో కట్టుకున్న మధుపర్కం తను చనిపోయే వరకు పెట్టెలో పదిల పర్చింది. ఆ చీర చూసినప్పుడల్లా వయస్సు పెరిగిపోతుందన్న ధ్యాసే ఉండదనేది."

"నువ్వూ అలాగే ఆ మధుపర్కం దాచుకుని అప్పుడప్పుడూ కట్టు-కుంటుంటావేమిటి? నలుగురు నవ్విపోతారు సుమా!"

"అది కాదు రాము– పెండ్లిలో ప్రతి ఘట్టంలో అంత ఆత్మానంద ముందంటున్నాను. పెండ్లిలో తలంబ్రాలు పోసుకుంటుంటే ఆనందంతో ఓ రకమైన మైకం కమ్మిందని నా స్నేహితురాలు రమణి చెప్పింది."

"మీ స్నేహితురాలు ఆ మొదటి రోజు తన కెలాంటి మైకం కమ్మిందో చెప్పలేదు?" అని నవ్వుతో ప్రశ్నించేడు రామారావు.

"ఛీ పో– పాడు మాటలు," అని నవ్వుతో మందలించింది జయ.

"తొందరపడకు. నెల్లాళ్ళు ఓపిక పట్టేవంటే నీ కోరిక నెరవేరుతుంది. నాకు కొత్త బట్టలు, ఓ కొత్త పెండ్లాం వస్తాయి."

"ఏమిటోయి కొత్త పెండ్లాం అంటున్నావు– పాత పెండ్లాం ఒకర్తె ఉందేమిటి– చెప్పు ఇప్పుడే కరాటే చేసి వస్తాను."

"లేచి వెళ్ళకు– నీరసం మీద పడగలవు. సారి– నా ఉద్దేశం కొత్తగ ఓ పెండ్లాం వస్తుంది."

"కాఫీ త్రాగుదామా– చాల మాట్లాడి గొంతుక తడి ఆరింది."

24

"రెండు రోజుల తరువాత జయలక్ష్మి మామూలుగ ఆఫీసుకు పోవనారంభించింది. అప్పుడప్పుడు సాయంత్రం ఇద్దరు కలసి బజారుకు పోయేవారు. జయలక్ష్మి ఆఫీసులోని, రామారావు ఆఫీసులోని అందరికి తెల్సు వీరివురు పెండ్లి చేసుకోబోతున్నారని. అందుకే వారిరువురి స్నేహాన్ని చాలా గౌరవంగా చూసేవారు ఆఫీసులోని సహోద్యోగులు.

ఓ నాల్గు రోజుల తరువాత రామారావుకి జయలక్ష్మి ఆఫీసు నుండి టెలిఫోను వచ్చింది. జయలక్ష్మికి ఒంట్లో బాగులేదు రమ్మని. రామారావు సుమారు పరుగులాంటి నడకతో అయిదు నిముషాలలోజయలక్ష్మి ఆఫీసుకు చేరేడు.


జయలక్ష్మి గుండెలో నొప్పి వచ్చి బాధ పడుతూంది. చిన్న దగ్గు తెరవచ్చింది. జయలక్ష్మి రామారావు సహాయంతోను తోటి ఉద్యోగస్తురాలు రమణి చెయ్యి పట్టుకొగా వచ్చి ఆటోలో కూర్చుంది. ఆటోలో కె. జి. హాస్పిటల్ చేరేరు. జయలక్ష్మి వెంట రమణి కూడ వచ్చింది. ఎమర్జెన్సీ వార్డులో ఎడ్మిట్ చేసేరు. డాక్టరువచ్చి ఇంజక్షను ఇవ్వగానే నొప్పి తగ్గింది. ఎక్సరేలు రెండు తీసేరు టెస్టుకి. ఇ. సి. జి. తీసుకున్నారు. రెండు గంటల తరువాత ఏవో మందులు వ్రాసిచ్చి వార్డు నుండి డిస్చార్జి చేసేరు.

"మీరు రెండు రోజుల తరువాత వస్తే ఎక్సరే ఫోటోలు చూసి చెప్తాం ట్రబుల్ ఏమిటో. ఏమి ఆందోళన చెందకండి. దగ్గువల్ల వచ్చిన నొప్పి లాగుంది. ఇది హార్టు ట్రబుల్ అనుకోము. ఫోటోల్ని మా హెడ్‌గార్కి చూపి జబ్బేమిటో నిర్ణయిస్తాం. అప్పుడు ట్రీట్‌మెంట్ సంగతి చెప్తాం." అని రామారావుకి ఆ వార్డు డాక్టరు చెప్పి పంపేడు.

రామారావు హాస్పిటల్ బయటకు వచ్చి టాక్సీని కొత్తవలసకు మాట్లాడి, జయలక్ష్మిని మెల్లగ వార్డులోంచి తీసుకుని వచ్చి టాక్సీలో కూర్చోపెట్టేడు. రమణి బస్సులో తనుంటున్న సీతమ్మధార కోలనికి పోతానంది.

టాక్సీ విశాఖపట్నం దాటి పోతుంది. జయలక్ష్మి పరుండబట్టలేక పోయింది. రామారావు ఒళ్లో తల పెట్టుకుని పడుకున్న జయలక్ష్మి ప్రక్కకు తిరిగి ఏడవ నారంభించింది.

"అదేమిటి జయా! గుండెలో కాస్త నొప్పివచ్చినంత మాత్రం చేత అంత బేలవయిపోతున్నావా. చూడు అది నిజంగ గుండె పోటా లేక ఊపిరి తిత్తుల్లోంచి వచ్చిన నొప్పా, లేక పక్క కండరాల నొప్పా ఇంకా డాక్టర్లు ఏమి నిర్ధారణగ చెప్పలేదు. అన్ని టెస్టులు చేసేరు. మూడు రోజులు గడుస్తే చెప్తానన్నారుగ. ఈ



కాగితపు పడవలు

లోగా నువ్వు ఏమేమో ఊహించుకుని బాధ పడడం నాకేమి బాగులేదు. మనిషి అయిన తరువాత రోగం రాకుండ ఉంటుందా? రెండు రోజులు పోతే మళ్లీ మామూలుగా ఆఫీసుకు పోవచ్చు. ఊరుకో– ఏడవకు."

"రాముూ! మనం కన్న కలలన్నీ ఏమయిపోవాలి. నాకు గుండె పోటు వచ్చిందంటే మా వాళ్ళు నాకు పెండ్లి చేస్తారా? మన చిన్న ఇల్లు, చిన్న సంసారం అంతా కల్లయేనా? మన హనీమూన్ మరి జరగదు కాబోలు." అని యేడుపు తగ్గించి జయలక్ష్మి వాపోయింది.

రామారావుకి అంత పరిస్థితిలోను నవ్వు వచ్చింది.

"బాగుంది నీ వరుస– కాస్త జబ్బు చేస్తే అన్నీ వూహించుకుని భయపడి-పోయి సర్వం పోయినట్టు గోల చెయ్యకు. ఏవరేనా వింటే నవ్వుతారు."

"అయితే రాము! నాకేమీ ఫరవాలేదంటావా? నేను మళ్లీ ఆరోగ్యంగ తిరగ గలనంటావా– నువ్వు చెప్తే నేను నమ్ముతాను."

"కూర్చోకు– అలాగే పడుకో. డాక్టరు ఒక రోజంత పడుకోమన్నాడు పూర్తి విశ్రాంతిగ. ఇప్పుడు విను– ఎల్లుండి నువ్వు ఆఫీసుకు వెళ్లకపోతే నన్ను రాము అని పిలవకు– సరేనా."

"ఒకే–" అని కండ్లు మూసుకుని చిన్న పిల్లలా రామారావుని పొదివి పట్టుకుని పడుక్కుంది.

రామారావు దీర్ఘాలోచనలో పడిపోయేడు. జయలక్ష్మి నిర్మల స్వభావానికి తనయెడ్లందు ఆమెకున్న ప్రగాఢ విశ్వాసానికి, ఆమె ప్రస్తుతిక ఆమె మధ్యాహ్నం పడ్డ బాధకు సానుభూతితో అతడి మనస్సు చలించి కంట నుండి అశ్రువులు రాలేయి నెమ్మదిగ.

కొత్తవలస చేరగానే గాభర్గా పడుతూ కుటుంబరావు, కమలమ్మ, కృష్ణుడు టాక్సీ వచ్చకు రాబోయేరు. రామారావు వాళ్లను వారించేడు.

"మీరేమీ భయపడనవసరంలేదు. జయలక్ష్మికి కాస్త గుండె నొప్పి వచ్చింది.– అంతే! కమలమ్మగారు ఇలా రండి." అని ఆమెను లోపలికి పిలిచి-

"వదినా! ఓ ఏభై రూపాయలు ఇవ్వండి. నేను రేపిచ్చేస్తాను." అని ఆమె దగ్గర డబ్బు తీసుకుని తన పర్సులో నిది కొంత కలిపి టాక్సీవాడికిచ్చి పంపేడు. ఈలోగా జయలక్ష్మిని ఇంట్లోని వారందరు ఎన్నో ప్రశ్నించారు. వాళ్ల ఆదుర్దా, ఆందోళన చూసేసరికి జయలక్ష్మికి మళ్లీ ఏడుపు వచ్చింది.

"నాకు గుండెపోటు వచ్చింది నాన్నా. కె. జి. హాస్పిటల్లో ఎమర్జెన్సీ వార్డులో రామారావు, నా స్నేహితురాలు రమణి వచ్చి ఎడ్మిట్ చేయించేరు. ఇప్పుడు నొప్పి లేదనుకో. అప్పుడు బాధతో ఎంత గిలగిల లాడిపోయేనో, డాక్టరు ఇంజిక్షను ఇచ్చిం తరువాతే ఆ నొప్పి తగ్గింది. పరీక్షలన్ని చేసేరు. రెండు రోజుల తరువాత అసలు జబ్బేమిటో కనుక్కుని చెప్తామన్నారు."

రామారావు వచ్చి కోపంగ చూడగానే జయలక్ష్మి కండ్లు ముడుచుకుంది. ఆ రాత్రి జయలక్ష్మి భోజనం చేయలేదు. వేడి పాలు త్రాగి పడుకుంది. రామారావు జయలక్ష్మి దగ్గర రెండు రోజులకు శలవు దరఖాస్తు తీసుకుని ఓ గంట ఉండి లారీ యెక్కి కంటకాపల్లి వెళ్లి పోయేడు.

జయలక్ష్మి మరి గుండె పోటు లేకపోయినా చాల నీరసంగ ఉంది.

రామారావు రెండు రోజుల తరువాత హాస్పిటల్కి వెళ్లేడు. ఆసర్కి హెడ్ ఫిజీషియన్ కూడ అక్కడ ఉన్నాడు. రామారావుని కూర్చోమని చెప్పి బీరువాలోంచి జయలక్ష్మి టెస్టు రిజల్ట్సు రికార్డంత తీసేడు. రక్తం, ఉమ్ము, యూరిన్ టెస్టుల్లను మళ్లీ చదివేడు. ఇ. సి. జి. టెస్టును మళ్లీ పరికించేడు. తీసిన ఎక్సరే రెండు ఫోటోలను మళ్లీ పరీక్షించేడు. పావు గంట వరకు ఏమి రామారావుతో మాట్లాడలేదు. ఈలోగా మరో పెద్ద డాక్టరు వస్తే అతడితో ఆ కేసు గురించి కొంత చర్చించేడు.

తరువాత నింపాదిగ రామారావుతో మాట్లాడేడు.

"మీకామె ఏమవుతారు?"

"మరో పదిహేను రోజులలో మేమిరువురము పెండ్లి చేసుకోబోతున్నాం"

ఆ హెడ్ ఫిజీషియన్, ఆ పెద్ద డాక్టరు ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు. అన్నీ వివరంగా రామారావుకి ఆ హెడ్ ఫిజీషియను ఆ వ్యాధి గురించి చెప్పేడు.

"మీరు నేను చెప్పిన మందులు వాడండి. అవసరముంటే మళ్లీ వచ్చి నన్ను కన్సల్ట్ చెయ్యండి – చూద్దాం." అని చెప్పి ఓ కాగితం మీద వాడవల్సిన మందుల్ని వ్రాసిచ్చేడు. రామారావు సిటీ బస్సులో ఆఫీసుకు వచ్చేసేడు.

ఆ మరునాడు జయలక్ష్మి మామూలుగ తన ఆఫీసులో జాయిన్ అయింది తరువాత రామారావుకి ఫోను చేసింది – "నేను ట్రెయినులో చూసేను నువ్వు నాకగుపించలేదేమి?"

"నేను నీకోసం చూసేను – గాని ఆ జనంలో ఎక్కడో మిస్ అయ్యేం"

"మరి నిన్న హాస్పిటల్కి వెళ్లేవా?"

"వెళ్లేను – ఇంకా టెస్టు రిజల్ట్సు రాలేదు – నాలుగు రోజులు పోయి కనిపించమన్నాడు ఆ పెద్ద డాక్టర్. అదేమి పెద్దగా భయపడి పోవల్సిన జబ్బేమికాదు. బహుశా కండరాల నొప్పి కావచ్చు అన్నాడు. ఆందోళన పడవల్సిన విషయం కాదులే. ఇంతకీ నీ ఒంట్లో ఎలాగుంది?"

"ఇప్పుడే బాధాలేదు. బాగానే ఉన్నాను. నీరసంగ కూడాలేదు."

"సరే సాయంత్రం బస్సుస్టాండు దగ్గర కలుద్దాం."

రామారావు ముందుగానే బస్సుస్టాండుకి వచ్చేడు. జయలక్ష్మి అయిదు నిముషాలనంతరం నవ్వుతూ వచ్చింది. రామారావు చూపులో ఎంతో జాలి స్ఫురిస్తూంది. జయలక్ష్మి కాస్త వాడిపోయింది. ఇద్దరు కలసి సిటీబస్సులో రైల్వేస్టేషనుకు చేరేరు. ట్రెయినులో జయలక్ష్మి రామారావుని అడిగింది.

"ఏం రాము అలా ముభావంగ ఉన్నావు?"

"తల భారంగా ఉంది – అందుకే. జయా! నీకు మరి నొప్పి రాలేదు కదా?"

"లేదు – మామూలుగానే ఉన్నా. దగ్గూలేదు – మరెందుకోనాడు అంత బాధ వచ్చిందో. డాక్టరు చెప్తే గాని మనకు తెలియదు."

"రేపు సెకండు సాటర్డే ఆఫీసు లేదు కదా నువ్వోసారి మధ్యాహ్నం మా ఇంటికి రా మాట్లాడుకుందాం. ప్రొద్దున్న వేరే పనిమీద అలమండ వెళ్తాను. అందుకే నిన్ను మధ్యాహ్నం రమ్మన్నాను. రాగలవా?"

"ఎందుకు రాలేను తప్పక వస్తాను."

ఆ మరునాడు జయలక్ష్మి మధ్యాహ్నం కంటకాపల్లికి బస్సులో వెళ్లింది. ఆ సరికి రామారావు ఇంట్లో రామారావు తప్ప మరెవ్వరూలేరు.

"రాముూ! అందరూ ఏరి?"

"మా బంధువులు విజయ నగరంలో ఉన్నారని నీ కెప్పుడో మా అమ్మ చెప్పింది కదా. బంధువులంటే మా అమ్మకు వేలు విడిచిన అన్న అవుతాడు. అతడి కూతురు పెద్ద మనిషయింది. మా అమ్మ, మా చెల్లి బయలుదేరేరు. వాళ్లకు తోడుగ మా నాన్నగారు వెళ్లవలసి వచ్చింది. మా తమ్ముడు వెంకటరమణ మా చెల్లి సుభద్ర దగ్గరకు ఎస్. కోట వెళ్లేడు. ఈ శలవు రెండు రోజులు అక్కడ గడపడానికి. వాడికి వాడి బావగార్కి గొప్ప స్నేహం. నీకు తెల్సుకదా. అందుకే నేనొంటరిగా ఉన్నాను. మనిద్దరం స్వేచ్ఛగా మాట్లాడుకోవచ్చు."

"అమ్మా దొంగా! ఏదో పథకం వేసేవు – మరి మీ వాళ్ళు ఎప్పుడు వస్తారు."

"మా వాళ్ళు రేప్రొద్దున్న బస్సులో వస్తారు. నువ్వు విసుగుపుట్టేవరకు నాతో మాట్లాడవచ్చు. తరువాత నేను నిన్ను కొత్తవలసకు బస్సు ఎక్కిస్తా – లేదంటే రాత్రి రాఘవపూరు పేసింజరులో వెళ్ళవుగాని."

"ఒద్దు – సాయంత్రం ఆరుగంటలకు బస్సులోనే వెళ్తాను. నువ్వు కూడ నాతో వస్తే మా ఇంట్లో భోజనంచేసి రాత్రి మా ఇంట్లో పడుకోవచ్చు హాయిగా."

"అప్పుడు హాయిగా దొంగలు ఈ ఇల్లు దోచేస్తారు."

"మరి రాత్రి నీ భోజనం"

"ఏం తఖరాలేదు – ప్రొద్దున్న వంటతో మా అమ్మ నాలుగు రొట్టెలు చేసి ఉంచి వెళ్లింది. అవి తినేసి ఇంత మజ్జిగ త్రాగేస్తాను. ఉండు ముందు నీకు కాఫీ పెట్టేస్తాను."

"పద నేను నీకు సహాయం చేస్తాను."

(ఇంకా ఉంది)


సంపూర్ణ పోషకాహారంలో అన్ని పోషక పదార్థాలు సరియైన పాళ్లలో వుండాలి...



ప్రొటీనులు
పెరుగుదలకి ముఖ్యం
పిండి పదార్థాలు మరియు క్రొవ్వు పదార్థాలు
శక్తికి
విటమిన్ ఎ
కళ్ళలో కాంతులకి
విటమిన్‌లు బి గ్రూప్
అన్ని ఇతర పోషక పదార్థాలని జీర్ణించుకోడానికి
విటమిన్ సి
రోగ నిరోధక శక్తి పెంపొందించడానికి
విటమిన్ డి
కాల్షియం మరియు ఫాస్ఫరస్‌లని గ్రహించేటట్లు చేయడానికి
ఐరన్
ఆరోగ్యవంతమైన రక్తానికి
కాల్షియమ్ మరియు ఫాస్ఫరస్
దృఢమైన ఎముకలు మరియు పండ్ల కోసం

సిరిలాక్ సంపూర్ణ పోషకాహారాన్ని రుచికరమైన విధంగా అందజేస్తుంది

సిరిలాక్‌లో అయిదు రకాల పోషకాలు అన్నీ వున్నాయి—ప్రొటీన్లు, క్రొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, ఖనిజాలు మరియు విటమిన్లు. మీ పాపకి ప్రతి పర్యాయమూ సిరిలాక్‌తో తయారు చేసిన ఆహారం మీరు యిచ్చినప్పుడు ఈ పోషకాలన్నీ సరియైన పాళ్ళలో చేరి వుంటాయి.



కలసికట్టుగా పని చేయడం వలన ఈ పోషకాలన్నీ హెచ్చు తగ్గులు లేకుండా ముఖ్యమైనవే. అందుకే అన్ని పోషకాలు 'సంపూర్ణం'గా వున్న సిరియల్ ఆహారం మీ పాప ఆరోగ్యానికి అత్యవసరం. ప్రతి సిరిలాక్ ఆహారం మీ పాపకి ఒక రోజుకి కావలసిన పోషక పదార్థాలలో నాల్గవ వంతుని అందచేస్తుంది. ఈ ఆహారం యిస్తున్నప్పుడు పోషక పదార్థాల కోసం మరొకటి మీరు యివ్వవలసిన అవసరం లేదు.

మీ పాపకి చనుపాలే తగినవి. అయితే పాపకి నాలుగు నెలలు వచ్చి ఘన పదార్థాలు తీసుకోడానికి సిద్ధంగా వున్నప్పుడు, మీ డాక్టర్‌ని సంప్రదించి సిరిలాక్ యివ్వడం ప్రారంభించండి.

సిరిలాక్®
పాలు వుండనే వున్నాయి



సిరిలాక్ తయారు చేయడం ఎంతో సులభం. దీనిని ముందుగా మరగ బెట్టిన, గోరు వెచ్చటి నీటికి చేర్చండి. కలపండి. వడ్డించండి

ఉచితం! సిరిలాక్ పిల్లల పెరుగుదల చార్ట్
ఇందులో బరువు చార్టు, రోగనిరోధక మందుల రికార్డు, గట్టిగా ఉండే ఆహారం అలవాటు చేసేందుకు సూచనలు, యింకా ఎన్నో విషయాలు ఉంటాయి.
మీ కాపీ కోసం ఈ చిరునామాకు వ్రాయండి.
సిరిలాక్
పోస్ట్ బాక్స్ నెం. 3 న్యూ ఢిల్లీ-110 008.

SAA/FSL/C/3151 TEL

NESTLÉ.

శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరి పరశివాభ్యాంనమః



ఆంధ్రపత్రిక



క్రోధననామసంవత్సరపూర్ణశాస్త్రీయపంచాంగము



'దైవజ్ఞచిన్తామణి' శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి,
'భాషాప్రవీణ' శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సిద్ధాన్తి సోదరులచే గుణించబడినది

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణతో వెలువడును

ప్రతులకు స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటును సంప్రదించండి.
లేదా మా కార్యాలయానికి వ్రాయండి.

విడిప్రతి వెల: రూ. 5-00.

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధినగరం, విజయవాడ - 3

చదువు రాకపోతే!

ఉన్నవ విజయలక్ష్మి

నరసమ్మ, పిల్లలు బస్సు దిగేసరికి సూర్యుడు నడినెత్తి మీదికొచ్చాడు.

ఆ గడ్డ మీద కాలు మోపగానే, నరసమ్మ కళ్లు రెండూ నిండిపోయి దుఃఖం పొంగివచ్చింది. పెళ్లి అయిన కొత్తలో సూరన్నతో కలిసి ఆ వూరు మొదటిసారిగా వచ్చినప్పుడు కొత్త చీర కట్టుకుని, తలనిండా పువ్వులు పెట్టుకుని నుదుట పావలా కాసంత బొట్టు పెట్టుకుని, ఉల్లాసంగా దిగింది బస్సు. ఎదురుగా చెట్టు క్రింద వున్న టీ బడ్డీలో యిద్దరూ భన్నుతిని టీ త్రాగారు. సంబరంగా ఖబుర్లు చెప్పుకుంటూ ఛెంగు ఛెంగున ఊళ్లోకి నడకసాగించారు. అది జరిగి దాదాపు పదిహేను సంవత్సరాలయినా నరసమ్మ జ్ఞాపకాలలో అది నిన్న మొన్నటి విషయంలాగే వుంది. ఆ తరువాత కూడ రెండు మూడుసార్లు వచ్చిందిక్కడికి.

"ఏడుస్తున్నావా అమ్మా... అని పిల్లలు అడిగేసరికి, చటుక్కున కళ్లు తుడుచుకుని, వాళ్లతో పాటు అదే టీబడ్డీ దగ్గరికి నడిచింది.

పల్లెలోకి ప్రవేశించాక చాలామంది నరసమ్మ వంక తేరిపార చూడటం మొదలుపెట్టారు.

"ఎవరింటికి వెళ్లాలి." అని ఒకరిద్దరు అడిగారు కూడ.

ఆమెని గుర్తుపట్టిన ఒకరిద్దరు మాత్రం.

"మన సూరయ్య భార్య నరసమ్మ కదూ. ప్చ్.. ఏంటో భగవంతుడు ఏ నాటికి ఎవరికి ఏం వ్రాసిపెడ్తాడో మనం కానలేం. అడు ఇక్కడ్నించి పట్నం వెళ్లి ఇరవై ఏళ్లు కావస్తున్నది. అక్కడ మొదట్లో ఏం కష్టపడ్డాడో గాని తరువాత స్వంత రిక్షా కొనుక్కున్నాడు. పెళ్లి చేసుకున్నాడు. భార్యని తీసుకొచ్చి మనందరికి చూపించి మురిసిపోయాడు. తరువాత ఇద్దరు పిల్లలు పుట్టారు. ఇద్దరూ ఆడపిల్లలే. వదరయితే ఏంలే. ముత్యాలలా గుంటారు. వాళ్లనీ తీసుకొచ్చి మనందరికి చూపించి తెగ మురిసిపోయాడు. వాడి మురిపెం తీరకుండానే చావు వాడిని పొట్టన పెట్టుకుంది. వాడు చచ్చిపోయి సంవత్సరం అయింది కదా. మరిదిని తోడికోడల్ని చూద్దామని వచ్చినట్టుంది. పాపం. పిల్లల్ని తీసుకుని. ఈ శేషయ్య, భార్య, సూరన్న పోయినప్పుడు వెళ్లి చూడ్డమే తప్ప మళ్లీ పట్నం వెళ్లలేనట్టుంది" అని చెప్పుకుంటూ ఆమె వెనకే నడుచుకు వస్తూంటే, నరసమ్మలో దుఃఖం మరీ మరీ పొంగుకు రాసాగింది.

నరసమ్మ యింట్లో అడుగుపెట్టేసరికి, అప్పుడే భోజనం ముగించిన శేషయ్య చెయ్యి కడుకుంటూ కనిపించాడు. యాదమ్మ తొట్టలు వేసుకుంటూ పులుసూ అన్నం జాగ్రత్తోంది. పిల్లలు ముగ్గురూ, ఎంగిలి పళ్లాలు ముందు కూర్చుని మామిడ టెంకలు చీకుతున్నారు. లోపలిక వచ్చిన వారిని ఒక్క క్షణం గుర్తు పట్టలేనట్లు చూసి, అంతలోనే ముఖంమీదికి నవ్వు తెచ్చుకుంటూ, "రా, అక్కా"యని యాదమ్మా, "రా వదినా అని శేషయ్యా ఒక్కసారే ఆహ్వానించారు.

పిల్లలు మామిడ టెంకలు చేత్తో పట్టుకుని పెరట్లోకి వెళ్ళిపోయారు.

"నమస్తే చిన్నాయనా, నమస్తే చిన్నమ్మా" అని రాధ, జయ చెప్తుంటే "ఏం తల్లీ బాగున్నారా? బాగా పొడుగయిపోయారు" అని వాళ్ళని పలకరించి, పిల్లల చేతులు కడిగి తీసుకు రావటానికి యాదమ్మ పెరట్లోకి వెళ్ళింది. శేషయ్య దుఃఖభారంతో మాట రాక మౌనంగా వాళ్ల తలలు నిమురుతూ వుండిపోయాడు.

నరసమ్మ కళ్లు ఒత్తుకుని, మరిది పిల్లల కోసం తమ బడ్డీ కొట్లో కొన్న బిస్కట్ల పొట్లం చంటివాడి చేతిలో పెట్టి "అన్నయ్యలక్కూడ పెట్టు" అంది.

యాదమ్మ మంచి నీళ్ళు తీసుకొచ్చి యిస్తూ, "నువ్వూ పిల్లలూ కాసిన్ని నీళ్ళు త్రాగి జరసేపు ఇలా కూర్చోండి. బువ్వ వండేస్తాను" అంది.

"అటువేపు రావటమే మానేశావేం మరదీ. మీ అన్నతో పాటే వదిన కూడ లేదనుకున్నావా" అంది నరసమ్మ.

"ఛ! అదేం మాటొదినా. రావాలంటే ఎప్పటికప్పుడు ఏదో ఇబ్బందనుకో-అసలు దీన్ని పట్నం తీసుకొచ్చి డాక్టరమ్మకి చూపించాలనుకుంటున్నాను. ఏదీ. తీరితేనా."

"యాదమ్మ కేమయింది?"

ఎలా చెప్పాలో తెలియని వాడిలా మౌనంగా వుండిపోయాడు శేషయ్య. "అదే అక్కా. ముగ్గురు పిల్లలయారుకదా. ఇంక ఆపరేషను చేయించుకో అని చెప్పింది. ఇక్కడికి అప్పుడప్పుడు వస్తుండే డాక్టరమ్మ. మొన్నొసారి ఇక్కడికి పది మైళ్ల దూరంలో వున్న వూరిలో అదేదో ఆపరేషను క్యాంపు వేసి, పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేశారు కూడ. అక్కడ చేయించుకోవాలంటే నాకు భయం అయింది. పట్నంలో అక్కుందికదా. అక్కడయితే ఇంకా పెద్ద డాక్టర్లుంటారు. నేను అక్కడే చేయించుకుంటా అన్నా. మీ మరిది సరే అన్నాడు. కాని ఇల్లు కదలటమే కుదరలేదు." అంది యాదమ్మ.

"అలాగనుకుంటే ఏనాటికీ కుదరదు. రేపు నేను పోయేటప్పుడు నా వెంట రండి" అంది నర్సమ్మ ఆప్యాయంగా.

"ఇప్పుడు కాదులే వదినా, ఎండలిలా వున్నాయికదా. నేను లేకపోతే పొలం బీడయి పోతుంది" అన్నాడు శేషయ్య.

"పంటలు బాగున్నాయా? కూర గాయలేమైనా పండిస్తున్నావా" యధాలాపంగానే అడిగింది నర్సమ్మ.

"ఏం బాగో-అయినా ఒక యకరం పొలంలో ఏం పండిస్తాను. ఆ పండిందేదో తిండికయినా చాలటం లేదు" ముభావంగా అన్నాడు శేషయ్య.

పొయ్యి క్రింద పుల్లలు ఎగసదోస్తున్న యాదమ్మ ఒకసారి కొన కంటితో భర్తని, తోటికోడల్ని చూసి, మళ్ళీ అన్నం కలియబెట్టటంలో మునిగి పోయింది. అంతలోనే మళ్ళీ ఏదో గుర్తు వచ్చినట్లు కళ్లు ముక్కు తుడుచుకుంటూ, "బావయ్య కూడ ఇక్కడే వుండి ఆ పొలం చూసుకుంటూ, పండించుకుంటూ వుంటే, కలో గంజో త్రాగి మనం అందరం ఒక్క దగ్గరే పడి వుండేవాళ్లం. రామలక్ష్మనుల్లా అన్న దమ్ము లిద్దరూ కలిసి వ్యవసాయం చేసుకుంటూంటే, ఊరిలో మరో మనిషి సాయం మనకి అక్కరలేక పోయేది" అంది.

"ముందు వీళ్ళకి బువ్వ పెట్టు. ఆ రామాయణం అంతా తీరిగ్గా చెప్పువు గాని" అని భార్యని కసురుకున్నాడు శేషయ్య.

"ఏమయింది మరదీ... బస్సు దిగగానే బడ్డీ కొట్టులో రొట్టె తిన్నాంలే. అన్నానికి కాస్త ఆలశ్యం అయినా ఫరవాలేదు. చెప్పనీ.... అంది నర్సమ్మ! ఏం వినాల్సి వస్తుందో అని భయపడుతూనే.

"మనుషులన్నాక కష్టం, సుఖం వుంటూనే వుంటాయికదా. అవన్నీ తీరికగా చెప్పుకోవచ్చు. ముందు నీ విషయం పిల్లల విషయం చెప్పు. మీ కక్కడ బాగుందా" అని కుశలం అడిగాడు శేషయ్య.

"ఏం బాగులే. రోజంతా కష్టపడి సంపాదించుకున్నది తిండికి సరిపోతుందనుకో. పిల్లలు కూడ ఆసరా అవుతున్నారని మరో నాలుగిళ్ళలో పని పట్టుకున్నాను. కాని, ఖర్చులూ పెరిగాయికదా" అని నర్సమ్మ అంటూంటే,

"ఇక్కడ మా పనీ అలాగే వుందిలే" అంటూ మాట కలిపింది యాదమ్మ.

ఈలోగా అన్నం వుడికింది. ముగ్గురికీ సత్తు కంచాలు పెట్టి ఇంత ఉల్లి కారం వేసింది. పప్పు పులుసు వుండనే వుంది. వేడి వేడి అన్నం పిల్లలు ఆవురావురుమంటూ తిన్నారు. కాని నర్సమ్మకి మాత్రం ముద్ద గుటక పడలేదు. ఏవేవో విషయాలు గుర్తు వస్తుంటే, తను వచ్చిన పని ఏమవుతుందా అని దిగులు పడుతూ, ఏదో తిన్నాననిపించి చెయ్యి కడుక్కుంది.

కడుపులు నిండాక పిల్లలిద్దరూ చెరో మూల పడుకుని నిద్ర పోయారు.

"మీ అన్న పొలంమీద ఈ సంవత్సరం డబ్బేం రాలేదా? సంభాషణకి వుపక్రమిస్తూ అంది నర్సమ్మ. మళ్ళీ కాస్సేపుంటే, మరిది పొలం వెళ్ళిపోతాడేమో, వీలయినంత త్వరగా అతని చెవుల్లో తను వచ్చిన పని విషయం పడెయ్యాలని ఆమె ఆరాటం.

"ఈ పొలాల విషయం ఎంత చెప్పినా నీ కర్థం కాదు వదినా. దానికి ఎరువులనీ, ఇదనీ అదనీఎప్పుడూ ఏదో ఒక ఖర్చు వుంటూనే వుంటుంది. అదీ కాకుండా మీరెవరూ ఇక్కడ లేక పోవటంవల్ల పొలం పనులకి కూలి మనుష్యులని పెట్టాల్సి వస్తోంది. పొలంమీద వచ్చిన డబ్బు ఆ కూలికి సరిపోతోందనుకో-మా కయినా అంతే. పొద్దు పొడిచిన దగ్గరనుండి రాత్రి-దాకా మేమిద్దరం ఆ చేనులో రెక్కలు ముక్కలు చేసుకుంటాం. ఈ పిల్ల వెధవలు కూడా వాళ్ళకి చేతనయిన చిన్న చిన్న పనులు చేస్తున్నారు. ఆ పంట డబ్బు లెక్క చూస్తే మా అందరికీ కూలి డబ్బులు కూడ గిట్టుబాటవటం లేదనుకో" నిరాశగా అన్నాడు శేషయ్య.

నర్సమ్మ ఒక్క క్షణం మౌనంగా వుంది. "తన మనస్సులో మాట చెప్తే మరిది ఏమంటాడో, తన దగ్గర అంత డబ్బు లేదంటాడేమో. పోనీ తను తీసుకోలేకపోతే మరెవరికయినా చెప్పమనాలి. బేరం కుదరగానే నాకు ఖబురు పెట్టమని చెప్పి నేను వెళ్ళిపోవాలి. అప్పుడు మళ్ళీ వస్తాను" అనుకుంటోంది తనలో తనే.

"ఆమధ్య శనక్కాయలు అమ్మిన డబ్బులో ఖర్చులు పోను యాభై రూపాయలు మిగిలాయి. నేను పట్నం వచ్చినప్పుడు ఇద్దామని ఊరుకున్నాను. నువ్వు వెళ్ళే-టప్పుడు ఇస్తా" అన్నాడు శేషయ్య.

"మంచిది" అంది నర్సమ్మ. "అదేం పొలమో, పాతిక యాభై రూపాయలకంటె ఏ సంవత్సరమూ ఎక్కువ కళ్ళ జూడలేదు" అనుకుంది తనలో తనే.

దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం సూరన్న పొట్టచేత బట్టుకుని పట్నం వెళ్ళాడు. ఈ పల్లెలో అతనికీ, తమ్ముడు శేషయ్యకీ కలిపి రెండెకరాలు వుంది. తన వంతు పొలం బాధ్యత కూడ తమ్ముడికే వదిలి సూరన్న పట్నం చేరాడు.

అక్కడ అతనికి ఏపనీ దొరక్క, రిక్షా తొక్కటం మొదలు పెట్టాడు. బాగానే గడుస్తుండేది. అంతులో సూరన్నకి తాగుడు, జూదం లాంటి దుర్వ్యసనాలు



లేకపోవటంవల్ల, వచ్చిన డబ్బులో కొంత తిండికి ఖర్చు చేసి, మిగిలినది జాగ్రత్త చేసుకునేవాడు.

ఆ సమయంలోనే అతనికి రాజయ్యతో పరిచయం అయింది. దానికి ముఖ్యమైన ఆకర్షణ రాజయ్య కూతురు నర్సమ్మ. రాజయ్య సలహా మేరకు బ్యాంకిలో అప్పు తీసుకుని స్వంత రిక్షా కొనుక్కున్నాడు. అదివరకటిలా ఎవరి పంచనో వుండకుండా, రాజయ్య వాళ్ళు బస్తీలోనే ఒక గది అద్దెకు తీసుకున్నాడు. ఓ మంచి రోజు చూసి నర్సమ్మ మెడలో తాళి కట్టాడు. ఆ పెళ్ళికి పల్లెనుండి శేషయ్య వచ్చి వెళ్ళాడు. తరువాత నర్సమ్మ ముచ్చట పడితే సూరన్న భార్యని తీసుకువెళ్ళి తమ పల్లె, పొలం అన్నీ చూపించాడు అక్కడున్న నాలుగు రోజులూ నర్సమ్మే వంట వడ్డనచేసి తమ గుడిసెకి యజమానురాలిలా మెలిగింది.

రిక్షా తొక్కి సంపాదించిన డబ్బుతోనూ, నరసమ్మ నాలుగిళ్ళల్లో పాచి పని చేసి సంపాదించి తెచ్చే డబ్బులోనూ కొంత అదా చేసి త్వర త్వరగా రిక్షామీది అప్పు తీర్చేయటం మొదలు పెట్టాడు సూరన్న. పెళ్ళయిన ఏడాదికే పెద్ద కూతురు రాధ పుట్టింది. రెండు నెలలు నర్సమ్మ సంపాదన లేకపోయినా ఎలాగో నిలదొక్కుకున్నాడు సూరన్న. ఆ తరువాతి సంవత్సరం జయ పుట్టింది. అప్పుడు నర్సమ్మకి చాలా జబ్బు చేసింది. ఆ జబ్బుతోనే ఆమెకి ఆపరేషన్ చెయ్యాల్సి వచ్చింది. దాంతో మరి పిల్లలు కలిగే అవకాశం వుండదని తెలిసినా, సూరన్నగాని, నర్సమ్మగాని ఏం దిగులు పడలేదు. నరసమ్మ బ్రతికి బయట పడటమే ఒక వరంగా భావించుకున్నారు. ఆ అనారోగ్యంలోంచి కోలుకోవటానికి నరసమ్మకి చాలా రోజులు పట్టింది. కాని అప్పటి సూరన్న ఒక డి

సంపాదనతో యిల్లు గడవాలంటే, అందులో పసి పిల్లలకి పాలు, నరసమ్మకి మందులూ ఇవన్నీ కొనాలంటే చాలా కటకటగా వుండేది. ఆ సమ-యంలో రాజయ్య కుటుంబం తమ కడుపులు కూడ కట్టుకుని, అప్పుడో యాభై, అప్పుడో ఫాతికాగా సూరన్నకి సహాయం చెస్తుండేది. మామగార్లు చేస్తున్న ఈ సహాయాన్ని కొండంత అండగా భావించుకున్న సూర్నన్న ఆ డబ్బు మాత్రం అప్పు-గానే భావించుకుని, నరసమ్మ ఆరోగ్యం కుదుటపడి మళ్ళీ ఆమె సంపాదనలో పడ్డాక మెల్లి మెల్లిగా అదంతా తీర్చేశాడు. పిల్లలు కూడ తల్లి పనిలో ఆసరా అవసాగారు. మళ్ళీ సంసారం సంతోషంగా సాగుతోంది అనుకునేసరికి సూరన్నకి చావు ముంచుకు వచ్చింది.

అదంతా తలుచుకుంటూ, చమర్చిన కళ్ళని అద్దుకుని, "నేనా పొలం అమ్మేయాలనుకుంటు-న్నాను మరిదీ" అంది.

శేషయ్య వెంటనే ఏం మాట్లాడలేదు.

యాదమ్మ మాత్రం; "పిల్లదాని పెళ్ళి చేస్తావా?" అంది పదమూడేళ్ళు నిండిన రాధను చూస్తూ.

నర్సమ్మ ఔనన్నట్లు తలవూపింది.

"సంబంధం ఖాయం చేసుకున్నావా... అనడిగాడు శేషయ్య. ఆ అడగటంలో నాతో సంప్రతించకుండానే అన్ని విషయాలు నువ్వే చూసుకుంటున్నావా అన్న దెప్పి పొడుపు కనిపించింది నర్సమ్మకి.

చదువు రాకపోతే?

"సంబంధం పరాయిదేం కాదు-మా అమ్మ వంక చుట్టం-మల్లేసు వాళ్ళు - మా బస్తీలోనే వుంటారు. బల్లేసు బుద్ధిమంతుడు. ఏమంటే వల్లమాలిన ఆపేక్ష వాడికి. ఈమధ్య ఆటో రిక్షా నడపటం నేర్చుకుని లైసెన్సు తెచ్చుకుని, కిరాయి బండి తోలుతున్నాడు. స్వంత బండి కొనుక్కోవాలని వాడికి చాలా ఆశగా వుంది-పిల్ల పెళ్ళికి నాకూ డబ్బు కావాలిగదా. ఈ పొలం అమ్మేసి, తక్కువలో పెళ్ళి జరిపించి, మిగిలినది మల్లేశానికే అప్పుగా యిస్తాను. నే నిచ్చిన డబ్బూ, బ్యాంకివాళ్ళు ఇచ్చిన లోనూతో వాడు ఆటో రిక్షా కొంటాడు. మల్లేశం అంటే ఇంక నా అల్లుడేకదా, నెమ్మదిగా నే నిచ్చిన డబ్బు తరుస్తాడు. దాంతో జయమ్మ పెళ్ళి కూడ అయిపోతుంది. నేను శక్తి వున్నంత వరకూ పని చేసినా నాపొట్ట నేను పోసుకుంటాను ఆపైన భగవంతుడే వున్నాడు.

"ఇద్దరు అల్లుళ్ళుండగా నీకేం బాధలే-అయినా వదినా, నీ ఆలోచనయితే బాగానే వుంది గాని, పొలం అమ్మితే వచ్చిన డబ్బులో అప్పులు తీరగా నీ చేతిలో ఏమయినా మిగులుతుందా అన్నదే నా బాధ" అన్నాడు శేషయ్య నసుగుతూ.

"అప్పేమిటి?" బిత్తరపోయింది నర్సమ్మ.


"అన్న నీ కెప్పుడూ చెప్పలేదా?"


"ఊహూ."

"నీకు జబ్బు చేసినప్పుడు వెయ్యి రూపాయలు కావాలంటే, ఒకసారి అయిదు వందలు, ఇంకోసారి అయిదు వందలు పంపించాను. ఎంత ధర్మాసు-పత్రయినా, మనం డబ్బు ఖర్చు చెయ్యందే, మనుషులు బ్రతికి బయట పడరుగదా. అందులోనూ పెద్దాపరేషనయి నువ్వు చావు బ్రతుకుల మధ్య వుంటే డబ్బు పంపించకుండా వుండటానికి నేను కిరాతకుడిని కానుగా. అందుకే ఇక్కడ అప్పు చేసి మరీ పంపించాను. సరే నువ్వు మామూలు మనిషి-వయి, పని పాటు చేసుకునేసరికి మరో రెండేళ్ళు పట్టింది కదా. ఆమధ్యలో మరో అయిదు వందలు పంపించాను...."

"ఈ విషయాలేవీ మీ అన్న నాతో ఎన్నడూ అనలేదు. మా నాయన అప్పుడప్పుడూ ఇచ్చిన డబ్బు కూడ లెఖ్ఖలు కట్టి తరువాత తీర్చేశాం. అంతే-కాని...." అంటూ నిర్ఘాంత పోయింది నర్సమ్మ.

"అయితే నేను అబద్ధం ఆడుతున్నానంటావా? అన్న వ్రాయించిన వుత్తరాలున్నాయి. చూపిస్తాను. అసలు నేనే వచ్చి నీకు చెప్దామనుకుంటున్నాను. ఏదో ఒకటి చేసి ఈ అప్పు తీర్చెయ్యి లేకపోతే వడ్డీ పాపంలా పెరిగిపోతుంది అని- అన్న నీ తో ఏం చెప్పలేదూ అంటే, పొలం మీది పంటతో అప్పు తీర్చెయి అని నాతో అన్నాడు. పొలంమీది పంట డబ్బు ఖర్చులకే పోగా ఇంక పాతికో పరకో మిగిలితే వాటితో వడ్డీ కూడ





తీరదని ఆ డబ్బు మీకే పంపే వాడ్ని. ఆ డబ్బు తీసుకునేవాడు. ఎన్నిసార్లడిగినా ఈ అప్పు సంగతి మాట్లాడేవాడు కాదు." నరసమ్మ నీళ్ళు కారి-పోయింది." పోనీ నాతో నయినా ఈ మాట ముందు చెప్పొచ్చు."

"ఇదుగో వదినా, ఇంతచేస్తే చివరికి నాకు మిగిలింది నిష్ఠూరమే ముందంతా ఈ వ్యవహారం అన్న చూసుకుంటాడనుకున్నాను. తరువాత అన్న పోయాడు. నువ్వు పుట్టెడు దుఃఖంలో వున్నావు. ఈ మాట వింటే మరీ దిగులు పడతావు అని చెప్పలేదు. ఇహ ఇప్పుడు పట్నం వచ్చి నీకు చెప్పా-లనుకుంటూంటే, నువ్వే వచ్చావు." అని లేచి వెళ్లి పెట్టెలోనుండి నాలుగు ఇన్‌లాండు కవర్లు తెచ్చి నర్సమ్మ చేతి కిచ్చాడు.

"ఈ వుత్తరాలు నాకేందుకు. నాకేం చదువువచ్చా? పాడా?.... అయితే మరిప్పుడు ఆ అప్పు ఎలా తీర్చను?" దిగులుగా అంది.

"ఇక్కడ ఒక ఆసామీ వున్నాడు. మీ పొలం కొంటానన్నాడు. అయితే ధర కొంచెం తక్కువే ఇస్తా-నంటున్నాడు. నేనయితే క్రిందా మీదా పెట్టి, కనీసం అప్పుకి సరిపోయే డబ్బయినా రాబడదామని చూస్తున్నాను."

"అంతే అంటావా?"

"అంత కాకపోతే మరో దారి నువ్వే చెప్పు. పట్నంలో నువ్వు సంపాదించింది ఏమయినా...."

"అదేమిటి శేషూ, అక్కడ డబ్బే వుంటే, ఇవాళ ఇక్కడికి వచ్చేదాన్ని? వాళ్ళ నాన్న పేరు మీద ఈ పిల్లలకి ఆ పొలం అయినా వుండ నిచ్చేదాన్ని.

"మరయితే ఏం చేద్దామంటావు?"

నరసమ్మ మనస్సులో భరించలేనంత ఆవేదన బయలుదేరింది. దానిని ఎవరికి చెప్పుకున్నా ఎవరు మాత్రం ఏం చేయగలరు. తన అదృష్టంలో ఇంతే వుంది అనుకుని, "ఇహ నువ్వు చెప్పినట్లే చేద్దాము మరి." అంది గత్యంతరం లేక.

తరువాత నర్సమ్మ పిల్లలూ అక్కడ పది రోజులున్నారు. ఈ పది రోజులలో శేషయ్య ఎవరెవరో మనుష్యులని తీసుకొచ్చాడు. నరసమ్మచేత ఏవేవో కాగితాల మీద వేలు ముద్రలు వేయించుకున్నాడు. ఆ పొలం ఇంకొకరి పరం చెయ్యటం అయిపోయింది. నర్సమ్మ గుండెలు విచ్చిపోయినట్లయింది.

"ఈ వుత్తరాలతో ఇక పనేముంది. అప్పు తీరి-పోయిందిగా" అని శేషయ్య ఆ ఉత్తరాలు చించే-శాడు.

అవాళ ఉదయం అన్నంతిని పట్నం బయలు-దేరింది నర్సమ్మ పిల్లలతో. శేషయ్య ముదట చెప్పినట్టుగానే యాభై రూపాయలు, శనగకాయలు అమ్మగా మిగిలిన డబ్బు వదినగారి చేతిలో పెట్టాడు. పిల్లలిద్దరి చేతుల్లోనూ చెరో అయిదు పెట్టాడు.

ఇంట్లోంచి అడుగు బయట పెడుతూంటే, నర్సమ్మ కళ్లు రెండూ నిండిపోయాయి. తను ఏమనుకుని ఈ వూరు వచ్చింది.? చివరికి ఏం జరిగింది? ఇహ ఈ వూరితో తనకి ఋణం తీరి-పోయింది. ఇన్ని సంవత్సరాలు తను ఈగడ్డ మీద కాపురం చెయ్యకపోయినా, ఇక్కడ నుండి ధన-రాసులు తర్లించుకుని వెళ్లకపోయినా, ఈ పల్లెలో తనకేదో సంబంధం అనిపించేది. ఈ నాటితో తీరి-పోయింది, అనుకుంది.

"అక్కా మీ పొలం లేకపోయినా మేము వున్నాం. ఎప్పుడయినా వచ్చిపోతూ వుండు." అంది యాదమ్మ తెచ్చి పెట్టుకున్న ఆప్యాయతతో.

"మేమూ వస్తూంటాంలేం. రేపు రాధ పెళ్లి మా చేతుల మీదే జరిపించాలిగా. అన్నాడు శేషయ్య. గారపళ్ళు కనిపించేలా నవ్వుతూ.

"ఔ ను" అంది నర్సమ్మ.

***

పట్నంలో ఇల్లు చేరి, నర్సమ్మ తలుపుతాళం తీస్తుంటే వచ్చాడు రాజయ్య. "వెళ్లిన పని అయిందా?" అంటూ.

"ఆ" అంది నర్సమ్మ ముక్తసరిగా.

"ఎంతొచ్చింది.?"

"ఎంతొస్తే నేం? అది అప్పుడే వడ్డీకి సరిపోయింది." అంది ఏడుస్తూ.

అటుగా వెళ్తున్న భూమయ్య ఆ ఏడుపు విని లోపలికివచ్చాడు. భూమయ్య వాళ్ళు బస్తీకి లీడరు-లాంటివాడు. అందరిలోకి కాస్త ఎక్కువ చదువు-కున్నవాడు.

"ఏంటి తాతా? చిన్నమ్మ ఏడుస్తోందెందుకు?" అనడిగాడు.

"మా ఆయన ఊరునుండి చాలాసార్లు డబ్బు తెప్పించుకున్నాడట. ఆ అప్పు వడ్డీతో పాటు తీర్చవద్దా?" ఉక్రోషంగా అంది నర్సమ్మ.

"చిన్నయ్య, ఊరునుండి డబ్బు తెప్పించు-కున్నాడా" విస్మయంగా అడిగాడు భూమయ్య.

"అవును మామరిది ఉత్తరాలు కూడ చూపిం-చాడు.

"నా దగ్గర అలాంటి ఖబుర్లు చెప్పకు చిన్నయ్య, తన తమ్ముడికి– ఎప్పుడు వుత్తరాలు వ్రాయాలన్నా, నేనే వ్రాసి పెట్టే వాడిని డబ్బు కావాలని అతనెన్నడూ వ్రాయించలేదు. అసలు నువ్వు వుత్తరాలు చదివావా?"

"నాకూ, మీ చిన్నయ్యకి చదువొస్తే, ఉత్తరాలు నువ్వు వ్రాసి పెట్టటం ఎందుకు?"

అదీ పాయింటు. ఏవో ఉత్తరాలు చూపించి, ఇవి నీ మొగుడు వ్రాయించినవే. ఇందులో డబ్బు కావాలని వ్రాయించాడు. అని నీ మరది చెప్తే నువ్వు నమ్మేశావు. పద నేను కూడ వస్తాను. ఈసారి ఈ ఉత్తరాల్లో ఏముందో తేల్చుకుని మరీ వద్దాం" ఆవేశంగా అన్నాడు భూమయ్య.

"ఇంకెక్కడున్నాయి అవి. అప్పు తీరిపోయింది కదా అని, వాటిని చింపేశాడు." దీనంగా అంది నర్సమ్మ.

"ఎంత మోసం?" పళ్ళు నూరుకున్నాడు భూమయ్య.

ఈలోగా అక్కడికి మల్లేసువచ్చి విషయం అంతా

ధర్మపథం

ఆచారాల ప్రయోజనం



ప్రజల నిత్యజీవనం క్రమబద్ధంగా కొనసాగడానికి వారు ఎట్టి వ్యాధులూ లేకుండా ఆరోగ్యంగా ఉండడానికి మన ప్రాచీనులు కొన్ని నియమాలను ఏర్పాటు చేశారు. వాటిని జన సామాన్యం అలక్ష్యం చేయకుండా ఉండడానికి, అవి ఆచారాలని, వాటిని అతిక్రమించరాదనీ కట్టుదిట్టం చేశారు.

వేకువను లేచేటప్పుడు భగవత్ప్రార్థన చేస్తూ లేవాలి. తర్వాత కాలకృత్యాలు జరుపుకొని సమీపంలో ఉండే నదిలో గాని, తటాకంలో గాని, లేకపోతే కూపంలోని జలంతో గాని స్నానం చెయ్యడం వుంటుంది.తర్వాత పరిశుభ్రమైన బట్టలుధరించాలి. తర్వాత ఆయా వర్ణాలకు నిర్ణయించిన కృత్యాలు నిర్వర్తించి, ఆ తర్వాత మధ్యాహ్న సమయాన భోజనం చెయ్యాలి. అతిధులు వస్తే వారికి ఉన్నదానిలోనే పెట్టాలి గాని, లేదని చెప్పి పంపి వెయ్యకూడదు.

నిద్ర లేవగానే పడకమీద కూర్చుండియే బెడ్ కాఫీ తీసుకుంటున్నవారికి ఇలాంటివి పిచ్చి ఆచారాలు గానే తోచవచ్చును.కాని, యివి అర్థంలేని పిచ్చి ఆచారాలేమీ కావు. నిద్ర లేవగానే లేనిపోని ఆలోచనలు మనస్సులో చోటు చేసుకోకుండా ఉండడానికి భగవంతుణ్ని ధ్యానించడం ముఖ్యం. ఇది కూడదని ఎవరయినా అంటారా? దంత ధావన చేసుకోకుండా పానీయం గ్రహించడం ఆరోగ్యానికి భంగం కలిగిస్తుంది గదా! "చన్నీటి స్నానంబు సత్తువనిచ్చు" అన్నారు, దాన్ని అమలు చేస్తున్న అనుభవజ్ఞులైన ఆరోగ్య సూత్రకారులొకరు. అలవాటు చేసుకుంటే, అది శ్రమ అనిపించదు. వేడి నీళ్ల స్నానానికి అలవాటు పడితే, అవి లభించనప్పుడు ఎంతో శ్రమ పడవలసి వస్తుంది.

ఇలాగే, అతిధిని తృప్తిపరచడం భారతీయుల ప్రధాన నియమం. ఇతరులకు శక్తి వంచన లేకుండా సహాయపడడం మానవ ధర్మం. ఈ కాలంలో అతిథి సత్కారం కరువైపోయింది. బిచ్చగాడికి బిచ్చం పెట్టడంలో సామాన్యులే నయం. శ్రీమంతుల గృహాల వైపు పోవడం వానికి సాధ్యంకాదు. శ్రీమంతులు పెంచే శునకాలు వారిని ఆ వైపు రానీయవు.

మన పెద్దలు నిర్ణయించిన ప్రతి ఆచారానికీ ఏదో ఒక ప్రయోజనం ఉండనే ఉంటుంది. మన సంప్రదాయాను సారమైన ఆచారాలు అర్థం లేకుండా ఏర్పడినవి కావు. వాటిని అలక్ష్యం చేయ కుండా ఆచరించడం ప్రతి వ్యక్తికీ ఎంతో ప్రయోజనకారి అని గ్రహించవలసి ఉన్నది.

– బులుసు వేంకటరమణయ్య.

తెలుసుకున్నాడు. అతనికి తల తిరిగి పోయి-నట్లయింది.

"అత్తా. మీకు చదువు లేకపోవటంవల్లే ఇది ఇలా జరిగింది. అయినా, అన్న పిల్లల్ని వదినగారిని ఇంతమోసం చేసినవాడు, నీ మరిది ఏం బాగుపడతాడులే." అన్నాడు మల్లేసు పళ్ళు కొరుకుతూ.

"ఇప్పుడు నా కనిపిస్తోంది. నలుగురు మనుష్యుల్ని తెచ్చి, నా కళ్ల ముందు నాటకం ఆడాడుగాని, అసలు ఆ పొలం నా మరిదే కాజేశాడేమో" అంది నర్సమ్మ గుండె బాదుకుంటూ

"ఇప్పుడు మనం చెయ్యగలిగేదేమీలేదా?" అన్నాడు రాజయ్య తన కూతురికి అన్యాయం అయిపోయిందనే బాధతో.

"చేనికి దొరక్కుండా జాగ్రత్త పడ్డాడు శేషయ్య.

చదువు రాకపోతే?

మనం ఇంక చేసేదేముంది." అన్నాడు భూమయ్య– కాస్సేపు అక్కడవున్న వాళ్లందరూ ఈ మోసం గురించే చెప్పుకున్నారు.

"ఇదో, అత్తమ్మా మా పెళ్ళికి నువ్వు ఖర్చేం చెయ్యొద్దు. నేను ఆటో రిక్షా కొనుక్కోటానికి కూడ డబ్బు మరెక్కడో సంపాదించుకుంటాలే" అని మల్లేసు చెప్తుంటే రాధ పెళ్లి కూతురులా తలవంచుకుంది.

"నీ కడుపు చల్లగా చల్లటి మాట చెప్పావు. అయినా నేను మీకేం తక్కువ చెయ్యనులే." అంది ఆడపిల్ల తల్లి నర్సమ్మ.


"ఒరే భూమయ్యా ఇవాళ ఇలాంటి ఘోరం నా బిడ్డకి అయింది. రేపు మరొకరి కవుతుంది. దీనికంతకీ కారణం మాకు చదువు లేకపోవటమే గదా ఇవాళ నుండి రాత్రిళ్ళు మా అందరికీ నువ్వు చదువు చెప్పాలి." అన్నాడు రాజయ్య.

"నేనీ మాట ఎన్నడో చెప్పాను. మీలో ఒక్కరూ వినలేదు. ఏదో ఒకటి, ఇలాంటి అనుభవం అయితేనే కాని బుద్ధిరాదు. ఎవరికీ– ఇవాళే మన రాత్రి పాఠశాలకి ప్రారంభోత్సవం చిన్నమ్మ చేతే చేయిస్తాను." అన్నాడు భూమయ్య.

గోడు గోడున ఏడుస్తున్న నర్సమ్మ, తడి కళ్లతోనే భూమయ్య వంక చూసింది. □

నిరోధ్‌తో...


మలి బిడ్డ పుట్టేముందు, తొలి బిడ్డ అవశ్యకతలను నిశ్చింతగా తీర్చుకోండి



మీ బిడ్డకు తగినంత అనురాగం, శ్రద్ధ, పరిరక్షణతో వృద్ధిలోనికి తీసుకు రావలసింది మీ ప్రథమ కర్తవ్యం. దీనికి తగినంత ఆర్థిక స్థోమత అవశ్యం. తొలి బిడ్డ అవశ్యకతలను తీర్చేలోపల మలి బిడ్డను కనటం అంత శ్రేయస్కరం కాదు. ఈ ప్రత్యామ్నాయాన్ని నిరోధ్ మీకు సమకూర్చగలదు.

నిరోధ్ వాడండి

సుఖప్రదమైన, నిశ్చింతయైన
వైవాహిక జీవితానికి



డిస్ట్రిబ్యూటర్లు: బ్రూక్ బాండ్, లిప్టన్, హిందూస్థాన్ లీవర్, ఐ.టి.సి., టాటా ఆయిల్ మిల్స్, యూనియన్ కార్బైడ్, ఐడిపిఎల్, స్మిత్ స్టానిస్ట్రీట్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం మరియు అరసస్ మ్యాచ్ ఇండస్ట్రీస్.

davp 84/44

హైదరాబాద్ నోట్‌బుక్

మహామంత్రి మాదన్న:

మాదన్న గోల్కొండ చివరి నవాబు అబుల్ హసన తానాషాకు 1674 నుంచి 1686 వరకు ప్రధాన మంత్రిగా వున్నాడు. ఈ పన్నెండేళ్ళ కాలంలో ఆయన ఆధునిక పరిశీలకులు ఈర్ష్య పడదగినట్టు రాజ్యం నిర్వహించాడు. అతడు తన కాలానికి రాజకీయ ద్రష్ట. అంతవరకు నిరంకుశంగా నవాబులే కేంద్రంగా వుంటున్న పరిపాలనలో పెక్కు మార్పులు చేశాడు. అదివరకు పెద్ద ఉద్యోగాలు- ముఖ్యంగా రెవెన్యూ, న్యాయశాఖల ఉద్యోగాలను ఎక్కువ పాట పాడినవారికి వేలం వేసేవారు. మాదన్న ఈ పద్ధతిని రద్దు చేసి, ఆ శాఖలలో ఉద్యోగులను నియమించాడు. నవాబుకు యుద్ధ సమయాలలో సైన్యం సరఫరా చేసేవారిని మన్‌సబ్‌దార్ అనేవారు సైన్యం ఈ పద్ధతిలో వున్నందున పెద్ద మన్‌సబ్‌దారు కుట్రలు చేసి ఎదురు తిరిగే ప్రమాదం వుండేది. మాదన్న ఈ పద్ధతిని రద్దు చేసి, సైన్యంపై నవాబు అజమాయిషీ వుండేట్టు మార్పు చేశాడు. సైనికులకు తగిన నెలసరి వేతనం, క్రమబద్ధమయిన శిక్షణ వుండడం వల్ల రక్షణ వ్యవస్థలో గొప్ప మార్పు వచ్చింది. ధర్మాదాయ సంస్థల నిర్వహణ కూడ ప్రభుత్వమే చేసేట్టు వ్యవస్థీకరించాడు. వీటిని తొలిసారిగా ప్రభుత్వాధీనానికి తెచ్చిన తొలి పరిపాలన దక్షుడు మాదన్నే. గనులను జాతీయం చేశాడు. అలాటి చట్టం అదివరకు లేదు. నౌకాబలానికి సహాయార్థంగాను, దొంగ రవాణాను అరికట్టడానికిగాను సముద్రతీర సంరక్షక దళాలను నియమించాడు. బాటలు, బాటసారులకు విశ్రాంతి సత్రాలు నిర్మించాడు. ఈ మార్పులు ఇష్టపడని జాగీర్దార్లు, పెద్దలు తానాషా ఇస్లాం ప్రతికూల కార్యాలు చేస్తున్నాడని ఔరంగ జేబు దర్బారుకు వెళ్లి చెవిలో ఇల్లు కట్టుకొని పోరారు. మొగల్ సమ్రాట్టుకు గోలకొండ పరిపాలన విధానం కన్నెర్రయింది. గోల్కొండ కాఫిర్ల రాజ్యమంటూ ఔరంగజేబ్ గోల్కొండపై దాడికి వచ్చాడు. కాని 1677 లో ఔరంగజేబు సైన్యం పరాజయం పొందింది. గోలకొండ సైన్యం మొఘల్ సైన్యాన్ని తిప్పి కొట్టింది. ఔరంగజేబు భేదోపాయం ప్రారంభించాడు. గోల్కొండ సేనాపతి మొహమ్మద్ ఇబ్రాహీంను 1685 లో తనవైపు తిప్పుకొన్నాడు. కాని, అతడు స్వామి భక్తి, చిత్తశుద్ధిగల గోల్కొండ సైన్యంలో చీలికలు తేలేకపోయేడు. ఔరంగజేబు మాయోపాయం ఆగలేదు. మహామంత్రి మాదన్నను తానాషా అంతఃపుర భటునితో చంపించాడు. అతని సోదరుడు అక్కన్నను కూడ చంపించాడు. వారి తలలను హంతకులు ఔరంగజేబు దర్బారుకు పంపారు, అతని అనుగ్రహం కోసం. అక్కన్న మాదన్నల బంధువర్గం కూడ హతమైంది. మాదన్న హత్య తర్వాత ఔరంగజేబు గోల్కొండపై మరలా దండెత్తి వచ్చాడు. ద్రోహులు అతనికి తోడ్పడ్డారు. తానాషాను పట్టుకొని దౌలతాబాదులో చెరసాలలో పెట్టాడు. అతనిని భయంకరంగా హింసించారు. 17 ఏళ్ళు అతడు బాధపడి మరణించాడు. అతనిని కాలాకోట్‌లో ఔరంగజేబు సమాధికి వంద గజాల దూరంలో సమాధి చేశారు. మాదన్నకు విదేశీ కంపెనీలు ఎన్నో ఇబ్బందులు కలిగించాయి. కాని అవి తన రాజ్యంలో అక్రమంగా అడుగుపెట్టనివ్వలేదు మాదన్న. ఈస్టిండియా కంపెనీ తన సైన్యాన్ని గోల్కొండ రాజ్యంలో పెట్టుకొనడానికి, నాణేల చెలామణీకి చేసిన ప్రయత్నాలను మాదన్న సాగనివ్వలేదు. గోలకొండ విదేశీ వ్యాపారంలో గొప్ప పేరు ప్రతిష్ఠలు పొందింది మాదన్న కాలంలో. ఈ అపూర్వ విషయాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం మాజీ రెవెన్యూ ఉద్యోగి శ్రీ కె. వి. భూపాలరావు రచించిన మహామంత్రి మాదన్న అనే గ్రంథంలోవి. దాని ఆంగ్లానువాదం కూడా ఆయన-చిఖల్లస్ ట్రియఫ్ స్ట్రైం మినిస్టర్ మాదన్న- అనే పేర ప్రచురించారు. ఆంగ్లానువాదాన్ని న్యాయమూర్తి సర్దార్ ఖాన్ జనవరి 10వ తేదీన వాసవీ కమ్యూనిటీ హాలులో జరిగిన సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సమావేశంలోనే మహామంత్రి మాదన్న వర్ణ చిత్రాన్ని గవర్నర్ డాక్టర్ శంకర దయాళ్‌శర్మ ఆవిష్కరించారు. విదేశీ చరిత్ర కారులు సంకుచిత, పక్షపాత దృష్టితో సేకరించిన విషయాలు ఆధారపడి చరిత్ర రచన జరుగుతూడదని ఆయన అన్నారు. "మహా మంత్రి మాదన్న నిధి"ని అధికార భాషా సంఘం అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ నిధిని గ్రంథ రచయిత శ్రీ కె. వి. భూపాలరావు ఏర్పాటు చేశారు. ఈ రెండు పుస్తకాల అమ్మకంతో వచ్చిన 25 వేల రూపాయల మూల ధనంతో ఈ నిధి ఏర్పడిందని, ఈ నిధి చేసే పరిశోధనలకు మహారాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది లక్షల రూపాయలు విరాళ మిస్తుందని శ్రీ భూపాలరావు తెలిపారు. నగరంలో మాదన్న కంచు విగ్రహం ప్రతిష్ఠిస్తున్నట్టు శ్రీ ఎం. భోజ్‌రెడ్డి తెలిపారు. ఒరిస్సా మాజీ మంత్రి శ్రీ అక్బర్ అలీఖాన్, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ సయ్యద్ హాషిం అలీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ కె. చంద్రయ్య మాదన్న కాలంనాటి మతసామరస్యాన్ని, అతనిని అంతం చేసిన విచ్ఛిన్నకర శక్తులను గురించి ప్రసంగించారు.

ఉపశ్రుతి:

కుంజరయూధంబు దోమకుత్తుక జొచ్చెన్- అంటే ఏమిటిసార్?- అనడిగారు ఒకరు నన్ను. నేను సమాధానం చెప్పేలోగానే ఒక కాంగ్రెస్సయ్యభిమాని, "అసెంబ్లీ సీట్ల కోసం బడేబడే నాయకులంతా తెలుగు దేశం చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నారే; అదన్నమాట దాని అర్థం"- అన్నాడు.

–తిరుమల రామచంద్ర

ఎఱ్ఱన పీఠము
సిద్ధాంత వ్యాసముల పోటీ 1985

'ఎఱ్ఱన కృతులు–రసప్రస్థానము' అనే అంశం మీద అరటావు సైజులో 150 పేజీలకు మించని సిద్ధాంత వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. ఉత్తమ వ్యాసానికి మూడు వేల రూపాయలు నగదు బహుమతి లభిస్తుంది. పోటీదారులు మూడు వ్రాత ప్రతులను కార్యదర్శి పేర క్రింది చిరునామాకు 28–2–85 లోగా చేరేట్టు రిజిస్టరు పోస్టులో పంపగోరుతాము.

ధారా రామనాథశాస్త్రి, కార్యదర్శి, మామిడిపాలెం, ఒంగోలు–523002.

చిత్రకళ పోటీలు

అఖిల భారత స్థాయిలో బాలలలోను, యువతరంలోను ఉన్న సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు 1985 మార్చి నెలలో వెల్లటూరులో నవరంగ్ చిత్ర కళా నికేతన్ ఆధ్వర్యంలో 15 వ అఖిల

అవీ ఇవీ అన్నీ

శాశ్వత బాలల చిత్రకళ పోటీలు మరియు 12 వ ప్రోత్సాహక చిత్రకళ పోటీలు నిర్వహించడానికి నిర్ణయించారు. బహుమతి పొదిన చిత్రాలను "మే" నెలలో చిత్రకళా ప్రదర్శన ఏర్పాటుచేసి, విజేతలకు బహుమతులను అందచేస్తారు.

బాలల చిత్ర కళా విభాగమునకు వివిధ రాష్ట్రములకు చెందిన 17 సం. లలోపు బాల బాలికలు తాము స్వయముగా వేసిన, వివిధ వర్ణ చిత్రములను పంపవచ్చును.

అఖిల భారత స్థాయిలో ఉత్తమ చిత్రానికి ఒక స్వర్ణ పతకము, రాష్ట్రముల వారిగా ఉత్తమ చిత్రాలకు రజిత పతకములు, వయసుల వారీగా 12 ప్రథమ, 12 ద్వితీయ, 12 తృతీయ మరియు అనేక ప్రత్యేక బహుమతులు, ప్రశంసా పత్రములు ఇవ్వబడతాయి.

ప్రోత్సాహిక చిత్ర కళా విభాగమునకు 18 సం. ల నుండి 34 సం.లు దాటని యువ చిత్రకారులు తాము స్వయముగా వేసిన వివిధ వర్ణ చిత్రములను పంపవచ్చును. ఇందులో ఉత్తమ చిత్రాలను వేసిన వారికి ఒక స్వర్ణ పతకము, 10 ప్రథమ బహుమతులు, 10 ద్వితీయ బహుమతులు, 10 తృతీయ బహుమతులు మరియు ప్రత్యేక రజిత పతకములు బహూకరింపబడును. పై రెండు విభాగములతో పాటుగా నికేతన్‌వారు 6 వ ప్రాంతీయ ప్రౌఢ చిత్ర కళా ప్రదర్శనను కూడా నిర్వహిస్తారు. దీనిలో 35 సం.లు దాటిన కళాకారులు తమ చిత్రాలను పంప వచ్చును. అనేక నగదు బహుమతులు కలవు. చిత్రములు పంపుటకు ఆఖరు తేది 15.3.1985. పూర్తి వివరములకు, ఎంట్రీ ఫారములకు స్వంత చిరునామా గల కవరుతో శ్రీ వెల్లటూరి పూర్ణానంద శర్మ, సెక్రటరీ, నవరంగ్ చిత్రా కళా నికేతన్, వెల్లటూరు–522257 వయా – తెనాలి, గుంటూరు జిల్లా అను చిరునామాకు రాయవచ్చును. ■

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna, Phones: P. B. X 61247, 61248 & 75667.

కన్నకలలన్నీ కనురెప్పలకిందే కరిగిపోవాలని లేదు!

పిల్లల చదువులూ-ఇంటిని స్వర్గధామం చేసుకొనే సదుపాయాలూ
భద్రమయిన భవిష్యత్తూ—ఇలాంటి కోరికలు కొన్ని-
మధురస్వప్నాలలోని మధురిమలు ఇవన్నీ-

-జాతీయ పొదుపు పథకాలు
మీకు ఎంతో రాబడినీ,
ఎంతో భద్రతనూ ఇవ్వడమే
కాదు, పన్నులలో రాయితీలను
కూడా కల్పిస్తాయి
ఈ పథకాలను ప్రారంభించడం
నిర్వహించటం చాలా తేలిక!



వివరాలకు
- పోస్ట్ ఆఫీసులు
- స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా - స్టేట్ బాంక్ అనుబంధ బాంకుల అన్ని బ్రాంచీలు -
- రీజనల్ డైరెక్టరు ఎన్ ఎస్ ఓ హైదరాబాదు లేదా విజయవాడ
- ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో స్పెషల్ తాసిల్దారులను సంప్రదించండి

రాబడిపన్ను రాయితీలలో పి.పి.ఎఫ్ పథకం- అందరూ చేరవచ్చు	పోస్టల్ సేవింగ్ బ్యాంక్ అకౌంట్ రు 200తో 5 5 శాతము వడ్డీ +సంవత్సరానికి రెండుసార్లు తీసే డ్రాలో ఆకర్షణీయమైన బహుమతులు		11 0 శాతం వడ్డీ మరియు ప్రణాళికా రక్షణ	5 సంవత్సరముల టైమ్ డిపాజిట్ 11 5 శాతం వడ్డీ	ఎన్ ఎస్ సి VI ఇష్యూ 6 సం లు మీ డబ్బు రెండింతలకు పైగా పెరుగుతుంది
ఇష్యూ ప్రతి 6 నెలలకు ఆదాయం 12·00 శాతం వడ్డీ	10 సం ఎ టి డి నెలసరి అదా చేయండి ఎన్నోలలో రాయితీలు	3 సం ల టైమ్ డిపాజిట్ సం కు 10 5 శాతం వడ్డీ	2 సం టైమ్ డిపాజిట్ సం కు 9 75 శాతం వడ్డీ	ఏడాది టైమ్ డిపాజిట్ సం కు 9 శాతం వడ్డీ	ఎన్ ఎస్ సి II ఇష్యూ రాబడి పన్ను సంపద పన్నులో రాయితీలు

వివరాలకు
కమీషనర్ స్మాల్ సేవింగ్స్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
(ఫైనాన్స్ విభాగం)
హైదరాబాద్ 500 022
ఫోన్ 224410,
222886

SRUDANA/APSS/2/85

పొదుపు చేస్తే పండుగ-ఖర్చు చేస్తే దండుగ


మీ ముస్తాబుకు తుదిమెరుగులు
ఆప్కో చేనేతలు
ఆప్కో
చేనేతలు
సిగపువ్వుల గుసగుసలకు నవయౌవనపు మిసమిసలకు
ప్రతిరూపాలు ఆప్కో చేనేతలు రాబోయే మధుర క్షణాలకు
రమణీయ భావ వీచికలు – ఆప్కో చేనేతలు
మీ జ్ఞాపకాల చిరునవ్వులకు ఉద్దీపకలు – ఆప్కో చేనేతలు
ఆప్కో ధరిస్తే చాలు అన్నీ మరపురాని క్షణాలు అవునా!